# రాబోయే ప్రపంచం ఏవిధంగా ఉంటుంది? ....2-1-80

స్వర్గ రచయిత అయిన శివబాబా అన్నారు -

ఈరోజు బాప్‌దాదా ఏ సభను చూస్తున్నారు. భగవంతుని వారసులు వారసురాళ్ళ నుండి భవిష్యత్తులో కాబోయే రాకుమారుడు రాకుమారీల సభ. సత్యమైన భగవంతుని పిల్లలు వారసులు వారసురాళ్ళు. ఈ నషా సదా ఉంటుందా? రాకుమారీరాకుమారుల జీవితంకంటే ఈ జీవితం కోటానుకోట్ల రెట్లు శ్రేష్టమైనది. ఇటువంటి శ్రేష్టాత్మలు మీరు, మీ శ్రేష్టతను తెలుసుకుని నిరంతరం ఇదే సంతోషంలో ఉంటున్నారా? ఈశ్వరీయ కుమారీ, కుమారుల యొక్క గొప్పతనం ఎంత గొప్పది? అనే విషయం గురించి ఈరోజు వతనంలో బాబా మరియు దాదా ఇద్దరి మధ్య ఆత్మిక సంభాషణ జరిగింది. భవిష్య జీవితం యొక్క సంస్కారాలన్నీ ఈ జీవితం నుండే ప్రారంభమవుతాయి. భవిష్యత్తులో రాజవంశీయులు, రాజ్యాధికారులు కనుక సదా సర్వ సంపదలతో సంపన్నంగా, ప్రతి వస్తువు సమృద్ధిగా, సదా రాజరికపు హోదాతో ప్రతి జన్మ గడుపుతారు. ప్రతి ఒక్కరి జీవితంలో సర్వప్రాప్తులు సేవలందించడానికి చుట్టూ తిరుగుతూంటాయి. ప్రాప్తించాలనే కోరిక మీకు ఉండదు కానీ నా యజమాని నన్ను ఉపయోగించుకోవాలని సర్వప్రాప్తులు కోరుకుంటాయి. నలువైపుల వైభవాల యొక్క ఖజానాలు నిండుగా ఉంటాయి. ప్రతి వైభవం సుఖాన్నిచ్చేటందుకు సదా తయారుగా ఉంటాయి. సదా సంతోషపు బాజాలు స్వతహాగానే మ్రోగుతూ ఉంటాయి. మ్రోగించవలసిన అవసరం లేదు. మీ రచన అయిన చెట్లు (వనస్పతి) విశ్వపతి అయిన మీ ఎదురుగా వాటి ఆకులను కదిలించటం ద్వారా విభిన్న రకాల గీతాలను ఆలపిస్తాయి. చెట్ల ఆకుల కదలిక ద్వారా విభిన్న రకాల సహజ గీతాలు అక్కడ ఉంటాయి. ఈరోజుల్లో అనేక రకాలైన పాటలను కృత్రిమంగా ఎలాగైతే తయారుచేస్తారో అలా అక్కడ పక్షుల కిలకిలరావాలే విభిన్న గీతాలుగా ఉంటాయి. చైతన్య ఆటబొమ్మల వలె అనేక రకాలైన ఆటలను మీకు చూపిస్తాయి. ఈనాటి ఇక్కడి మానవులు మనస్సుకి ఉల్లాసాన్ని కలిగిచేటందుకు అనేక రకాల ధ్వనులను అనుకరిస్తారు (మిమిక్రీ) కదా! అదేవిధంగా అక్కడ పక్షులు మీరు సైగ చేస్తే చాలు, రకరకాలైన సుందర ధ్వనులతో మిమ్మల్ని ఉల్లాసపరుస్తాయి. అదేవిధంగా ఫలాలు మరియు పుష్పాలు కూడా ఉంటాయి. ఫలాలు ఎంతటి విభిన్న రసాలను కలిగిఉంటాయంటే ఇక్కడ ఉప్పు, పంచదార, మసాలా.... మొదలైనవాటిని వేసి ఆ రసనను పొందుతారు అలాగే అక్కడ రకరకాల రసాలను అందించే సహజ ఫలాలు ఉంటాయి. ఇక్కడ వలె అక్కడ పంచదార మిల్లులు ఉండవు, తీయటి ఫలాలు ఉంటాయి. ఏ రుచి కావాలంటే ఆ రుచిని సహజసిద్ధ ఫలాల ద్వారా తయారుచేసుకోవచ్చు. ఇక్కడ వలె ఆకుకూరలు ఉండవు, అక్కడ ఫలాలు, పూవులు ద్వారా కూరలు తయారుచేసుకుంటారు. పాలు అయితే నదుల వలె ఉంటాయి. మంచిది, ఇప్పుడు త్రాగుతారా? ఫలాలు సహజ రసాలతో ఉంటాయి, తినడానికి వేరుగా, త్రాగడానికి వేరుగా ఉంటాయి. కష్టపడి రసం తీయాల్సిన పని కూడా ఉండదు. కొబ్బరినీళ్ళు ఎంత సహజంగా త్రాగగలరో అంతలా ప్రతి ఫలంలో రసం నిండుగా ఉంటుంది. ఫలాన్ని చేతిలోకి తీసుకుని వ్రేలుతో కొంచెం నొక్కగానే రసాన్ని త్రాగవచ్చు. స్నానం చేయటానికి నీళ్ళు ఉంటాయి; ఈనాటి గంగాజలం పర్వతాల నుండి మూలికలను రాసుకుని వస్తుంది. అందువలన ఆ గంగా జలానికి చాలా గొప్పతనం ఉ ంటుంది. క్రిములు ఉండవు కనుక పావన గంగ అని అంటారు. అలాగే అక్కడ కూడా పర్వతాలపైన సువాసన

Created by Universal Document Converter

కలిగిన వనమూలికలుంటాయి. అక్కడ నుండి నీరు వస్తుంది. అందువలన స్వతహాగానే నీరు సువాసనగా ఉంటుంది. సెంటు వేయక్కరలేదు. కానీ స్వతహాగానే పర్వతాలలో ఉండే సువాసన మూలికలను రాసుకుంటూ వస్తుంది. అందువలన నీరు చాలా సువాసన కలిగి ఉంటుంది.

అక్కడ అమృతవేళ టేప్ రికార్డర్ మేల్కొల్పదు. పక్షుల ధ్వని సహజ పాటగా ఉంటుంది, దాని ద్వారా మీరు మేల్కొంటారు. అక్కడ ప్రొద్దున్నే మేల్కొంటారు కానీ అక్కడ అలసిపోవటం అనేది ఉండదు. ఎందుకంటే చైతన్య దేవతలు ఉదయమే మేల్కొన్నదానికి గుర్తుగానే భక్తులు కూడా ఉదయమే మేల్కొంటారు. భక్తిలో కూడా అమృతవేళకి గొప్పతనం ఉంది. ఉదయమే మేల్కొంటారు. కానీ వారు సదా జాగృతీ జ్యోతులుగానే ఉంటారు. ఏమీ కష్టమైన పనులు ఉండవు. బుద్ధికి కూడా పని ఉండదు. ఏ బరువూ ఉండదు. అందువలన నిద్రపోయినా, మేల్కొన్నా సమానమే. ఉదయమే లేవాలని మీరు అనుకుంటూ ఉంటారు కానీ అక్కడ అలా అనుకోవలసిన పని లేదు. మంచిది. అక్కడ ఏమి చదువుకుంటారు? లేక చదువు ఉండకూడదు అనుకుంటున్నారా? అక్కడ చదువు ఒక ఆట. ఆటలు ఆడుకుంటూ చదువుకుంటారు. రాజధాని యొక్క జ్ఞానం అయితే కావాలి కదా? అందువలన అక్కడ రాజవిద్యే చదువు. కానీ అక్కడ ముఖ్య సబ్జక్టు చిత్ర లేఖనం, చిన్నవారు, పెద్దవారు అందరూ చిత్రకారులుగా ఉంటారు. పాటలు, చిత్రలేఖనం మరియు ఆటలు, పాటలు అంటే గాన విద్య ఉంటుంది. సంగీతం పాడతారు. ఆడుకుంటారు. వీటితోనే చదువుకుంటారు. అక్కడ చరిత్ర అంతా సంగీతం లేదా కవితల రూపంలో ఉంటుంది. ఇక్కడలా బోర్ కొట్టే విధంగా ఉండదు. నాట్యం కూడా ఒక ఆటే కదా! నాటకాలు ఉంటాయి కానీ సినిమాలు ఉండవు. నాటకాలు ఉంటాయి. మనోరంజనం కోసం హాస్యనాటకాలు ఉంటాయి. చాలా నాటకశాలలు ఉంటాయి. అక్కడ మహల్స్‌లో విమానాలు వరుసలో ఉంటాయి. మరియు విమానాలు నడపటం కూడా చాలా సహజం. అణుశక్తి (సూర్య రశ్మి) ఆధారంగా అన్ని పనులూ జరుగుతాయి. ఇలా మీ గురించే అంతిమ ఆవిష్కరణ జరిగింది.

ధనం – బంగారునాణాలు. ఈనాటి కాగితాల వలె ఉండవు. రూపురేఖలు మారిపోతాయి. చాలా మంచి మంచి డిజైనులు ఉంటాయి. కేవలం నిమిత్తమాత్రంగా ఇచ్చి పుచ్చుకుంటారు. ఎలాగైతే ఇక్కడ మధువనంలో అందరూ వేరు వేరు విభాగాలకి అధికారులుగా ఉంటారు కదా! అందరూ పరివారమే అయినా కానీ అక్కడ నిమిత్తం అయిన వారిని అడిగి తీసుకుంటారు. ఒకరు ఇస్తారు. ఇంకొకరు తీసుకుంటారు. అలాగే అక్కడ కూడా ఒకే కుటుంబంలా ఉంటారు. దుకాణదారులు, కొనుగోలుదారులు వలె ఉండరు. అందరూ యజమానులు అనే భావనయే ఉంటుంది. కేవలం పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. కొన్ని ఇస్తారు, కొన్ని తీసుకుంటారు. లోటు అనేది ఎవరికీ ఉండదు. ప్రజలకు కూడా లోటు ఉండదు. ప్రజలు కూడా తమ శరీర నిర్వహణ కంటే కోటానుకోట్ల రెట్లు ధనవంతులుగా ఉంటారు. అందువలన నేను కొనుగోలుదారుడిని, మీరు యజమాని అనే భావన ఉండదు. స్నేహంతో ఇచ్చిపుచ్చుకోవటాలు ఉంటాయి. లెక్కలఖాతా యొక్క ఒత్తిడి ఉండదు. రిజిష్టరు ఉండదు. రత్నజడిత వాయిద్యాలు ఉంటాయి. సహజ సంగీతం, శ్రమ వాయించవలసిన పని లేదు. వ్రేలితో మీటగానే మ్రోగుతాయి. దుస్తులు అయితే చాలా మంచివి ధరిస్తారు. ఎలాంటి కార్యమో అలాంటి దుస్తులు, ఎలాంటి స్థానమో అలాంటి దుస్తులు. అలంకారాలు కూడా చాలా రకాలు ఉంటాయి. రకరకాల కిరీటాలు, నగలు ఉంటాయి. కానీ అవి బరువుగా ఉండవు. దూదికంటే తేలికగా ఉంటాయి. మేలిమి బంగారం ఉంటుంది. వజ్రాలు

Created by Universal Document Converter

ఎలా ఉంటాయంటే ప్రతీ వజ్రం అనేక రంగుల కాంతిని విరజిమ్ముతూ ఉంటుంది. ఒక వజ్రం నుండి 8 రంగులు కనిపిస్తాయి. ఇక్కడ రకరకాల రంగుల ట్యూబ్‌లైట్లు వేస్తారు కదా! అక్కడ వజ్రాలే ట్యూబ్‌లైట్లు వలె రకరకాల రంగులకాంతినిస్తాయి. ప్రతీ ఒక్కరి మహలు రంగురంగుల కాంతితో అలంకరించబడి ఉంటుంది. ఇక్కడ అనేక అద్దాలు పెట్టి ఒకే వస్తువుని రకరకాల రూపాలుగా చూపిస్తారు కదా అలాగే అక్కడ రత్నాలతో పైకప్పు అలంకరించబడి ఉంటుంది, అది ఒకటే అయినా అనేక రూపాలుగా కనిపిస్తుంది. బంగారం యొక్క కాంతి మరియు వజ్రాల కాంతి రెండు కలిసి మహలు అంతా ప్రకాశమయంగా కనిపిస్తుంది. సూర్యకిరణాలు బంగారుకాంతితో ఎలా ఉంటాయో అలాగే అక్కడ వేలలైట్లు వెలుగుతున్నంత కాంతి ఉంటుంది. విద్యుత్‌వైర్లతో పని లేదు. ఈనాటి రాజ కుటుంబాల్లో లైట్లు కాంతి విరజిమ్ముతూ కనిపిస్తాయి కదా, రకరకాల డిజైన్లతో కూడిన దీపాలు ఉంటాయి కానీ అక్కడ నిజమైన వజ్రాలతో ఉంటాయి కనుక ఒక్క దీపం అనేక దీపాల కాంతిని ఇస్తుంది. ఎక్కువ శ్రమించవలసిన పని లేదు. అన్నీ సహజసిద్ధంగా ఉంటాయి.

భాష అయితే చాలా శుద్ధమైన హిందీయే ఉంటుంది. ప్రతీ మాట వస్తువుని స్పష్టంగా రుజువు చేస్తుంది. అలాంటి భాష ఉంటుంది. (విదేశీయులతో) మీ ఇంగ్లాడ్ మరియు అమెరికా ఎక్కడికి వెళ్ళిపోతాయి? అక్కడ మహళ్ళు తయారవ్వవు. మహళ్ళు అయితే భారతదేశంలోనే తయారవుతాయి. అక్కడికి కేవలం విహరించడానికి వెళ్తారు. అక్కడ విహారస్థలాలు ఉంటాయి. అవి కూడా కొన్నే ఉంటాయి అన్నీ ఉండవు. విమానం ఎక్కగానే అది ధ్వనికంటే వేగంగా చేరిపోతుంది. విమాన వేగం అంత ఎక్కువ ఉంటుంది. ఎల్గాగైతే ఫోనులో మాట్లాడినంత త్వరగా విమానం వెళ్ళిపోతుంది. అందువలన ఫోను చేయాల్సిన అవసరం ఉండదు. విమానాలు కూడా కుటుంబమంతటికీ కలిసి ఉంటుంది, వ్యక్తిగతంగా కూడా ఉంటాయి. ఇప్పుడు విమానంలో కూర్చున్నారా? ఇప్పుడు సత్యయుగీ విమానాన్ని వదిలేసి బుద్ధి యొక్క విమానంలోకి వచ్చేయండి. బుద్ధి విమానం కూడా అంత వేగవంతమైనదిగా ఉందా? సంకల్పం కూడా వేగంగా ఉందా? సంకల్పం చేయగానే సూర్య చంద్రులకి అతీతంగా మీ ఇంటికి చేరిపోవాలి. అలా బుద్ధి యొక్క విమానం సదా తయారుగా ఉందా? సదా విఘ్నాలకు అతీతంగా ఉందా? ఎటువంటి దుర్ఘటనలు ప్రమాదాలు జరగకూడదు. అనగా వెళ్ళాలనుకునేది పరంధామం కానీ విమానం భూమిని వదలల్లేకుండా లేదా ఏదో ఒక పర్వతాన్ని ఢీకొని పడిపోకూడదు. వ్యర్థసంకల్పాలే పర్వతం; వాటి నుండి ఎదుర్కోవాలి. అందువలన ప్రమాదాలకి అతీతంగా బుద్ధి రూపీ విమానం సదా తయారుగా ఉండాలి. మొదట ఈ విమానం ఎక్కాలి అప్పుడే ఆ విమానం లభిస్తుంది. అలా సదా తయారుగా ఉన్నారా? స్వర్గవిషయాలలో అవునా అలాగా అంటున్నారు. కానీ ఈ విషయాలలో అవునా అలాగా అని అనటం లేదు.

ఈరోజు వతనంలో స్వర్గం యొక్క పటాన్ని తీసారు. అందువలనే మీ అందరికీ కూడా వినిపించాను. స్వర్గంలోకి వెళ్ళటానికి బ్రహ్మాబాబా తయారీలు చేస్తున్నారు అందువలన స్వర్గం యొక్క పటం తీసారు. మీరందరూ తయారే కదా? ఏమి తయారు చేసుకోవాలో తెలుసు కదా? ఎవరు బాబాతో కలిసి స్వర్గ ద్వారాన్ని దాటుతారు? దానికి అనుమతి పత్రం తీసుకున్నారా? అనుమతి ప్రతం (పాస్) తీసుకున్నారు. కానీ బాబాతో పాటూ ద్వారాన్ని దాటే పత్రం ఉండాలి. ముఖ్యవ్యక్తులకు అనుమతి పత్రం ఒకటి ఉంటుంది, రాష్ట్రపతికి వేరుగా ఉంటుంది కదా. అలాగే ఇది విశ్వపతి యొక్క అనుమతి పత్రం. ఏ పత్రం తీసుకున్నారో మీ పత్రాన్ని పరిశీలించుకోండి.

Created by Universal Document Converter

ఈవిధంగా వర్తమానంలో యజమాని పిల్లలు నుండి రాకుమారులుగా అయ్యేవారికి, ప్రకృతి యజమానుల నుండి విశ్వ యజమానులుగా అయ్యేవారికి, మాయాజీత్‌ల నుండి జగత్‌జీత్‌లుగా అయ్యేవారికి, ఒకే సంకల్పం యొక్క విధి ద్వారా సిద్ధిని పొందేవారికి, సర్వ సిద్ధి స్వరూపులకి, సదా సదా సమీపంగా ఉండేవారికి, సదా సమీపంగా ఉంటూ స్వర్గ ద్వారాన్ని తోడుగా దాటేవారికి, శ్రేష్ఠ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వర్తమాన రాజ్యాధికారియే భవిష్య రాజ్యాధికారి.......4-1-80

విదేశీ సోదరీసోదరులతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ.

అందరు మిమ్మల్ని మీరు డబల్ రాజ్యాధికారిగా భావిస్తున్నారా? వర్తమానంలో కూడా రాజ్యాధికారి మరియు భవిష్యత్తులో కూడా రాజ్యాధికారి. వర్తమానం అనేది భవిష్యత్తుకి దర్పణం. వర్తమానస్థితి అనే దర్పణం ద్వారా మీ భవిష్యత్తుని స్పష్టంగా చూసుకోవచ్చు. వర్తమానంలో మరియు భవిష్యత్తులో రాజ్యాధికారి అయ్యేటందుకు సదా పరిశీలించుకోండి - నాలో పరిపాలనాశక్తి ఎంత ఉంది, మొదట సూక్ష్మశక్తులపై అంటే విశేష కార్యకర్తలు ఏవైతే ఉన్నాయో వాటిపై ఎంత వరకు మీ అధికారం ఉంది. సంకల్పశక్తిపై, బుద్ధిపై మరియు సంస్కారాలపై ఎంత అధికారం వచ్చింది! ఈ విశేషమైన ఈ మూడు శక్తులు రాజ్యాధికారిగా చేయటంలో సహయోగి అంటే రాజ్యకార్యవ్యవహారాలను నడిపించే ముఖ్య సహయోగి కార్యకర్తలు. ఒకవేళ ఈ ముగ్గురు కార్యకర్తలు ఆత్మ అంటే రాజ్యాధికారి రాజు యొక్క సైగ అనుసారంగా నడిస్తే ఆ రాజ్యం యదార్ధరీతిగా నడుస్తుంది. బాబా కూడా ముగ్గురు మూర్తుల ద్వారా కార్యం చేయించవలసి ఉంటుంది అందువలన త్రిమూర్తి అనే విశేషమైన మహిమ మరియు పూజ జరుగుతుంది. త్రిమూర్తిశివ అంటారు. ఒకే బాబాకి విశేష ముగ్గురు కార్యకర్తలు, వారి ద్వారా విశ్వం కార్యం చేయిస్తున్నారు. అలాగే ఆత్మ అయిన మీరు కూడా రచయిత మరియు ఈ మూడు విశేషశక్తులు అనగా త్రిమూర్తి శక్తులు మీ విశేషమైన కార్యకర్తలు. మీరు కూడా ఈ మూడు రచనలకు రచయితలు. కనుక ఈ త్రిమూర్తి రచన మీ ఆధీనంలో ఉన్నాయా? అని పరిశీలన చేసుకోండి.

మనస్సు అంటే ఉత్పత్తి చేసేది అంటే సంకల్పాలను రచించేది. బుద్ధి అంటే నిర్ణయించేది అంటే పాలనా కార్యం చేసేది. సంస్కారం అంటే మంచి మరియు చెడుని పరివర్తన చేసేది. ఎలా అయితే బ్రహ్మ ఆదిదేవుడో అదేవిధంగా మనస్సు అంటే సంకల్పశక్తి - ఆదిశక్తి, ఆదిశక్తి యదార్ధంగా ఉంటే ఇతర సహయోగి కార్యకర్తలు కూడా యదార్ధంగా కార్యం చేస్తాయి. మొదట ఇది పరిశీలన చేసుకోండి - రాజునైన నా యొక్క ఆది కార్యకర్త సదా సమీప సాతీగా సైగ ప్రమాణంగా నడుస్తుందా? ఎందుకంటే మాయా శత్రువు కూడా మొదట ఈ ఆదిశక్తినే విప్లవదారునిగా అంటే ట్రైటర్‌గా చేస్తుంది మరియు రాజ్యాధికారం తీసుకునే ప్రయత్నం చేస్తుంది. అందువలన ఆదిశక్తిని సదా మీ అధికారం యొక్క శక్తి ఆధారంగా సహయోగిగా, విశేష కార్యకర్తగా చేసుకుని నడిపించండి. స్వయంగా రాజు ఏ కార్యం చేయడు, చేయిస్తాడు, కార్యవ్యవహారాలు చేసేవారు వేరుగా ఉంటారు. ఒకవేళ రాజ్యవ్యవహారాలు నడిపించేవారు మంచిగా లేకపోతే రాజ్యం అలజడి అయిపోతుంది. అలాగే ఆత్మ కూడా చేయించేది, మరియు ఈ విశేషమైన త్రిమూర్తి శక్తులు

Created by Universal Document Converter

చేసేవి. మొదట వీటిపై అధికారశక్తి ఉంటే వాటి ఆధారంగా ఈ సాకార కర్మేంద్రియాలు స్వతహాగానే సరైన మార్గంలో నడుస్తాయి. కర్మేంద్రియాలను నడిపించేవి కూడా విశేషంగా ఈ మూడు శక్తులే. ఇప్పుడు ఈ పరిపాలనశక్తి ఎంత వరకు వచ్చిందో పరిశీలన చేసుకోండి.

ఎలా అయితే డబల్‌విదేశీయులో అలాగే డబల్ పరిపాలకులేనా? ప్రతి ఒక్కరి రాజ్యకార్యవ్యవహారం అంటే స్వరాజ్యం మంచిగా నడుస్తుందా? సత్యయుగంలో ఒకే రాజ్యం ఒకే ధర్మం అని మహిమ చేస్తారు కదా అదేవిధంగా ఇప్పుడు స్వరాజ్యంలో కూడా ఒకే రాజ్యం అంటే స్వయం అనగా మీ ఆజ్ఞప్రకారం అన్నీ నడవాలి. ఒకే ధర్మం అంటే అందరికీ ఒకే ధారణ ఉండాలి - సదా శ్రేష్టాచారి ఎక్కేకళలో నడవాలి.మనస్సు తన మన్మతంపై నడవటం, బుద్ధి నిర్ణయశక్తిని అలజడి చేయటం, కల్తీ చేయటం, సంస్కారం ఆత్మను కూడా నాట్యం చేయించేదిగా ఉంటే దానిని ఒకే ధర్మం, ఒకే రాజ్యం అని అనరు. కనుక మీ రాజ్య పరిస్థితి ఏమిటి? త్రిమూర్తి శక్తులు సరిగ్గా ఉన్నాయా? అప్పుడప్పుడు సంస్కారం కోతినాట్యం చేయటంలేదు కదా? కోతి ఏం చేస్తుంది, పైకి, క్రిందికి గెంతులేస్తుంది కదా అలాగే సంస్కారం కూడా ఇప్పుడిప్పుడే ఎక్కేకళ మరియు ఇప్పుడిప్పుడే పడిపోయే కళ ఇలా ఉంటే ఇదే కోతినాట్యం. ఇలా సంస్కారం నాట్యం చేయటంలేదు కదా? అన్నీ అదుపులో ఉన్నాయి కదా. బుద్ధి అప్పుడప్పుడు కల్తీ చేయటంలేదు కదా? ఈరోజుల్లో కల్తీ ఎక్కువగా ఉంది కదా అలాగే బుద్ధి కల్తీ చేయటం లేదు కదా. ఇప్పుడిప్పుడే యదార్థం, ఇప్పుడిప్పుడే కల్తీ ఇలా లేదు కదా?

**కారణాన్ని నివారణ చేసుకుంటే మాయ సమాప్తి అయిపోతుంది.**

విదేశంలో మాయ వస్తుందా? విదేశీయుల దగ్గరికి మాయ రాకూడదు ఎందుకంటే విదేశంలో వర్తమాన సమయంలో కొద్ది సమయంలోనే ఉన్నతంగా కూడా ఎక్కుతారు మరియు క్రిందికి కూడా పడిపోతారు.కొద్ది సమయంలోనే అన్ని అనుభవాలు చేసుకుని పూర్తి చేసేసుకున్నారు. ఏ పదార్థాన్ని అయినా బాగా తినేస్తే మనస్సు నిండిపోతుంది కదా! అలాగే విదేశంలో కూడా అన్ని రకాలుగా పూర్తి ఫోర్స్‌గా ఉంటారు కనుక విదేశీ ఆత్మలు ఇప్పుడు వాటితో అలసిపోయారు. బాగా అలసిపోయిన వారికి విశ్రాంతి లభిస్తే పడుకోగానే పూర్తిగా నిద్రపోతారు కదా. గాఢంగా నిద్రపోతారు. అలాగే విదేశీయులకు మాయ కొద్ది సమయంలోనే చాలా అనుభవం చేయించేసింది. ఇక ఇప్పుడేమి చేయాలి? క్రొత్త వస్తువు కోసం వెతికేవారు; ఇప్పుడు అది దొరికేసింది ఇక మరలా మాయ ఎందుకు వస్తుంది? రాకూడదు కదా అయినా కానీ ఎందుకు వస్తుంది? (మాయ యొక్క పాతఖాతాదారులు) మాయకు కూడా ఇప్పుడు కొత్త ఖాతాదారులు దొరికితే పాతవారిని స్వతహాగానే వదిలేస్తుంది. పరిపాలనాశక్తి ఉన్నవారి దగ్గరికి మాయ రాలేదు. ఎక్కడైతే కార్యకర్తలు తెలివిగా ఉంటారో, ధ్యాసతో ఉంటారో అక్కడికి మాయకు వచ్చే ధైర్యం ఉండదు. పరిపాలనాశక్తి ఎంత వరకు ఉందో పరిశీలన చేసుకోండి. ఒకవేళ ఆ శక్తి లేకపోతే దానికి కారణం ఏమిటి? ఆ కారణాన్ని నివారణా రూపంలోకి మార్చుకోండి. కారణం సమాప్తి అవ్వటమంటే మాయ సమాప్తి అయిపోవటం. మాయ యొక్క ముఖ్య స్వరూపం - కారణ రూపంలో వస్తుంది. కారణాన్ని నివారణ చేసుకుంటే మాయ సదాకాలికంగా సమాప్తి అయిపోతుంది.

ఈరోజు కలుసుకునేటందుకు వచ్చాను. మురళీలైతే చాలా విన్నారు కానీ ఇప్పుడు ఎటువంటి మురళిధరులుగా కావాలంటే మాయ ఆ మురళికి బలిహారం అయిపోవాలి. ఈవిధమైన మురళీధరులు కదా లేక స్థూలమైన మురళీ పాట పాడేవారా? అది చాలా బాగా వాయిస్తారు

Created by Universal Document Converter

ఇప్పుడు దీనిలో కూడా మురళీధరులుగా అవ్వండి. మాయని బలిహారం చేసుకునే మురళి ప్రయోగించాలి. ఈ వాయిద్యం కూడా వాయించగలరు కదా? వాయిద్యాలు వాయించాలని చాలామందికి కోరిక ఉంటుంది. ఏ సమయంలో వాయిద్యాలు వాయిస్తారో ఆ సమయంలో ఇది కూడా ఆలోచించండి - మాయాజీత్‌గా అయ్యే రహస్యం యొక్క వాయిద్యం కూడా వస్తుందా? అని. ఈ రహస్యం యొక్క వాయిద్యాన్ని సదా ప్రయోగిస్తూ ఉంటే మాయ సదాకాలికంగా బలిహారం అయిపోతుంది. ఈ వాయిద్యం వాయించటం వస్తుందా? విదేశీయులు కూడా కోటానుకోట్ల భాగ్యవంతులు. దూరం నుండి వస్తారు కానీ అవకాశం కూడా కోటానుకోట్లు లభిస్తుంది. దేశంలో ఉండేవారు సంవత్సరంలో ఎంత తీసుకుంటారో అంత కంటే ఎక్కువ విదేశీయులు కొద్ది సమయంలో తీసుకుంటారు. విశేష పాలన లభిస్తూ ఉంది.

## నిర్వికారిగా అవ్వటమే వైర్‌లెస్

అందరి దృష్టి విదేశీయులైన మీపై విశేషంగా ఉంటుంది. విశేష పాలనా రూపంగా, ప్రత్యక్షఫల రూపంలో విశేషంగా చూపించాలి. ఎలా అయితే స్థాపన ఆదిలో విశేష పాలన లభించిందో అలాగే ఇప్పుడు కూడా మీకు విశేషపాలన లభిస్తుంది. మొదట్లో పాలన పొందినవారు ఆ పాలనకు బదులుగా సేవాస్థాపన చేసారు. ఇప్పుడు మీరు ఏం చేస్తారు? సేవని సమాప్తి చేస్తారు మరియు సంపూర్ణత లేదా ప్రత్యక్షత యొక్క పేరుని పైకి తీసుకువస్తారు. సమాప్తి యొక్క తేదీని విదేశీయులే నిర్ణయించవలసి ఉంది. మొదటి పాలన ఆత్మలు స్థాపన యొక్క తేదీని నిర్ణయించారు మరియు మీరు సమాప్తి యొక్క తేదీని నిర్ణయించవలసి ఉంటుంది. ఇప్పుడు అందరు మీ కోసం ఎదురుచూస్తున్నారు. వినాశనం ఎప్పుడవుతుందని బాప్‌దాదాని అడుగుతూ ఉంటారు అప్పుడు విదేశీయులను అడగండి అని చెప్తాను. దేశంలో ఉండే ఆత్మలు స్థాపన యొక్క బాధ్యత తీసుకున్నారు కనుక విదేశీయులు కూడా ఏదోక బాధ్యత తీసుకుంటారు కదా! విదేశం వినాశి మరియు భారతదేశం అవినాశి కనుక భారతవాసీయులు స్థాపన చేసారు మరియు విదేశీయులు వినాశన కార్యానికి విశేషంగా నిమిత్తమవుతారు. భారతవాసీ పిల్లలు యజ్ఞస్థాపనలో అన్ని ఆహుతి చేసి స్థాపన చేసారు, యజ్ఞాన్ని రచించారు మరియు మీరు అంతిమ ఆహుతి చేసి సమాప్తి చేయండి. అప్పుడు జయజయకారాలు వస్తాయి.ఇప్పుడు త్వరగా అంతిమఆహుతి చేయండి. అందరు కలిసి ఒకే సంకల్పాన్ని స్వహా చేస్తే సమాప్తి అయిపోతుంది. దీని తారీఖు ఎప్పుడు చెప్తారు? 80వ సంవత్సరంలో చేస్తారా లేదా 81లో చేస్తారా? ఈ తారీఖు చెప్పాలి. ( మరలా ఒకసారి మధువనానికి రావాలని ఉంది) వినాశనం ప్రారంభం అయిపోతే సదాకాలికంగా వచ్చేస్తారు. అందువలన ఇక్కడ పెద్ద హాల్ తయారుచేస్తున్నారు. కేవలం మీ వైర్‌లెస్ సెట్‌ని బాగా ఉంచుకోవాలి. ఇక్కడ వైర్‌లెస్ ఏమిటంటే - నిర్వికారిగా అవ్వటమే వైర్‌లెస్. అప్పుడు ఆ వైర్‌లెస్ ద్వారా మీకు ధ్వని చేరుతుంది, మీరు వచ్చేయండి అని. ఒకవేళ వైర్‌లెస్ సెట్ అయ్యి లేకపోతే ధ్వని కూడా చేరదు. సలహాని అందుకోలేరు. స్థూల సాధనాల ద్వారా పిలుపు అందదు, నిర్వికారి బుద్ధియే ఈ అంతిమ సలహాని గ్రహించగలదు. అందువలన త్వరగా చేసేస్తే త్వరగా సమయం కూడా వచ్చేస్తుంది. మొదట శక్తిశాలి మైక్ తయారుచేయండి. ఈ మైక్ ద్వారా ధ్వని భారతదేశం వరకు చేరుకోవాలి. ఎలా అయితే ఎలక్షన్స్ జరుగుతున్నప్పుడు ఒక రోజు ముందే ప్రసార సాధనాలన్నీ బంద్ చేసేస్తారు తర్వాత ఓటింగ్ జరుగుతుంది అలాగే మొదట మైక్ ద్వారా ధ్వని వ్యాపింపచేయండి తర్వాత అది కూడా సమాప్తి అయిపోయిన తర్వాత ఫలితం ప్రకటించబడుతుంది. ఇప్పుడు ఎడ్వర్‌టైజ్‌మెంట్

Created by Universal Document Converter

మైక్ ఎంత వరకు తయారుచేసారు? మొదట ధ్వని వ్యాపిస్తుంది ఆ తర్వాత పూర్తి శాంతి, ధ్వని వ్యాపింపచేసే పాత్ర కూడా సమాప్తి అయిపోతుంది, ఆ తర్వాత పరివర్తన జరుగుతుంది. ఇప్పుడు మొదటి స్థితి నడుస్తుంది కదా, మొదటి స్థితిలో సమయం పడుతుంది కానీ రెండవ స్థితిలో సమయం పట్టదు.

## సంగమయుగీ చక్రవర్తిత్వం పేరుమీద సత్యయుగీ చక్రవర్తిత్వం..7-1-80

బాప్‌దాదా ఈరోజు సంగమయుగీ నిశ్చింతా చక్రవర్తుల సభను చూస్తున్నారు. సంగమయుగమే నిశ్చింతాపురం. సంగమయుగీ బ్రాహ్మణాత్మలందరు నిశ్చింతాచక్రవర్తులు. సత్యయుగీ చక్రవర్తిత్వం ఈ సంగమయుగీ నిశ్చింతా చక్రవర్తిత్వం ముందు గొప్పదేమీ కాదు. వర్తమాన సమయంలోని ప్రాప్తి యొక్క నషా మరియు సంతోషం, సత్యయుగీ చక్రవర్తిత్వం కంటే కోటానుకోట్లరెట్లు శ్రేష్టమైనది.

ఈరోజు వతనంలో సత్యయుగీ చక్రవర్తిత్వం మరియు సంగమయుగీ చక్రవర్తిత్వం రెండింటి తేడా గురించి ఆత్మిక సంభాషణ జరిగింది. సత్యయుగీ చక్రవర్తిత్వం యొక్క విషయాలైతే ఆరోజు చాలా విన్నారు మరియు చాలా సంతోషపడ్డారు కూడా కానీ సంగమయుగం యొక్క శ్రేష్టత ఎంత శ్రేష్టమైనదో దీని యొక్క అనుభవీలు కూడా కదా?

1.సత్యయుగీ దినచర్యలో ప్రకృతి యొక్క సహజపాట మిమ్మల్ని మేల్కొల్పుతుంది కానీ సంగమయుగీ బ్రాహ్మణుల యొక్క ఆదికాలం అంటే అమృతవేళ నుండి శ్రేష్టతను చూడండి అది ఎంత గొప్పదో! అక్కడ ప్రకృతి యొక్క సాధనాలు మేల్కొల్పుతాయి కానీ సంగమయుగంలో ఆదికాలం అంటే అమృతవేళ ఎవరు మేల్కొల్పుతారు? ప్రకృతికి యజమాని అయిన భగవంతుడు స్వయంగా మిమ్మల్ని మేల్కొల్పుతారు.

2. ఏ మధుర పాటను వింటున్నారు? బాబా రోజూ పిల్లలూ!, మధురమైన పిల్లలూ! అంటూ పిలుస్తారు. ఈ స్వతహసిద్ధమైన పాట, ఈశ్వరీయ పాట సత్యయుగీ ప్రకృతి యొక్క పాట కంటే ఎంత గొప్పది! దీని అనుభవీలే కదా? అయితే సత్యయుగీ పాట గొప్పదా లేదా సంగమయుగీ పాట గొప్పదా? దాంతోపాటు ఇప్పుడు సత్యయుగీ సంస్కారాలను నింపుకునే మరియు ప్రాలబ్ధాన్ని తయారుచేసుకునే సమయం ఇదే. సంస్కారాలను నింపుకుంటున్నారు, ప్రాలబ్ధం తయారవుతుంది. ఇవన్నీ ఈ సంగమయుగంలోనే జరుగుతాయి.

3.అక్కడ సతోప్రధానమైన చాలా రుచికర రసభరిత కలిగిన వృక్షం యొక్క ఫలాలు తింటారు ఇక్కడ వృక్షపతి ద్వారా సర్వ సంబంధాల యొక్క రసం, సర్వ ప్రాప్తి సంపన్న ప్రత్యక్షఫలం తింటున్నారు.

4. అక్కడ బంగారుయుగం యొక్క ఫలం మరియు ఇక్కడ వజ్రయుగం యొక్క ఫలం. ఏది శ్రేష్టమైనది?

5. అక్కడ దాసదాసీల చేతుల మీద పాలింపబడతారు మరియు ఇక్కడ బాబా చేతులు మీద పాలింపబడుతున్నారు.

6. అక్కడ మహానాత్మలు తల్లితండ్రులుగా ఉంటారు మరియు ఇక్కడ పరమాత్మయే తల్లి,తండ్రి.

Created by Universal Document Converter

7.అక్కడ రత్నజడిత ఊయలలో ఊగుతారు ఇక్కడ అన్నింటికంటే ఉన్నతమైన ఊయల ఏమిటో తెలుసా?బాబా ఒడియే ఊయల. పిల్లలకు అన్నింటికంటే ప్రియమైన ఊయల తల్లితండ్రుల ఒడి. ఇక్కడ కేవలం ఒక ఊయలే కాదు, రకరకాల ఊయలలో ఊగవచ్చు. అతీంద్రియసుఖం యొక్క ఊయల, సంతోషమనే ఊయల, అక్కడ రత్నజడిత ఊయల కంటే ఈ ఊయల ఎంత గొప్పది!

8.అక్కడ రత్నాలతో ఆడుకుంటారు, ఆటబొమ్మలతో ఆడుకుంటారు, పరస్పరం ఆడుకుంటారు కానీ ఇక్కడ బాబా చెప్తున్నారు - సదా నాతో ఆడుకోండి, ఏ రూపంలో కావాలంటే ఆ రూపంలో ఆడుకోవచ్చు. స్నేహితునిగా అయ్యి ఆడుకోవచ్చు బంధువుగా చేసుకుని కూడా ఆడుకోవచ్చు, బిడ్డ అయ్యి ఆడుకోవచ్చు మరియు బిడ్డగా చేసుకుని కూడా ఆడుకోవచ్చు. ఇటువంటి అవినాశి ఆటబొమ్మ ఎప్పుడూ దొరకదు, విరగదు, పగలదు మరియు దీని కొరకు ఏ ఖర్చు చేయాల్సిన అవసరం లేదు.

9.అక్కడ విశ్రాంతిగా పరుపులపై పడుకుంటారు, ఇక్కడ స్మృతి అనే పరుపుపై పడుకోండి.

10.అక్కడ నిద్రాలోకంలోకి వెళ్ళిపోతారు కానీ సంగమయుగంలో బాబాతో పాటు సూక్ష్మవతనానికి వెళ్ళిపోండి.

11.అక్కడ విమానాలలో కేవలం ఒక లోకంలోనే విహరించగలరు ఇప్పుడు బుద్ధి రూపి విమానం ద్వారా మూడు లోకాలు విహరించవచ్చు.

12.అక్కడ విశ్వనాధులుగా పిలవబడతారు మరియు ఇప్పుడు త్రిలోకనాధులు.

13.అక్కడ రెండు నేత్రాలే ఉంటాయి, ఇక్కడ త్రినేత్రులు.

14.సంగమయుగంలో జ్ఞానవంతులుగా, శక్తివంతులుగా, దయాహృదయులుగా ఉంటారు దీనికి బదులుగా అక్కడ ఎలా ఉంటారు? రాయల్ మొద్దులుగా అయిపోతారు.

15.ప్రాపంచిక లెక్కప్రకారం పరమపూజ్యులుగా ఉంటారు, విశ్వమంతటి ద్వారా గౌరవించబడతారు కానీ జ్ఞానపరంగా చూస్తే చాలా తేడా వచ్చేస్తుంది.

16.ఇక్కడ అయితే శుభోదయం మరియు శుభరాత్రి బాబాతో చెప్తారు; అక్కడ ఆత్మలు ఆత్మలతో చెప్తారు.

17.అక్కడ విశ్వరాజ్యాధికారిగా ఉంటారు, రాజ్యకర్తగా ఉంటారు మరియు ఇక్కడ విశ్వకళ్యాణకారిగా,మహాదానిగా, వరదానిగా ఉంటారు.కనుక ఎవరు శ్రేష్టమైనవారు? సత్యయుగీ విషయాలు వింటూ సదా సంతోష స్వరూపంగా అయిపోండి.

18.అక్కడ విభిన్న రకాల భోజనం తింటారు కానీ ఇక్కడ బ్రహ్మాభోజనం తింటున్నారు దీని మహిమ దేవతల భోజనం కంటే కూడా చాలా శ్రేష్టమైనది. సదా సత్యయుగీ ప్రాలబ్దాన్ని మరియు వర్తమాన సమయం యొక్క గొప్పతనాన్ని మరియు ప్రాప్తిని వెనువెంట ఉంచుకోండి. వర్తమాన సమయాన్ని తెలుసుకుని ప్రతి సెకను మరియు సంకల్పాన్ని శ్రేష్టంగా చేసుకోగలరు. మంచిది. అర్ధమైందా!

**ఇలా సదా బాబాతో కలయిక జరుపుకునేవారికి, రాత్రి - పగలు ఒక బాబా తప్పమరెవ్వరు లేరు అనే ధ్యాసలో నిమగ్నమైఉండేవారికి, సదా విశ్వాత్మలకు సర్వఖజానాలతో మహాదానం మరియు వరదానం ఇచ్చేవారికి, సదా సంగమయుగం యొక్క విశేషతను ఎదురుగా ఉంచుకుని శ్రేష్ట భాగ్యం యొక్క స్మృతి స్వరూపులకు, ఇలా సదా శ్రేష్ట వృత్తి, శ్రేష్ట తరంగాల ద్వారా విశ్వకళ్యాణకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# అలౌకిక దుస్తులు మరియు అలౌకిక అలంకరణ...... 21-1-80

ఈరోజు బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న పిల్లల యొక్క రమణీయ రంగుని చూస్తున్నారు. చూసి నవ్వుకుంటున్నారు కూడా మరియు అక్కడక్కడ విశేషమైన నవ్వు కూడా వస్తుంది. ఆ రంగు ఏమిటి? బాప్‌దాదా చూస్తున్నారు - సంగమయుగి సర్వశ్రేష్ట వజ్రతుల్య యుగవాసీలు మరియు సర్వశ్రేష్ట బాప్‌దాదా యొక్క పిల్లలు, ఈశ్వరీయ సంతానం మరియు బ్రాహ్మణకులం యొక్క శ్రేష్టాత్మలకు, గారాభమైన, ప్రియమైన పిల్లలకు బాప్‌దాదా విశేషంగా రోజంతటి కొరకు రకరకాలైన దుస్తులు మరియు అలంకారాలు మరియు కూర్చునేటందుకు స్థానం లేదా ఆసనాలు ఎంత శ్రేష్టమైనవి ఇచ్చారు! ఎలాంటి సమయమో అలాంటి దుస్తులు మరియు అలంకారం చేసుకోవచ్చు. సత్యయుగంలో రకరకాలైన దుస్తులు మరియు అలంకారాలు మార్చుకుంటూ ఉంటారు కానీ ఆ సంస్కారాలను అయితే ఇక్కడి నుండే నింపుకోవాలి కదా! బ్రహ్మాబాబా సంగమయుగం యొక్క రకరకాలైన దుస్తులతో మరియు అలంకారాలతో బ్రాహ్మణ పిల్లలను అలంకరించారు. కానీ ఏ రమణీయ రంగుని చూసారు? ఇంత సుందరమైన దుస్తులు మరియు మరియు అలంకరణలు ఉన్నప్పటికీ కూడా కొంతమంది పిల్లలు పాత దుస్తులు, మురికి దుస్తులు వేసుకుంటున్నారు. ఎలాంటి దుస్తులో అలాంటి అలంకారం అమృతవేళ యొక్క దుస్తులు మరియు అలంకారం ఏమిటో తెలుసా? రోజంతటి రకరకాల దుస్తులు మరియు అలంకారాలు ఏమిటో తెలుసా? బాప్‌దాదా ద్వారా రకరకాల బిరుదులు పిల్లలకు లభించాయి. ఆ రకరకాలైన బిరుదుల యొక్క స్థితి అనే దుస్తులు మరియు రకరకాల గుణాల యొక్క అలంకారాల సెట్. ఎన్ని రకాల దుస్తులు మరియు అలంకారాలు ఉన్నాయి! ఎలాంటి దుస్తులో అలాంటి ఆభరణాల సెట్‌తో అలంకరించబడిన సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. మీ దుస్తులను లెక్కించండి, ఎన్ని ఉన్నాయి? బిరుదు యొక్క స్థితిలో స్థితులవ్వటమే దుస్తులు దరించటం. అప్పుడప్పుడు విశ్వకళ్యాణకారి దుస్తులు వేసుకోండి, అప్పుడప్పుడు మాస్టర్ సర్వశక్తివాన్ యొక్క దుస్తులు మరియు అప్పుడప్పుడు స్వదర్శచక్రధారి యొక్క దుస్తులు ఇలా ఏవిధమైన సమయమో, ఏవిధమైన కర్తవ్యమో, ఆవిధమైన దుస్తులు ధరించండి. దాంతోపాటు రకరకాల గుణాలతో అలంకరించుకోండి. రకరకాలైన అలంకారాల జతలను ధరించండి. చేతులకు, కంఠానికి, చెవులకి మరియు మస్తకానికి అలంకారం ఉండాలి. మస్తకంలో నేను ఆనంద స్వరూపాన్ని అనే స్మృతిని ధారణ చేయండి - ఇదే మస్తకం యొక్క తిలకం. కంఠానికి అంటే నోటి ద్వారా ఆనందాన్ని కలిగించే మాటలు మాట్లాడాలి -ఇదే కంఠహారం. చేతుల ద్వారా అంటే కర్మలో ఆనంద స్వరూపం యొక్క స్థితి ఉండాలి - ఇదే చేతి గాజులు. చెవుల ద్వారా కూడా ఆనంద స్వరూపంగా అయ్యే విషయాలు వింటూ ఉండాలి - ఇది చెవులకు ఆభరణం. పాదాల ద్వారా ఆనంద స్వరూపంగా తయారుచేసే సేవ వైపు పాదం పెట్టాలి అంటే అడుగుఅడుగు ఆనంద స్వరూపంగా తయారయ్యే మరియు తయారుచేసే వైపు వేయాలి - ఇదే పాదాలకు అలంకారం. ఇప్పుడు ఒక సెట్ గురించి అర్ధమైంది కదా? సెట్ అంతా ధరించారా? ఇలా వేర్వేరు సమయాలలో వేర్వేరు సెట్‌లను ధరించండి. సెట్‌లు ధరించటం వస్తుంది కదా? లేదా చెవులకు పెట్టుకుంటే కంఠానికి వదిలేస్తారా? ఈరోజుల్లో ప్రపంచంలో కూడా సెట్స్ ధరించే పద్ధతి ఉంది. మీకు ఇంత శ్రేష్టమైన ఆభరణాల సెట్స్ ఉన్నాయి. వాటిని ఎందుకు ధరించటం లేదు? ఎందుకు పెట్టుకోవటం లేదు?

Created by Universal Document Converter

ఇన్ని రకరకాల సుందర దుస్తులను వదిలి దేహాభిమానం యొక్క స్మృతి అనే మట్టి పట్టిన దుస్తులు ఎందుకు వేసుకుంటున్నారు!

అద్భుతమైన దుస్తుల పోటీ ఈరోజు దుస్తులు మరియు అలంకరణ పోటీ చూసారు, ఏ పిల్లలు రోజంతటిలో అలంకరించుకుని ఉంటున్నారు మరియు ఏ పిల్లలు దుస్తులు మార్చుకోవటం మరలా వేసుకోవటం, తీసేయటంలో ఉంటున్నారని. ఇప్పుడిప్పుడే ఒక డ్రెస్ వేసుకుంటున్నారు మరియు ఇప్పుడిప్పుడే ఆ డ్రెస్ తీసేసి నాణ్యత లేని డ్రెస్ వేసుకుంటున్నారు, ఎక్కువ సమయం శ్రేష్ఠమైన, సుందరమైన డ్రెస్ ధరించి ఉండలేకపోతున్నారు. ఇంకా ఏమి చూసారు? కొంతమంది పూర్తిగా దుర్వాసనతో కూడిన దుస్తులు వేసుకుంటున్నారు. అది ఏ దుర్వాసన? దేహ సంబంధాలు మరియు దేహపదార్థాలపై తగుల్పాటు యొక్క చెడువాసన గల దుస్తులు. ఈ దుర్వాసన దూరం నుండే వస్తుంది. కొంతమంది మురికితో ఉన్న చర్మదుస్తులు వేసుకుంటున్నారు అంటే చెడు దృష్టి, దేహాన్ని చూసే దృష్టి యొక్క మురికి చర్మదుస్తులు కూడా వేసుకుని ఉన్నారు. కొంతమంది దుస్తులపై మురికి మచ్చలు కూడా ఉన్నాయి. మురికి మచ్చలు అంటే ఇతరుల అవగుణాలు అంటే మచ్చను మీలో ధారణ చేయటం. అవే మురికిమచ్చలున్న దుస్తులు. కొంతమంది దుస్తులు అయితే చాలా చెడు రక్తపు మరకలతో ఉన్నాయి. అవి ఎందుకు పడ్డాయి? మాటిమాటికి వికర్మ చేయటం అంటే ఆత్మహత్య చేసుకోవటం. ఆత్మ యొక్క శ్రేష్ఠస్థితిని హత్య చేయటం ఇలాంటి దుస్తులు వేసుకున్న వారు కూడా ఉన్నారు. ఇప్పుడు ఆలోచించండి, సుందరమైన బిరుదుల యొక్క స్థితి రూపీ దుస్తులు ఎక్కడ మరియు ఈ మురకి దుస్తులు ఎక్కడ! శ్రేష్ఠాత్మల దుస్తులు కూడా శ్రేష్ఠంగా ఉండాలి. ఏమి చూసారు? కొంతమంది పిల్లలు రోజంతా ఆ శ్రేష్ఠ దుస్తులతో అలంకారాల సెట్‌లను ధరించి సీట్‌పై బాగా సెట్ అయ్యి ఉంటున్నారు మరియు కొంతమంది ఉన్నతమైన దుస్తులు ధరించాలనుకుంటున్నా, ఎదురుగా ఉన్నప్పటికీ ధరించాలనుకున్నా ధరించలేకపోతున్నారు.కనుక అమృతవేళ నుండి శ్రేష్ఠ అలంకారాల సెట్‌ని ధరించండి. ఇలా ఎప్పుడైతే శ్రేష్ఠ బిరుదులనే దుస్తులు వేసుకుంటారో, గుణాల అలంకారాలను ధరిస్తారో అప్పుడు ఎలా అయితే సత్యయుగంలో విశ్వమహారాజు లేదా విశ్వమహారాణీల దుస్తులను వారి వెనుక దాసదాసీలు సంభాళన చేస్తారో అలాగే ఇప్పుడు మాయాజీత్ సంగమయుగీ స్వరాజ్యాధికారులు ఈ బిరుదుల రూపీ దుస్తుల యొక్క స్థితిలో స్థితులయ్యినప్పుడు పంచతత్వాలు మరియు పంచవికారాలు మీ దుస్తులను మీ వెనుక సంభాలిస్తూ ఉంటాయి అనగా మీకు ఆధీనమై నడుస్తాయి. ఉరికంబాన్ని వదిలి సింహాసనాధికారిగా అవ్వండి.

ఈ దృశ్యాన్ని ఎదురుగా తెచ్చుకోండి - ఇటువంటి మాయాజీత్‌ల వెనుక రావణుని యొక్క పది తలలు పదిసేవాధారులుగా అయ్యి వెనుక ఎలా వస్తాయో ఆ దృశ్యాన్ని ఎదురుగా తెచ్చుకోండి. కానీ ఎప్పుడైతే మీ దుస్తులు బిగుతుగా ఉండాలి మరియు బాగా పొడవుగా అంటే నిరంతరం ఆ స్థితిలో ఉండటం అప్పుడే అవి మీ దుస్తులను సంభాళిస్తాయి. ఒకవేళ నిరంతరం అనే పొడవు లేకపోతే, బిరుదులనే దుస్తులు బిగువుగా లేకపోతే ఆ సేవాధారులు మీ దుస్తులను తీసేస్తాయి ఎందుకంటే వదులుగా ఉన్నాయి కనుక. కాబట్టి ఇప్పుడు ధృడసంకల్పంతో బిరుదుల యొక్క దుస్తులను బిగువుగా చేసుకోండి. ధృడసంకల్పమే బెల్ట్. దీనితో బిగువుగా చేసుకోవటం ద్వారా సదా రక్షణగా ఉంటారు మరియు సదా సేవాధారులు కూడా ఆధీనమై ఉంటారు. చెప్పాను కదా - వికారాలు పరివర్తన అయ్యి సహయోగి, సేవాధారులు వేసుకోండి. కానీ మురికి డ్రెస్

Created by Universal Document Converter

వేసుకోకూడదు. వెరైటీ డ్రెస్ మరియు వెరైటీ అలంకారాల లాభం పొందండి. బ్రహ్మాబాబా మరియు బాప్‌దాదా సంగమయుగం యొక్క వరకట్నం ఇచ్చారు. ప్రేమ వివాహం చేసుకున్నారు కనుక కట్నం కూడా లభిస్తుంది కదా! వరకట్నం ఏమిటంటే ఈ వెరైటీ అలంకారాల సెట్ మరియు సుందర దుస్తులు. బాప్‌దాదా ఇచ్చే వరకట్నాన్ని వదిలి పాత వరకట్నాన్ని ఉపయోగించుకోకండి. కొంతమంది పిల్లలు బాప్‌దాదా ఇచ్చే వరకట్నాన్ని కూడా తీసుకుంటున్నారు మరియు తీసుకున్నారు కానీ దాంతోపాటు పాత దుస్తులను కూడా దాచుకుని ఉంచుకున్నారు అందువలన అప్పుడప్పుడు వాటిని ధరిస్తున్నారు. పాత తగుల్పాటు వస్తే పాత దుస్తులు వేసుకుంటున్నారు. అమూల్యమైన దుస్తులను వదిలి చినిగిపోయిన డ్రెస్ వేసుకుంటున్నారు, ఇలా చేయకండి. ఒకవేళ ఇప్పటికీ పాతవాటిని  దాచి ఉంచితే కాల్చేయండి మరియు కాల్చేసిన తర్వాత బూడిదను కూడా మీ దగ్గర ఉంచుకోకండి. దానిని కూడా సాగరంలో స్వాహా చేసేయండి అప్పుడు సదా అలంకరించబడి ఉంటారు మరియు బాబా హృదయసింహాసనాధికారిగా ఉంటారు. సింహాసనం నుండి దిగిపోతే కనుక ఉరికంబం ఎక్కాల్సి వస్తుంది. అప్పుడప్పుడు లోభం యొక్క, అప్పుడప్పుడు మోహం యొక్క ఉరికంబం వస్తుంది. కనుక ఉరికంబాన్ని వదిలి సింహాసనాధికారి అవ్వండి. వరకట్నం జాగ్రత్తగా ఉంది కదా! దానిని ఉపయోగించుకోండి. వరకట్నాన్ని దాచుకోకండి. చాలా బావుంది, చాలా బావుంది అని కేవలం చూస్తూ ఉండిపోకండి కానీ ధరించండి మరియు దుస్తుల పోటీలో మొదటి నెంబర్ అవ్వండి. చెప్పాను కదా - నిరంతరం అనే దానిపై నెంబరు ఆధారపడి ఉంటుంది. డ్రెస్ ధరించడం అందరికీ వస్తుంది కానీ సదా టిప్-టాప్‌గా ఉండటం రావటంలేదు. సదా అలంకరించబడి ఉన్న దానికి నెంబర్ వస్తుంది. ఈ పోటీలో విదేశీయులు మొదటి నెంబర్ తీసుకుంటారా లేక భారతీయులు తీసుకుంటారా! ఎంత కావాలంటే అంతమంది తీసుకోవచ్చు. అక్కడైతే బహుమతి కారణంగా ఒకరికే మొదటి నెంబర్ లభిస్తుంది ఇక్కడైతే చాలామంది మొదటి నెంబర్ అవ్వవచ్చు. ఇక్కడ లెక్కలేనంత ఖజానా ఉంది. ఎంతమంది మొదటి నెంబర్‌లోకి వస్తే అంతమందికి మొదటి బహుమతి లభిస్తుంది. మంచిది, రేపటి నుండి ఏమి చేస్తారు?

అమృతవేళ నుండి రకరకాలైన డ్రెస్‌లు మరియు అలంకారాల సెట్‌లతో అలంకరించుకుని రోజంతా బాబా వెంట ఉండాలి. అమృతవేళ నుండే మొదటి నెంబర్ దుస్తులు ధరించాలి. ఇలా అలంకరించబడిన ప్రేయసీలనే వెంట తీసుకువెళ్తారు. ఇతరులను కాదు. ఎవరైతే పోటీలో మొదటి నెంబర్ వస్తారో వారే వెంట ఉంటారు మరియు వెంట వెళ్తారు. ఎవరైతే వెంట ఉండరో వారు వెంట  వెళ్ళరు కూడా. సదా ఈ సూక్తి జ్ఞాపకం ఉంచుకోండి అంటే ఈ తిలకం పెట్టుకోండి - వెంట ఉంటాము, వెంట వెళ్తాము అని. పోటీ ఎంత బావుంటుందో అని అనుకుంటున్నారు కదా! బాబా, బ్రహ్మాబాబాకి వతనంలో ఇది చూపిస్తూ ఉంటారు. పిల్లల స్మృతి అయితే బ్రహ్మాబాబాకి కూడా ఉంటుంది. పిల్లల పరిస్థితి చూపిస్తూ ఉంటాను.

**ఇలా సదా అలంకరించబడి ఉండే మూర్తులకు, సంగమయుగీ శ్రేష్ఠ జీవితం యొక్క మహత్వాన్ని తెలుసుకునే మహానాత్మలకు, శత్రువులను కూడా సేవాధారులుగా చేసుకునేవారికి, సహయోగిగా చేసుకునేవారికి, ఇలా మాస్టర్ సర్వశక్తివాన్, సదా బాబా మరియు మీరు ఈ విచిత్ర దంపతుల రూపంలో ఉండేవారికి, ఇలా పరమపూజ్య మరియు మహిమాయోగ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

## ఆత్మిక సైనికులతో ఆత్మిక సేనాధిపతి యొక్క సంభాషణ......14-1-80

ఈరోజు విశేషంగా ఏ సంఘటన? ఇది డబల్‌సేవాధారి పిల్లల సంఘటన, దీంట్లో ప్రతి ఒక్కరు డబల్ సేవాధారులు మరియు జ్ఞానసాగరులు, ఇటువంటి గ్రూప్‌ని చూసి ఈరోజు వతనంలో ఒక విశేషమైన సంభాషణ జరిగింది –

బ్రహ్మాబాబా అన్నారు – వీరు నా విశేష భుజాలు అని, శివబాబా అన్నారు – నా రుద్రమాల, రుద్రమాలలో విశేష మణులు. ఇలా సంభాషించుకుంటూ శివబాబా బ్రహ్మాబాబాను అడిగారు – నీ యొక్క ఈ భుజాలు అందరు కుడిభుజాలా లేదా ఎడమభుజాలు కూడా ఉన్నారా? కుడి భుజాలు అంటే సదా సమానంగా, స్వచ్ఛంగా మరియు సత్యవాదిగా ఉంటారు. మరయితే అందరు కుడిభుజాలేనా? బ్రహ్మాబాబా నవ్వుకుంటున్నారు మరియు నవ్వుతూ చెప్పారు – ప్రతి ఒక్కరి ఖాతా అయితే మీ దగ్గరే ఉంటుంది కదా! ఎప్పుడైతే ఖాతా చూసే విషయం వచ్చిందో అప్పుడు ప్రతి బిడ్డ యొక్క ఖాతా ప్రత్యక్షమైంది. ఎలా ప్రత్యక్షం అయ్యింది? ఒక గడియారం రూపంలో ప్రత్యక్షం అయ్యింది. దానిలో ప్రతి ఒక్కరి నాలుగు సబ్జక్టులు నాలుగు భాగాలుగా ఉన్నాయి. ఇక్కడ సృష్టిచక్రం యొక్క చిత్రం ఎలా తయారుచేస్తారు కదా! అలాగే ఈ గడియారంలో కూడా ప్రతి భాగంలో ముల్లు ఉంది, అది ప్రతి ఒక్కరి యొక్క నాలుగు సబ్జక్టుల శాతాన్ని చూపిస్తుంది. అందరి లెక్కలఖాతా స్పష్టంగా కనిపిస్తుంది. లెక్కలఖాతా చూస్తూ బాప్‌దాదాలు ఇరువురు మాట్లాడుకుంటున్నారు సమయం యొక్క గడియారం మరియు పురుషార్ధం యొక్క గడియారం రెండింటిని చూస్తే ఏమి కనిపించింది! సమయం యొక్క గడియారం వేగంగా ఉంది మరియు పిల్లల పురుషార్ధం యొక్క గడియారంలో ఎక్కువమందికి రెండు భాగాలు అంటే రెండు సబ్జక్టుల ఫలితం 75% మంచిగా ఉంది. కానీ మిగిలిన రెండు సబ్జక్టుల యొక్క శాతం చాలా తక్కువగా ఉంది. అప్పుడు బాప్‌దాదా అన్నారు – ఈ ఫలితానుసారం చూస్తే ఎవరెడీగ్రూప్ అని అంటారు. ఎలా అయితే వినాశనానికి బటన్ నొక్కటమే ఆలశ్యం, ఒక్క సెకండు యొక్క విషయం అదేవిధంగా స్థాపనకి నిమిత్తమైన పిల్లలు ఒక్క సెకనులో తయారైపోవాలి అలా స్మృతి అనే సమర్ధ బటన్ తయారుగా ఉందా? సంకల్పం చేయగానే అశరీరి అయిపోవాలి. సంకల్పం చేశారు అంతే సర్వుల విశ్వకళ్యాణకారి అనే వేదికపై స్థితులై ఆ స్థితిలో ఉంటూ సాక్షిదృష్టితో వినాశనం యొక్క లీలను చూడగలగాలి. దేహం యొక్క సర్వ ఆకర్షణలు అనగా సంబంధాలు, పదార్ధాలు, సంస్కారాలు వీటన్నింటి ఆకర్షణకు అతీతంగా, ప్రకృతి అలజడి యొక్క ఆకర్షణకు అతీతంగా ఫరిస్తా అయ్యి ఉన్నత స్థితిలో స్థితులై శాంతి మరియు శక్తి కిరణాలు సర్వాత్మలకు ఇవ్వాలి. ఈవిధంగా స్మృతి అనే బటన్ తయారుగా ఉందా? ఎప్పుడైతే రెండు బటన్‌లు తయారయిపోతాయో అప్పుడు సమాప్తి అయిపోతుంది.

వతనంలో ఈ గ్రూప్‌ని చూసి లెక్కలఖాతా ప్రత్యక్షం అయ్యింది. బాహుబల సైనికులలో కూడా రకరకాలైన వారు ఉంటారు. కొంతమంది సరిహద్దుల వరకు వెళ్ళేవారు అంటే యుద్ధమైదానం వరకు వెళ్ళేవారు అంటే డైరెక్ట్‌గా యుద్ధం చేసేవారు మరియు రెండవవారు వారిని పాలన చేసేవారు, వారు వెనుక ఉంటారు. డైరెక్టర్ అయితే వెన్నెముకగా ఉంటారు. అలాగే ఈ గ్రూప్ మైదానంలో సేవ చేసే గ్రూప్. మైదానంలో ఉండే సైన్యం ఆధారంగానే విజయం లేదా ఓటమి అనేది ఉంటుంది. ఒకవేళ మైదానంలోకి వచ్చినవారు బలహీనంగా,

Created by Universal Document Converter

శస్త్రహీనంగా, భయపడేవారిగా ఉంటే డైరెక్టర్ విజయం పొందలేడు. అదేవిధంగా విశ్వకళ్యాణం యొక్క మైదానంలో ఉన్న సేవాధారి(గ్రూప్ మీరు. ఈ గ్రూప్ వారు శక్తివంతులు. ఎదుర్కొనేశక్తి అంటే అనుభవం చేయించేశక్తి, శ్రేష్టచరిత్ర ద్వారా అందరికీ బాప్‌దాదా యొక్క చిత్రాన్ని చూపించే శక్తి - ఇలాంటి శస్త్రధారులేనా? ఏమని భావిస్తున్నారు? ఈవిధమైన శక్తిస్వరూప గ్రూపేనా? నాలుగు సబ్జక్టుల యొక్క నాలుగు అలంకారధారులేనా? రెండు భుజాలు గల శక్తిస్వరూపులా లేదా నాలుగు భుజాలు కలిగినవారా? ఆ నాలుగు అలంకారాలు నాలుగు సబ్జక్టులకు గుర్తు. అన్ని అలంకారాలను ధారణ చేసారా? లేదా కొంతమంది రెండు ధారణ చేశారా, కొంతమంది మూడు ధారణ చేశారా లేదా ఒకటి ధారణ చేస్తే మరొకటి వదిలేస్తున్నారా? ఈ గ్రూప్ యొక్క గొప్పతనం అర్థమైందా!

శ్రీమతరూపి ముల్లు సరిగ్గా ఉంటే త్రాసు యొక్క రెండు పళ్ళాలు సమానంగా ఉంటాయి. సేవామైదానంలోకి వచ్చేవారి గ్రూప్ అంటే విజయానికి ఆధారమూర్తులైన వారి గ్రూప్. అధారమూర్తులు బలంగా ఉన్నారు కదా? ఆధారం కదిలేదిగా లేదు కదా! ఎలా అయితే జ్ఞానం మరియు సేవ ఈ రెండు సబ్జక్టుల ఫలితం 75% చూసారో అలాగే స్మృతి మరియు ధారణ ఈ రెండు సబ్జక్టులపై కూడా మరింత ధ్యాస పెట్టి నాలుగు అలంకారధారులుగా అవ్వండి లేకపోతే సృష్టిలోని ఆత్మలకు సంపూర్ణ సాక్షాత్కారం చేయించలేరు. అందువలన ఈ రెండు అలంకారాలు ధారణ చేయడానికి విశేషంగా ఏమి ధ్యాస పెట్టుకుంటారు? డబల్ సేవాధారులేనా? లౌకికం మరియు ఈశ్వరీయసేవ. శరీరనిర్వహణార్ధం మరియు ఆత్మ నిర్వహణార్ధం డబల్‌సేవ లభించింది కదా! మరియు రెండు సేవలు బాప్‌దాదా సలహానుసారం లభించాయి. కానీ రెండు సేవలలో సమయాన్ని మరియు శక్తులను సమానంగా పెడుతున్నారా? సమాన ధ్యాస పెడుతున్నారా? త్రాసును రెండు వైపుల సమానంగా పెడుతున్నారా? ముల్లు సరిగ్గా ఉంచుతున్నారా లేక ముల్లు లేకుండానే త్రాసు పెడుతున్నారా? ముల్లు అంటే శ్రీమతం. ఒకవేళ శ్రీమతం అనే ముల్లు సరిగ్గా ఉంటే రెండు వైపుల సమానంగా ఉంటుంది. అంటే త్రాసు యొక్క సమానత బావుంటుంది. ముల్లే సరిగా లేకపోతే సమానత ఉండదు. కొంతమంది పిల్లలు ఒకవైపు బరువు ఎక్కువ పెడుతున్నారు. ఎలా? లౌకికబాధ్యతలను అయితే నిలుపుకోవలసిందే అంటున్నారు మరియు ఈశ్వరీయ బాధ్యతలను అయితే నిలుపుకోవాలి కానీ అంటున్నారు. అవి అయితే నిలుపుకోవల్సిందే మరియు ఇవి అయితే నిలుపుకోవాలి కానీ అంటున్నారు. అందువలన ఒకవైపు బరువు ఎక్కువ అయిపోతుంది ఫలితం ఏమి వస్తుంది? ఆ బరువు వారినే క్రిందికి తీసుకువచ్చేస్తుంది, పైకి లేవలేకపోతున్నారు. బరువు ఉన్నవైపు సదా భూమిమీదకు క్రిందికి వచ్చేస్తుంది మరియు తేలికైన వైపు పైకి లేస్తుంది. మరియు సమానంగా ఉన్నా కానీ పైకే ఉంటాయి కానీ క్రిందకి రావు. క్రిందకు వచ్చేస్తున్న కారణంగా భూమి యొక్క ఆకర్షణకు వశం అయిపోతున్నారు. బరువు కారణంగా ఈశ్వరీయ సేవామైదానంలో తేలికగా సదా సఫలతామూర్తిగా కాలేకపోతున్నారు. కర్మబంధన మరియు లోక మర్యాద యొక్క బరువు క్రిందికి తీసుకువచ్చేస్తుంది. ఏ లోకాన్ని అయితే వదిలేసారో ఆ లోకం యొక్క మర్యాదలను ఉంచుకుంటున్నారు మరియు సంగమయుగం లేదా సంగమయుగీ లోకం వారిగా అయ్యారు మరి ఈ లోకం యొక్క మర్యాదను మర్చిపోతున్నారు. ఏ లోకం అయితే భస్మం కానున్నదో ఆ లోకం యొక్క మర్యాదలను సదా స్మృతిలో ఉంచు కుంటున్నారు మరియు అవినాశి లోకం యొక్క మరియు ఏ లోకం ద్వారా భవిష్యలోకం

Created by Universal Document Converter

తయారవుతుందో ఆ లోకం యొక్క స్మృతి ఇప్పిస్తున్నా కూడా అప్పుడప్పుడు స్మృతి స్వరూపంగా అవుతున్నారు. గృహస్థ వ్యవహారం మరియు ఈశ్వరీయ వ్యవహారం రెండింటిలో సమానత ఉంచుకోవాలి అంటే సదా రెండింటిలో తేలికగా మరియు సఫలులు అవ్వటం.

గృహస్థ వ్యవహారం కాదు, నిమిత్త వ్యవహారం వాస్తవానికి గృహస్థ వ్యవహారం అనే మాటను మార్చేయండి. గృహస్థం అని అంటూ గృహస్థీగా అయిపోతున్నారు. అందువలనే గృహస్థీలు కాదు, నిమిత్తులు. గృహస్థ వ్యవహారం కాదు, నిమిత్త వ్యవహారం.గృహస్థీగా అయ్యి ఏమి చేస్తున్నారు? గృహస్థీల ఆట ఏది? గృహస్థీగా అవ్వటం ద్వారా సాకులు చెప్పే ఆట ఆడుతున్నారు. ఇలా మరియు అలా అనే భాష చాలా మాట్లాడుతున్నారు. ఇలా కదా, అలా కదా అంటూ విషయాన్ని పెంచుతున్నారు. ఇది అయితే మీకు తెలుసు కదా, చేయాల్సే ఉంటుంది కదా, ఇది అంతే, అలానే ఉంటుంది..... ఇలా ఈ పాఠాన్ని బాబాకి కూడా చదివిస్తున్నారు. నిమిత్తంగా అయిపోతే సాకులు చెప్పే ఆట సమాప్తి అయ్యి ఎగిరేకళ యొక్క ఆట ప్రారంభమవుతుంది. ఈరోజు నుండి మిమ్మల్ని మీరు గృహస్థ వ్యవహారులుగా భావించకూడదు. నిమిత్త వ్యవహారం. బాధ్యులు వేరేవారు, మీరు నిమిత్తులు. ఇలా సంకల్పంలో పరివర్తన తీసుకువస్తే మాట మరియు కర్మలో పరివర్తన అయిపోతారు. ఈ గ్రూప్ ఒకొక్కరు చాలా అద్భుతం చేస్తారు. కర్మయోగులు సహజయోగులు ప్రతీ ఒక్కరు ఉదాహరణగా అయ్యి అనేకాత్మలు శ్రేష్ఠ వ్యాపారం చేసేటందుకు నిమిత్తం అవుతారు. హద్దులోని గురువు యొక్క పీఠాధిపతి శిష్యుడు తన గురువు యొక్క పేరుని ప్రసిద్ధం చేస్తాడు మరియు ఇక్కడ సద్గురువు యొక్క ఇంతమంది సింహాసనాధికారి పిల్లలు ఒక్కొక్కరు ఎంత శ్రేష్ఠకార్యం చేస్తారు!

బాప్‌దాదా పిల్లలందరినీ ఇలా సేవాధారులుగా మరియు విశ్వంలో పేరుని ప్రసిద్ధం చేసే విశ్వకళ్యాణకారి పిల్లలుగా భావిస్తున్నారు. ఎప్పుడైతే ఇలా ఒక్కొక్క దీపం దీపమాలను తయారుచేస్తే ఒక్కొక్క దీపం విశ్వంలో దీపావళి చేస్తారు. అర్థమైందా!

ఈ గ్రూప్ ఏమి చేయాలి! వెరైటీ గ్రూప్ కనుక వెరైటీ వర్గాల ఆత్మలకు సేవాధారి అయ్యి సర్వులకు సద్గతి లేదా శ్రేష్ఠజీవితాన్ని తయారుచేసే ఆధారమూర్తులు అవ్వాలి. ఎలా అయితే మీరు డబల్ విదేశీయులో అలాగే డబల్ నాలెడ్జ్‌ఫుల్, డబల్ సర్వీస్‌బుల్. ఇలా ఫలితం కూడా డబల్‌గా రావాలి.

**ఇలా సదా సర్వ బంధనముక్తులకు, సదా జీవన్ముక్తులకు, విశ్వం యొక్క షోకేస్‌లో విశేషమైన షో పీస్‌లకు, విశ్వపరివర్తన చేసే ఆధారమూర్తులకు, సదా శ్రీమతం ఆధారంగా స్వ ఉద్ధరణ మరియు విశ్వ ఉద్ధరణ చేసేవారికి, సదా విశ్వ సేవాధారులకు, బేహద్ సేవాధారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సర్వశక్తివంతుని రాజ(యోగి) సభ మరియు లోక(ప్రియ)సభ.......16-1-80

ఈరోజు కల్పమంతటిలో సర్వశ్రేష్ఠ బ్రాహ్మణుల యొక్క సభ లేదా రాజయోగిసభను చూస్తున్నారు. ఒకవైపు ఈనాటి అల్పకాలిక రాజ్యం యొక్క రాజ్యసభ మరియు లోక్‌సభ. రెండవవైపు సర్వశక్తివంతుని ద్వారా తయారైన రాజయోగి సభ, లోకప్రియ (లోకానికి ఇష్టమైన) సభ. రెండు సభలు తమతమ కార్యం చేస్తున్నాయి. హద్దు యొక్క లోక్‌సభ హద్దులోని లా అండ్ ఆర్డర్ తయారుచేస్తుంది మరియు లోకప్రియ బ్రాహ్మణసభ అవినాశి లా అండ్ ఆర్డర్ తయారుచేస్తుంది. ఎలా అయితే ఆ లోక్‌సభ మరియు రాజ్యసభలో అధికారులు తమతమ అల్పబుద్ధి ద్వారా అల్పకాలికమైన రకరకాల ఆలోచనలను తెలియచేస్తారో అదేవిధంగా బ్రాహ్మణుల రాజ్యసభ లేదా రాజయోగి సభ విశ్వకళ్యాణానికి రకరకాల ఆలోచనలను తెలియచేస్తుంది.అది స్వార్థం కోసం మరియు ఇది విశ్వకళ్యాణం కోసం. అందువలనే లోకానికి ఇష్టమైన వారిగా అవుతారు. స్వార్థం ఉంటే మనస్సుకి ఇష్టమైన వారిగా అవుతారు మరియు విశ్వకళ్యాణం యొక్క ఆలోచన ఉంటే లోకానికి ఇష్టమైనవారిగా, ప్రభువుకి ఇష్టమైనవారిగా అవుతారు. ఏ సంకల్పం లేదా ఆలోచన చేస్తున్నా మొదట ఇది పరిశీలన చేసుకోండి - ఈ సంకల్పం లేదా ఆలోచన బాబాకి అంటే ప్రభువుకి ఇష్టమైనదేనా? అని. ఎవరితో చాలా స్నేహం ఉంటుందో వారికి ఇష్టమైనదే మనకి ఇష్టం అవుతుంది. అలాగే బాబాకి ఇష్టమైనదే మీకు ఇష్టం మరియు బాబాకి ఇష్టమైనది లోకానికి స్వతహాగానే ఇష్టం అవుతుంది. ఎందుకంటే మొత్తం విశ్వానికి లేదా లోకానికి తెలిసినా, తెలియకపోయినా, చూసినా, చూడకపోయినా అందరికీ ఇష్టమైనవారు ఎవరు? ధర్మపితలకు తమ ధర్మాత్మలు ఇష్టం కానీ ధర్మాత్మలకు కూడా ప్రియమైవారు పరమపిత ఒక్కరే. అందువలనే అందరి నోటి నుండి సమయానుసారం రకరకాల భాషలలో ఒకే బాబా యొక్క పిలుపు వినిపిస్తుంది. బాబా లోకానికి ఇష్టమైనవారు కనుక బాబాకి ఎవరైతే ఇష్టం అవుతారో వారు స్వతహాగానే లొకానికి ఇష్టంగా అవుతారు. బాబాకి ఇష్టమైనవారు స్వతహాగానే లోకానికి ఇష్టమైనవారిగా అవుతారు. మిమ్మల్ని మీరు అడగండి - నాకు లోకప్రియ సభ యొక్క టికెట్ లభించిందా? అని. బాబా ఎన్నుకున్నారు, బాబా వారిగా అయ్యారు బాబా అయితే స్వీకరించారు అయినప్పటికీ బాబా ప్రతి రోజు నెంబర్‌వారీ అని అంటారు.ఎక్కడ అష్టరత్నాల మాల యొక్క మొదటి నెంబర్ మరియు ఎక్కడ 16 వేల మాల యొక్క చివరి నెంబర్. పిల్లలుగా అయితే ఇద్దరు అయ్యారు కానీ ఎంత తేడా వచ్చింది! ఇంత తేడా ఎందుకు వచ్చింది? దానికి ముఖ్య కారణం ఏమిటి?

ఒకే తండ్రి యొక్క పిల్లల అయినప్పటికీ ఇంత తేడా ఎందుకు? ఒకరు- విశ్వకళ్యాణకార్యం చేసేవారు మరియు రెండవారు- కార్యం చేసేవారి మహిమ మరియు కార్యం యొక్క మహిమ చేసేవారు. మొదటి వారు మహిమాయోగ్యంగా అయ్యేవారు. 1. చేయటం మరియు 2. చేయాలి, అవ్వాలి, తయారవ్వాలి అంటారు. అందువలనే ఒకే తండ్రికి పిల్లల అయినప్పటికీ ఎంత తేడా ఉంటుంది. కావాలి అనేదానిని, ఉంది అనే దానిలోకి మార్చుకోండి. ఎవరైతే సదా ఉంది ఉంది అని అంటారో వారు హా హా కారాలు నుండి విముక్తులవుతారు. కావాలి కావాలి అనేవారు ఒకొక్కసారి ఉల్లాసంలో నాట్యం చేస్తారు అప్పుడప్పుడు విఘ్నాలలో హా హా అని అంటూ ఉంటారు. వారు లోకప్రియ సభలో సభ్యులు కాదు. ఎలా అయితే అక్కడ కూడా పార్టీలో సభ్యులు చాలామంది ఉంటారు కానీ సభలో సభ్యులు కొద్దిమందే ఉంటారు. అలాగే ఇక్కడ కూడా వీరు

Created by Universal Document Converter

బ్రాహ్మణపరివారం యొక్క సభ్యునిగా తప్పకుండా ఉంటారు కానీ లోకప్రియ సభ యొక్క సభ్యునిగా అంటే లా అండ్ ఆర్డర్ యొక్క రాజ్యాధికారం తీసుకునే అధికారి ఆత్మల జాబితాలోకి రారు. వారు రాజ్యసింహాసనానికి అధికారులు మరియు వీరు రాజ్యంలోకి వచ్చే అధికారులు. 16 వేల మాలలో రావడానికి, రాజ్యంలోకి రావడానికి అధికారులు కానీ రాజ్యసింహాసనాధికారులు కాదు. కనుక లోకప్రియ సభ యొక్క టికెట్ బుక్ చేసుకుంటే రాజ్యసింహాసనం స్వతహాగానే లభిస్తుంది.

ఈరోజు బాప్‌దాదా తన మహాన్ తీర్ధస్థానాలన్నీ తిరిగారు. ఇప్పటి సేవాకేంద్రాలే భక్తిమార్గంలో తీర్ధస్థానాల రూపంలో పూజింపబడుతున్నాయి. అన్ని తీర్ధస్థానాలకు విహరిస్తూ గంగ, యమున, సరస్వతి, గోదావరి అందరినీ చూసారు. జ్ఞాననదులన్నీ తమతమ సేవలలో నిమగ్నమై ఉన్నారు. అక్కడక్కడ చాలా కొద్దిమంది వారసులను చూసారు మరియు అక్కడక్కడ కొద్దిమంది కాబోయే వారసులను కూడా చూశారు. అక్కడక్కడ ఉన్నతకుటుంబానికి అతి సమీపంగా ఉండి రాజ్యవ్యవహారాలను నడిపించేవారిని చూసారు. వారు రాజఆజ్ఞలు ఇచ్చేవారు, వీరు రాజ్య వ్యవహారాలను నడిపించేవారు. ఇలాంటి వారు ఎక్కువమందిని చూశారు. ఈరోజు బాప్‌దాదా నలువైపుల పిల్లలను వేరువేరుగా పరిశీలిస్తున్నారు మరియు ఫలితం చూస్తున్నారు. చివరికి ఫలితం అయితే ప్రకటించబడుతుంది. కనుక ఈరోజు అందరి పేపర్స్ పరిశీలిస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా విశేషంగా ప్రతి బిడ్డ యొక్క పవిత్రతా సబ్జెక్ట్ యొక్క పేపర్ పరిశీలిస్తున్నారు అందువలనే విశేషంగా చక్రం తిరగడానికి వెళ్ళారు ప్రతి బ్రాహ్మణ బిడ్డ యొక్క పవిత్రతా ప్రకాశం ఎంత వరకు విస్తరించబడుతుందని అంటే సేవాస్థానంలో ప్రతి ఆత్మ యొక్క పవిత్రతా తరంగాలు ఎంత వరకు వ్యాపిస్తున్నాయని. పవిత్రతాశాతం చిన్న బల్బ్ వలె ఉందా లేదా పెద్ద బల్బ్ వలె ఉందా లేదా సర్చ్‌లైట్ వలె ఉందా లేదా లైట్‌హౌస్ వలె ఉందా? పవిత్రతా శక్తి ఎంత వరకు వాయుమండలాన్ని పరివర్తన చేస్తుందని. ఈ ఫలితం చూడడానికి బాబా తీర్ధస్థానాలన్నీ విహరించారు. తీర్ధస్థానం యొక్క గొప్పతనం నిమిత్తంగా సేవాధారి అయిన సత్యతీర్ధంపై ఆధారపడి ఉంటుంది. నిమిత్త సేవాధారికి ఎంత ప్రభావం ఉంటుందో అంత నలువైపుల తరంగాలు మరియు వాయుమండలం ఉంటాయి. ఈరోజు బాప్‌దాదా యొక్క దినచర్య ఏమిటంటే పవిత్రత యొక్క పేపర్‌ని పరిశీలించడం. ప్రతి స్థానం యొక్క ఫలితం చూసారు. ఆది నుండి అంతిమం వరకు పవిత్రత ఎంత ఉంది; సంకల్పం నుండి స్వప్నం వరకు అంతా పరిశీలించారు. బాప్‌దాదా తన సహయోగులను ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రత్యక్షం చేస్తారు. న్యాయసభ అనే మహిమ కూడా ఉంది. అంతిమంలో సహయోగుల న్యాయసభ ఉంటుంది. ఇప్పుడైతే గారాభమైన మరియు సహయోగి పిల్లల రూపంలో ప్రత్యక్షం చేస్తున్నారు. ఎందుకు ప్రత్యక్షం చేస్తున్నారు? బాప్‌దాదా కూడా చిన్న,చిన్న సభలు పెడతారు కదా! ఎలా అయితే మీరు అప్పుడప్పుడు జోన్‌హెడ్స్ యొక్క మీటింగ్ పెడతారు, అప్పుడప్పుడు సేవాధారుల మీటింగ్స్ పెడతారు, అప్పుడప్పుడు సేవాధారి ఆత్మల మీటింగ్ పెడతారు కదా అలాగే బాప్‌దాదా కూడా అక్కడికి గ్రూప్‌లను పిలుస్తారు.

ప్రతీ గ్రూపు వారికి వేర్వేరుగా భోజనాలు పెట్టేవారు. ఇప్పుడు భాగవతానికి వచ్చేశారు. భాగవతం చాలా పెద్దది. భక్తిలో కూడా గీత కంటే భాగవతాన్ని పెద్దదిగా తయారుచేసారు. గీతాజ్ఞానం వినడానికి అందరు ఆసక్తి చూపించకపోవచ్చు కానీ భాగవతం అందరు వింటారు.ఎలా అయితే సాకారంలో పిల్లలతో అలాగే ఇప్పుడు కూడా వతనంలో పిల్లలను ప్రత్యక్షం చేస్తూ ఉంటారు. పేపర్లను కూడా పిల్లలచేతనే పరిశీలన చేయిస్తారు ఎందుకంటే బాబా సదా పిల్లలను పిల్లలు మరియు యజమానులు అనే రూపంలో చూస్తారు. అందువలనే నిమిత్తంగా అయిన

Created by Universal Document Converter

పిల్లలను ప్రతి కార్యంలో పెద్ద అన్నయ్య సంబంధంతో చూస్తారు. సోదరుల కలయిక ఎలా ఉంటుంది! సోదరుడు సోదరుని చేత పరిశీలన చేయించుకుంటారు కదా! అందువలన బాప్‌దాదా ఎప్పుడూ కూడా ఒంటరిగా ఉండరు, సదా పిల్లల వెంటే ఉంటారు. ఒంటరిగా ఎక్కడా కూడా ఉండలేరు. అందువలనే స్మృతిచిహ్నంలో కూడా అర్ధనారీశ్వరునిగా చూపిస్తారు. దిల్వాడా మందిరంలో ఒంటరిగా ఉన్నారా? పిల్లల వెంటే ఉన్నారు కదా! మరియు అంతిమ ఫలితం - విజయీమాల; దీనిలో కూడా ఒంటరిగా లేరు. అప్పుడప్పుడు ఒకరిని, అప్పుడప్పుడు మరొకరిని సదా వెంట పెట్టుకుంటారు. బాబా మీ సంపూర్ణ ఫరిస్తా రూపాన్ని ప్రత్యక్షం చేస్తుంటారు. ఆ ప్రేరణ మీకు కూడా వస్తుంది. రోజూ వస్తుందా లేదా అప్పుడప్పుడు వస్తుందా? మీరు సూక్ష్మవతనాన్ని ఇక్కడికి తీసుకువస్తారు కానీ బాబా మిమ్మల్ని సూక్ష్మవతనానికి తీసుకువస్తున్నారు. ఒకసారి బాబా మీ దగ్గరికి వచ్చేస్తారు, మరోసారి మిమ్మల్ని తన దగ్గరికి పిలుస్తారు. రోజంతా ఇదే వ్యాపారం చేస్తారు. ఒక్కోసారి ఆట ఆడుతారు మరియు ఆడిస్తారు. అప్పుడప్పుడు తన వెంట సేవకి తీసుకువెళ్తారు. ఒకొక్కసారి సాక్షాత్కారం చేయించడానికి తన వెంట తీసుకువెళ్తారు మరియు అప్పుడప్పుడు సాక్షాత్కారం చేయించడానికి పంపిస్తారు ఎందుకంటే కొంతమంది భక్తులు ఎంత మొండిగా ఉంటారంటే తమ ఇష్టదేవత సాక్షాత్కారం అయితేనే కానీ సంతుష్టమవ్వరు. స్వయంగా బాబాయే వారి ముందు ప్రత్యక్షమైనా కానీ వారు తమ ఇష్టదేవతనే ఇష్టపడతారు అందువలన రకరకాల ఇష్ట దేవీదేవతలను భక్తుల వద్దకు పంపాల్సి ఉంటుంది. మరి ఇంకా ఏమి చేస్తారు? అప్పుడప్పుడు విశేష స్నేహి మరియు సహయోగి పిల్లలకు విశేషంగా చెవిలో శక్తి యొక్క మంత్రం కూడా ఇస్తారు. ఎందుకు ఇస్తారు? ఎందుకంటే కొన్నికొన్ని కార్యాలు ఎలా వస్తాయంటే వాటిలో విశేషాత్మలు, సహయోగి పిల్లలు నిమిత్తంగా అయిన కారణంగా ధైర్యం, ఉల్లాసం మరియు తమకు లభించిన శక్తులతో కార్యం చేయడానికి వస్తారు అయినప్పటికీ అక్కడక్కడ ఎలా అయితే రాకెట్ చాలా పైకి వెళ్ళాలంటే ఎగ్స్ట్రా ఫోర్స్ ఇవ్వటం ద్వారా పైకి వెళ్ళిపోతుంది, మరలా నిరాధారం అయిపోతుంది అలాగే అక్కడక్కడ కొన్ని కార్యాలు ఎలా వస్తాయంటే అక్కడ కేవలం ఒక సెకను యొక్క సైగ అవసరం అవుతుంది. అదే ప్రేరణ ఇవ్వటం అంటే చెవిలో శక్తి యొక్క మంత్రం ఇవ్వటం. వర్గీకరణ చేశారు కనుక బాబా కూడా వతనంలో ఏమేమి జరుగుతాయో వతనం యొక్క వర్గీకరణ కార్యం గురించి చెప్పారు. ఇది ఎందువలన చెప్పానంటే ఇప్పుడు కూడా అంటే 18వరకు (జనవరి 18 మిలనం) మీ యొక్క అదనపు పేపర్ కోసం తయారవ్వవచ్చు. అప్పుడప్పుడు రెండవసారి కూడా పరీక్ష పెడతారు కదా! పవిత్రత యొక్క పేపర్‌లో ఇప్పుడు కూడా అదనపు మార్కులు జమ చేసుకోవచ్చు. ఎందుకంటే ముఖ్య ఆధారం లేదా సత్యజ్ఞానం యొక్క పరిశీలన పవిత్రతయే. పవిత్రత ఆధారంగానే సహజజ్ఞానం, సహజయోగం, మరియు సహజ ధారణ లేదా సేవ చేయగలరు. నాలుగు సబ్జెక్టులకు పునాది - పవిత్రత. అందువలనే మొదట ఈ పేపర్ పరిశీలిస్తున్నారు.

ఇలా ప్రతి సంకల్పంలో ప్రభుకి ఇష్టమైనవారిగా మరియు లోకానికి ఇష్టమైనవారిగా, ప్రతి కార్యంలో అధికారి అయ్యి కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయించేవారికి అంటే రాజ్యసభ యొక్క అధికారులకు, సదా బాబాతో పాటు మనస్సు మరియు కర్మలో విశ్వ సేవ యొక్క సహయోగులకు, సదా సంకల్పం ద్వారా వాయుమండలాన్ని శ్రేష్ఠంగా తయారుచేసుకునేవారికి, మీ యొక్క మహా వరదానివృత్తి ద్వారా తరంగాలను వ్యాపింపచేసేవారికి, ఇలా సమీప మరియు సహయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# స్మృతిదినోత్సవం సంధర్భంగా పిల్లలకు బాప్‌దాదా ఇచ్చిన శిక్షణలు.......18-1-80

ఈరోజు స్మృతిదినోత్సవం యొక్క స్మృతి స్వరూప అంటే సమర్ధ స్వరూప పిల్లలను చూసి బాప్‌దాదా కూడా "సదా సమర్ధభవ" అనే వరదానాన్ని ఇస్తున్నారు.ఎలా అయితే ఈ స్మృతిదినోత్సవమున స్వతహా స్మృతి స్వరూపులుగా ఉన్నారో, ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే స్మృతిలో ఉన్నారో అదేవిధంగా సహజ యోగి, నిరంతర యోగయుక్తులుగా, జీవన్ముక్తులుగా, ఫరిస్తా స్వరూపంగా సదా ఉండండి.ఈరోజు పిల్లలందరి చార్ట్‌లో బాబా సమానంగా అవ్యక్త వతనవాసీగా,స్నేహంలో లవలీనస్థితి ఉందో అదేవిధంగా బాబా సమానంగా సదా అతీతంగా మరియు ప్రియంగా అవ్వండి. ఈ సమర్ధ దినోత్సవమున నలువైపుల ఉన్న పిల్లలందరి బాబాని ప్రత్యక్షం చేయాలనే ధృడసంకల్పం బాబా దగ్గరికి చేరుకుంటుంది. పిల్లలందరు ఒకే ఉత్సాహ,ఉల్లాసం యొక్క సంకల్పంతో దేశ, విదేశాలలో కొంతమంది మనస్సుతో, కొంతమంది తనువుతో సేవా వేదికపై ఉపస్థితులై ఉన్నారు. ఇక్కడ ఉన్నప్పటికీ బాప్‌దాదా ఎదురుగా పిల్లలందరి సేవ యొక్క ఉత్సాహ,ఉల్లాసాలతో నిండిన ముఖం ఉంది. బాప్‌దాదాకి విశ్వంమంతా తిరిగిరావడానికి ఎంత సమయం పడుతుంది? మీరు విజ్ఞానసాధనాలైన టి.వి లేదా రేడియో ద్వారా స్విచ్ ఆన్ చేసి ఎంత సమయంలో వింటున్నారో లేదా చూస్తున్నారో అంత సమయంలో బాప్‌దాదా ఈ విశ్వం అంతా చక్రం తిరిగి వచ్చేస్తారు. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి స్థానంలోని పిల్లలు ఏమేమి చేస్తున్నారో! ఈరోజు అందరి మనస్సులో సేవ యొక్క ఒకే పట్టుదల ఉంది. ప్రతి ఒక్కరి బుద్ధిలో ప్రత్యక్షతా జెండా ఎగురుతూ ఉంది, విశ్వంలో ఈ జెండా ఎగరవేయాలని. ప్రతి ఒక్కరి హృదయంలో బాప్‌దాదా నివసించి ఉన్నారు మరియు ప్రత్యక్షంలో అందరు ఇదే పురుషార్ధం చేస్తూ ఉన్నారు. మా హృదయంలో బాబా ఉన్నారు అని హృదయాన్ని చీల్చి ఎలా చూపించాలా అని. ఈ సమయం యొక్క మీ అందరి స్మృతిచిహ్నా రూపంగా సేవాధారి హనుమంతుడిని ఉదాహరణ మహిమ చేయబడింది. కొంతమంది సంకల్పమనే బాణం వేస్తున్నారు, ఆ శ్రేష్టసంకల్పం యొక్క వాయుమండలం ద్వారా బాబాని ప్రత్యక్షం చేయాలని. కొంతమంది తమ నోటి యొక్క స్నేహి మరియు శక్తిశాలి మాట ద్వారా బాబాని ప్రత్యక్షం చేయటంలో నిమగ్నమై ఉన్నారు. ఇలా స్మృతి మరియు సేవ యొక్క సమానత యొక్క దృశ్యాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. ఈరోజు స్నేహం కూడా సంపూర్ణ రూపంలో ప్రత్యక్షంగా ఉంది మరియు సేవార్ధం శక్తిస్వరూపం కూడా ఈరోజు ప్రత్యక్షంగా ఉంది. ఈరోజు వలె సదా స్మృతి మరియు సేవ యొక్క సమానతలో ఉండాలి.

ఈ 80వ సంవత్సరం విశేషంగా ప్రతి ఆత్మకు యోగ్యతానుసారంగా వారసత్వం ఇచ్చే సంవత్సరం. తపించే ఆత్మలందరు యోగ్యతననుసరించి తృప్తి ఆత్మగా అయ్యే సంవత్సరం.విశేషంగా ఈ సంవత్సరంలో స్మృతి మరియు సేవ యొక్క సమానత ఉంచుకోవాలి మరియు సదా దయాసాగరులుగా ఉండాలి. దాంతోపాటు సర్వాత్మలకు ఆశీర్వాదాలు ఇస్తూ ఉండాలి. ఈ సంవత్సరం సంఘటిత రూపం యొక్క సూక్తి - స్వయం పట్ల మరియు సర్వుల పట్ల సదా విఘ్నవినాశకులుగా అవ్వాలి. దీనికి సహజసాధనం - ప్రశ్నార్ధకానికి సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేయాలి మరియు బిందువు పెట్టడం ద్వారా సర్వశక్తుల పూర్తి స్టాక్‌ని జమ చేసుకోవాలి.

Created by Universal Document Converter

ఈ సంవత్సరం విశేషంగా సర్వ విఘ్నముక్తులై మెరిసే ఫరిస్తా దుస్తులు ధరించాలి. మట్టితో ఉన్న దుస్తులు వేసుకోకూడదు, సదా సర్వ గుణాలనే నగలతో అలంకరించబడి ఉండాలి. విశేషంగా అష్టశక్తులనే శస్త్రాలతో సదా అష్టశక్తి శస్త్రధారి సంపన్నమూర్తి అయ్యి ఉండాలి. సదా కమలపుష్ప ఆసనంపై మీ శ్రేష్టజీవితమనే పాదం పెట్టాలి. ఇంకేమి చేస్తారు?

**సువాసన కలిగిన వారిగా అవ్వండి, సువాసనను వ్యాపింపచేయండి.**

ప్రతిరోజు అమృతవేళ విశ్వ వరదాని స్వరూపంతో విశ్వకళ్యాణకారి బాబాతో కంబైండ్ రూపమై అంటే విశ్వ వరదాని శక్తి మరియు విశ్వకళ్యాణకారి శివుడు. ఇలా శివుడు మరియు శక్తి ఇద్దరి కంబైండ్ రూపంతో మనసా సంకల్పం లేదా వృత్తి ద్వారా తరంగాల యొక్క సువాసనను వ్యాపింపచేయాలి. ఎలా అయితే ఈరోజుల్లో స్థూల సువాసనా సాధనాల ద్వారా రకరకాల సువాసనలను వ్యాపింపచేస్తారు. గులాబీ వాసన, గంధం వాసన అలాగే మీ ద్వారా సుఖం, శాంతి, శక్తి, ప్రేమ, ఆనందమనే రకరకాల సువాసనలు వ్యాపించాలి. రోజూ అమృతవేళ రకరకాల శ్రేష్ట తరంగాలు ఫౌంటేన్ వలె ఆత్మలపై పన్నీరు చల్లాలి. కేవలం సంకల్పమనే స్వతహా స్విచ్ వేయాలి అంతే. ఇదైతే వస్తుంది కదా! ఎందుకంటే ఈరోజు విశ్వంలో అశుద్ధవృత్తి అనే చెడువాసన చాలా ఉంది. వారిని సువాసనాభరితంగా తయారుచేయండి. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్ధమైందా?

ఈ సంవత్సరం ఈనాటి ప్రభుత్వ ఎన్నికలు జరిగాయి మరి పాండవులు అయిన మీరు ఏమి చేస్తారు! ఈ సంవత్సరంలో పాత మరియు క్రొత్త సేవా సాధనాలు అంటే తనువు, మనస్సు, ధనం మొదలైనవి ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ ఉపయోగించి సర్వాత్మలలో ఏ ఆత్మలు ముక్తి యొక్క వారసత్వానికి యోగ్యులో, ఏ ఆత్మలు జీవన్ముక్తి యొక్క వారసత్వానికి యోగ్యులో ఎంపిక చేయండి. ఎవరు దేనికి యోగ్యులో వారికి ఆవిధంగానే సందేశం ఇచ్చి నిర్ణయం చేయండి. ఇప్పుడు సేవా ఫైల్‌ని పూర్తి చేయండి. ఎలా అయితే ఫైల్ యొక్క ప్రతి కాగితంలో ఆఫీసర్ తన సంతకం చేసి దాన్ని పూర్తి చేసి పంపిస్తారో అదేవిధంగా సేవాధారులైన మీరందరు ప్రతి ఆత్మపై ముక్తి, జీవన్ముక్తి అనే సంతకం చేయండి. ఫైనల్ స్టాంప్ వేయండి. అప్పుడు ఫైల్ సంపూర్ణం అయిపోతుంది. ఈ సంవత్సరంలో ఏమి చేయాలో అర్ధమైందా? ఎంపిక కార్యాన్ని తీవ్రం చేయండి. ఎంతమంది ఫైల్ తయారుచేస్తారో చూస్తాను. మొదట విదేశీయులు తయారుచేస్తారా లేదా దేశీయులా? ఎవరు ఏ ధర్మంలోకి వెళ్ళాలో ఆ స్టాంప్ (ముద్ర) వేయండి.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సర్వ స్నేహి మరియు సేవాధారి పిల్లలకు ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఈరోజు తనువుతో అనేక స్థానాలలో ఉన్నారు కానీ మనస్సుతో బాబాని ప్రత్యక్షం చేయాలనే పట్టుదల ఉన్న కారణంగా మన్మనాభవగా బాబా వైపే ఉన్నారు.

**ఇలా సదా స్నేహం మరియు సేవలో అవినాశిగా ఉండేవారికి, సదా బాబా యొక్క సేవలో తత్పరులై ఉండేవారికి, ప్రత్యక్షతా జెండా ఎగురవేసేవారికి, సదా విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

## బాబాని ప్రత్యక్షం చేసే విధి......21-1-80

ఈరోజు బాప్‌దాదా పరమాత్మ జ్ఞానం యొక్క ప్రత్యక్ష స్వరూపులు అంటే ప్రత్యక్షంగా రెండు రూపాలు గల పిల్లలను చూస్తున్నారు. 1.మాయా ప్రూఫ్ 2. శ్రేష్ఠజీవితం యొక్క లేదా బ్రాహ్మణజీవితం యొక్క, ఉన్నతోన్నతమైన మీ అలౌకిక జీవితం యొక్క ప్రూఫ్ (రుజువు), ఈశ్వరీయ జీవితం యొక్క ప్రూఫ్. శ్రేష్ఠ జ్ఞానానికి ప్రూఫ్ - శ్రేష్ఠ జీవితం. ఇలా డబల్ ప్రూఫ్ పిల్లలను చూస్తున్నారు.సదా మిమ్మల్ని మీరు పరమాత్మ జ్ఞానం యొక్క ప్రత్యక్షప్రమాణంగా లేదా ప్రూఫ్‌గా భావించడం ద్వారా సదా మాయా ప్రూఫ్‌గా ఉంటారు. ఒకవేళ ప్రత్యక్ష రుజువులో ఏదైనా బలహీనత ఉంటే పరమాత్మ జ్ఞానం అని ఏదైతే శపథం చేస్తున్నారో దానిని అంగీకరించరు ఎందుకంటే ఈనాటి విజ్ఞానయుగంలో ప్రతి విషయాన్ని ప్రత్యక్ష రుజువు ఉంటేనే అంగీకరిస్తున్నారు. వినటం మరియు వినిపించడం ద్వారా నమ్మటం లేదు. పరమాత్మ జ్ఞానాన్ని కూడా నమ్మటానికి ప్రత్యక్ష రుజువు చూడాలనుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష రుజువు - మీ జీవితమే. మీ జీవితంలో ఇదే విశేషత చూపించండి, ఇప్పటి వరకు ఏ ఆత్మ జ్ఞానులు, మహానాత్ములు చేయలేనిది, తయారవ్వనిదై ఉండాలి. ఇలా అసంభవం అనేది సంభవం చేసే విషయాలే పరమాత్మ జ్ఞానానికి ప్రత్యక్ష రుజువు. అన్నింటికంటే పెద్ద అసంభవం నుండి సంభవం అయ్యే విషయమేమిటంటే, ప్రవృత్తిలో ఉంటూ పర వృత్తిలో ఉండటం. ప్రవృత్తిలో ఉంటూ ఈ దేహం మరియు దేహ ప్రపంచం యొక్క సంబంధాలకు అతీతంగా ఉండాలి.పాత వృత్తితో పరగా ఉండటం అంటే అతీతంగా ఉండటం. దీనినే పర వృత్తి అంటారు. ప్రవృత్తిలో కాదు, పర వృత్తిలో ఉండాలి. చూసేది దేహాన్నే కానీ వృత్తిలో ఆత్మ రూపం ఉండాలి. లౌకిక సంబంధీకులతో సంప్రదింపుల్లోకి వస్తూ కూడా సోదర సంబంధంలో ఉండాలి. ఈ పాత శరీరం యొక్క కళ్ళతో పాతప్రపంచంలోని వస్తువులను చూస్తూ కూడా చూడకూడదు. ఇలా ప్రవృత్తిలో ఉండేవారు అంటే సంపూర్ణ పవిత్ర జీవితంలో నడిచేవారు - దీనినే పరమాత్మ జ్ఞానానికి రుజువు అని అంటారు.ఏదైతే మహానాత్ములు కూడా అసంభవం అని భావిస్తారో దానిని పరమాత్మ జ్ఞానీలు అతి సహజ విషయంగా అనుభవం చేసుకుంటారు.వారు అసంభవం అంటారు, మీరు సహజం అంటున్నారు. కేవలం చెప్పడమే కాదు కానీ ప్రపంచం ముందు తయారయ్యి చూపిస్తున్నారు. ఇప్పటి వరకు భక్తిమాలలో మొదటి మరియు రెండవ పూస కూడా పరమాత్మ మిలనాన్ని చాలా కష్టంగా మరియు చాలా జన్మల తర్వాత కూడా లభిస్తుందో లేదో ఖచ్చితంగా చెప్పలేం అంటారు. ఒక్క సెకను యొక్క సాక్షాత్కారాన్ని చాలా గొప్ప ప్రాప్తిగా భావిస్తారు. సాక్షాత్తు బాబా మన వారిగా అవ్వటం లేదా తన వారిగా మనల్ని చేసుకోవటమనేది అసంభవం అని అనుకుంటారు.వారు అది పెద్ద కర్జూరపు చెట్టు అని భావించి బలహీనం అయిపోతారు మరియు మీరు పెద్ద ఖర్జూరపు చెట్టుగా భావించడానికి బదులు ఇంట్లో కూర్చునే కల్పకల్పాల మీ అధికారాన్ని అనుభవం చేసుకుంటున్నారు. వారు బాబా కలయికను కష్టంగా భావిస్తారు మరియు మీరు కలుసుకోవటం మీ అధికారంగా భావిస్తారు. అధికారి జీవితం అంటే బాబా యొక్క సర్వ ఖజానాలతో నిండైన జీవితం. ఈ ప్రత్యక్ష అనుభవీ జీవితం కూడా విశేషంగా పరమాత్మ జ్ఞానానికి రుజువు అంటే ప్రూఫ్.పరమాత్మ అనటం అంటే తండ్రి అనటం. తండ్రి సంబంధానికి రుజువు - వారసత్వం. ఆత్మ జ్ఞానులు లేదా మహానాత్ములతో ఉండే సంబంధం సోదరుల సంబంధం. వారు తండ్రి కాదు, అందువలన వారసత్వం కూడా రాదు. ఆత్మ జ్ఞానులు,

Created by Universal Document Converter

మహానాత్మలు సోదరులు అవుతారు, పరమాత్మ లేదా తండ్రి అవ్వరు. అందువలనే అవినాశి వారసత్వం కావాలనుకున్నా కానీ దాని అనుభవం పొందలేరు. పరమాత్మ జ్ఞానానికి సహజ రుజువు జీవితంలో వారసత్వం యొక్క ప్రాప్తి. ఈ అవినాశి జ్ఞానం, ప్రాప్తికి రుజువు జీవితంలో వారసత్వం లభించటం. ఈ అవినాశి జ్ఞానం, ప్రాప్తి యొక్క అనుభవీ జీవితం పరమాత్మను ప్రత్యక్షం చేస్తుంది కనుక ఇది విశేష రుజువు అయ్యింది.

కేవలం పురుషార్ధిని అనటం అంటే ప్రాప్తి నుండి వంచితం అవ్వటం

బాబాని ప్రత్యక్షం చేయాలి అని ఈ క్రొత్త సంవత్సరంలో ధృడసంకల్పం తీసుకున్నారా? అందరు సంకల్పం తీసుకున్నారు కదా! మరి ప్రత్యక్షం చేసే సాధనం - డబల్ ప్రూఫ్‌గా అవ్వటం. కనుక పరిశీలన చేసుకోండి, ఈ ప్రత్యక్ష రుజువైన పవిత్రత మరియు ప్రాప్తి రెండూ అవినాశిగా ఉన్నాయా? అల్ప ఆత్మలు అల్పకాలిక ప్రాప్తిని ఇస్తారు కానీ అవినాశి బాబా అవినాశి ప్రాప్తిని ఇస్తారు. పరమాత్మ కలయిక లేదా పరమాత్మ జ్ఞానం యొక్క విశేషతయే అవినాశి. అవినాశి కదా! మేము పురుషార్ధులం అని అంటారు మీరు కానీ పురుషార్ధం మరియు ప్రత్యక్ష ప్రాలబ్ధం ఇదే పరమాత్మ ప్రాప్తి యొక్క విశేషత. సంగమయుగం అంటే పురుషార్ధీ జీవితం, సత్యయుగం అంటే ప్రాలబ్ధ జీవితం అని కాదు. కానీ సంగమయుగం యొక్క విశేషత ఏమిటంటే, ఒక అడుగు వేయండి మరియు వేల అడుగుల ప్రాలబ్ధం పొందండి. మరే యుగంలోను ఒకటికి కోటిరెట్లు లభించే భాగ్యం ఉండదు. ఈ భాగ్య రేఖ స్వయం భాగ్యవిధాత బాబా బ్రహ్మ ద్వారా ఇప్పుడే గీస్తున్నారు. అందువలనే బ్రహ్మను భాగ్యవిధాత అని అంటారు. బ్రహ్మ భాగ్యం పంచిపెట్టేటప్పుడు నిద్రపోయారా ఏమిటి అనే మహిమ కూడా ఉంది కదా. సంగమయుగం యొక్క విశేషత - పురుషార్ధం మరియు ప్రాప్తి వెనువెంట లభించటం. సత్యయుగీ ప్రాలబ్ధం కంటే కూడా విశేషమైన బాబా లభించటం అనే ప్రాలబ్ధం ఇప్పుడే లభిస్తుంది. ఇప్పటి ప్రాలబ్ధమేమిటంటే స్వయంగా పరమాత్మతో సర్వ సంబంధాలు. భవిష్య ప్రాలబ్ధమేమిటంటే దేవాత్మలతో సంబంధం.ఇప్పటి ప్రాప్తి మరియు భవిష్య ప్రాప్తి యొక్క తేడా తెలుసు మరియు చెప్పాను కూడా! కనుక పురుషార్ధీలు కాదు, కానీ శ్రేష్ట ప్రాలబ్ధీలు - ఇలా భావించి ప్రతి అడుగు వేస్తున్నారా? కేవలం పురుషార్ధిని అనుకోవటం అంటే సోమరిగా అయ్యి ప్రాలబ్ధం లేదా ప్రాప్తి నుండి వంచితం అవ్వటం. ప్రాలబ్ధ రూపాన్ని సదా ఎదురుగా ఉంచుకోండి. ప్రాలబ్ధాన్ని చూసి సహజంగా ఎగిరేకళ యొక్క అనుభవాన్ని చేసుకుంటారు. సదా సంగమయుగం యొక్క విశేషతల స్మృతి స్వరూపంగా అయితే విశేషాత్మగా అయిపోతారు.

**పొందవలసినదంతా పొందాను - సదా ఈ పాట పాడుతూ ఉండండి.**

నడుస్తూ, నడుస్తూ కొంతమంది పిల్లలకు మార్గం కష్టంగా అనుభవం అవుతుంది. అప్పుడప్పుడు సహజంగా భావిస్తున్నారు, అప్పుడప్పుడు కష్టంగా భావిస్తున్నారు.అప్పుడప్పుడు సంతోషంలో నాట్యం చేస్తున్నారు,అప్పుడప్పుడు మనస్సుని బలహీనం చేసుకుని కూర్చుండిపోతున్నారు. అప్పుడప్పుడు బాబా యొక్క గుణాలు పాడతారు మరియు అప్పుడప్పుడు ఏమిటి? ఎందుకు?? అనే పాటలు పాడతారు. అప్పుడప్పుడు శుద్ధ సంకల్పాలసర్వ ఖజానాల ప్రాప్తి యొక్క మాలను స్మరణ చేస్తున్నారు మరియు అప్పుడప్పుడు వ్యర్ధ సంకల్పాల తుఫానుకి వశం అయ్యి కష్టం,కష్టం అనే మాలను స్మరిస్తున్నారు.కారణం ఏమిటి? కేవలం పురుషార్ధిగా భావిస్తున్నారు కానీ ప్రాలబ్ధాన్ని మర్చిపోతున్నారు. వదవలసినవి ఎదురుగా పెట్టుకుంటున్నారు మరియు తీసుకోవల్సినవి వెనుక

Created by Universal Document Converter

పెట్టుకుంటున్నారు. ఎప్పుడైతే వదిలేవాటిని వెనుక, తీసుకునేవాటిని ముందు పెట్టుకుంటారో అప్పుడు వదలటానికి ఎప్పుడూ వెనుక ఉండరు, ముందే ఉంటారు. తీసుకునేవాటిని గుర్తు పెట్టుకోవటం అంటే బాబా ఎదురుగా ఉండటం. వదిలినవాటి గుణాలను ఎక్కువగా పాడుతున్నారు. ఇది చేసాము, ఇది కూడా చేయాలి లేదా చేయాల్సిందే... ఇలా వీటి గురించి ఎక్కువ ఆలోచిస్తున్నారు. ఏమి లభిస్తుందో లేదా ఏమి ప్రాలబ్ధం తయారవుతుందో తక్కువగా ఆలోచిస్తున్నారు అందువలనే వ్యర్థం అనే బరువు ఎక్కువ అయిపోతుంది. శుద్ధ సంకల్పాల బరువు తేలిక అయిపోతుంది. బరువు అనేది ఎగిరేకళకు బదులు స్వతహాగానే క్రిందికి తీసుకువచ్చేస్తుంది. అంటే పడిపోయే కళ వైపు వెళ్ళిపోతున్నారు. పొందవలసినదంతా పొందాను అనే పాట పాడటం మర్చిపోతున్నారు. ఈ ఒక పాట మర్చిపోవటం ద్వారా అనేక రకాలైన ఎదురు దెబ్బలు తింటున్నారు. పాట పాడండి అప్పుడు ఎదురుదెబ్బలు, గుటకలు మ్రింగటం అన్నీ సమాప్తి అయిపోతాయి. స్థూల పాట కూడా మిమ్మల్ని మేల్కొల్పుతుంది కదా. ఈ అవినాశి పాట పాడుతూ ఉండండి. ప్రాప్తి యొక్క సంతోషంలో నాట్యం చేస్తూ ఉండండి. అప్పుడు ఎదురుదెబ్బలు మరియు గుటకలు మ్రింగటం సమాప్తి అయిపోతాయి. ఇలా డబల్ ప్రూఫ్‌గా ప్రత్యక్ష రుజువు ద్వారా బాబాని ప్రత్యక్షం చేస్తారు. ఇదే ప్రత్యక్షం చేసే విధి. ప్రత్యక్ష రుజువు సహిత సంచార చైతన్య మ్యూజియం స్వరూపంగా అవ్వండి మరియు సంచార ప్రొజెక్టర్ అయిపోండి. చరిత్ర నిర్మాణ ప్రదర్శిని అవ్వండి. ప్రతీచోట ఇలాంటి ప్రదర్శనిగా మరియు మ్యూజియంగా అయిపోతే తక్కువ ఖర్చుతో ఎక్కువ సేవ జరుగుతుంది. స్వయమే ప్రదర్శిని అవ్వండి మరియు స్వయమే గైడ్ అవ్వండి. ఈరోజుల్లో సంచార గ్రంథాలయాలు, ప్రదర్శనిలు తయారుచేస్తున్నారు కదా! 60వేలమంది బ్రాహ్మణులు 60వేల సంచార ప్రదర్శనిలుగా మ్యూజియంగా తయారుఅయిపోతే ఎంత సమయంలో ప్రత్యక్షత జరిగిపోతుంది! అర్థమైందా. ఈ సంవత్సరం 60 వేల సంచార ప్రదర్శనిలు లేదా ప్రొజెక్టర్‌లు విశ్వం యొక్క నలువైపుల వెళ్ళిపోతే తక్కువ ఖర్చుతో ప్రత్యక్షత జరిగిపోతుంది. ఖర్చుపెట్టాల్సిన పని లేదు కానీ ఖర్చు పెట్టేవారు వచ్చేస్తారు. ఖర్చుకి బదులు బహుమతి లభిస్తుంది.

గుజరాత్ పెద్దది కదా. సంఖ్యలో పెద్దది. ఇప్పుడు సాక్షాత్కారరూపంలో కూడా పెద్దవారిగా అయ్యి చూపించాలి. గుజరాత్ యొక్క భూమి మంచిది. ఎక్కడ భూమి మంచిగా ఉంటుందో అక్కడ శక్తిశాలి బీజం వేయాలి. శక్తిశాలి బీజం అంటే వారస క్వాలిటీ బీజం. ఇలా వారస బీజాన్ని వేసి ఫలం పొందండి. ఫలీభూత భూమి అంటే అన్నింటికంటే శ్రేష్ఠ ఫలాన్ని ఇచ్చేది. క్వాలిటీ అయితే చాలా మంచిగా ఉంది. క్వాలిటీ ఉంది కూడా కానీ మరింత పెంచండి. ఒకొక్క క్వాలిటీ వారు వారసుల గ్రూపు యొక్క ఉదాహరణ చూపించాలి. గుజరాత్‌లో సహజంగా కూడా వస్తారు. ఇప్పుడు విస్తారం ఎక్కువ జరుగుతుంది కనుక వారసులు గుప్తం అయిపోయారు. ఇప్పుడు వారిని ప్రత్యక్షం చేయండి. అర్థమైందా గుజరాత్‌వారు ఏమి చేయాలో! ఇతరులను సంప్రదింపుల్లోకి తీసుకువస్తూ మీరు సంబంధంలోకి రండి అప్పుడు మొదటినెంబర్ అయిపోతారు. ఈ సంవత్సరం యొక్క ప్లాన్ కూడా చెప్పేశాను. ఇప్పుడు విస్తారంలో బిజీ అయిపోయారు. రకరకాల వృక్షాలు వచ్చేస్తే బీజం గుప్తం అయిపోతుంది కదా కానీ అంతిమంలో బీజమే పైకి వస్తుంది. విస్తారంలో బాగా బిజీ అయిపోయారు. ఇప్పుడు మరలా బీజాన్ని మరియు వారసుల క్వాలిటీని తయారుచేయండి. ఆదిలో చేసినది అంతిమంలో చేయండి.

Created by Universal Document Converter

ఈవిధంగా సదా సంతోషంలో నాట్యం చేసేవారికి, ప్రాప్తి యొక్క పాటలు పాడేవారికి, ప్రత్యక్షఫలాన్ని అనుభవం చేసుకునేవారికి, స్వయాన్ని ప్రత్యక్ష రుజువుగా తయారు చేసుకుని బాబాని ప్రత్యక్షం చేసేవారికి, ఇలా డబల్ ప్రూఫ్ శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పవిత్రత యొక్క గొప్పతనం.......23-1-80

బాప్‌దాదా తన యొక్క సర్వ మహానాత్మలను, ధర్మాత్మలను,పుణ్యాత్మలను,మహాన్ పవిత్రాత్మలను చూసి సంతోషిస్తున్నారు. పరమాత్మ పిల్లలు పరమ పవిత్ర పిల్లలు. పవిత్రతకే గొప్పతనం ఉంది. పవిత్రతకే గౌరవం ఉంది. పవిత్రత కారణంగానే పరమపూజ్యులుగా, మహిమాయోగ్యంగా అవుతారు. పవిత్రతయే శ్రేష్టధర్మం అంటే ధారణ. ఈ ఈశ్వరీయ సేవ యొక్క ఉన్నతోన్నతమైన పుణ్యం - పవిత్రత యొక్క దానం ఇవ్వటం. పవిత్రంగా చేయటమే పుణ్యాత్మగా అవ్వటం. ఎందుకంటే ఎవరో ఒక ఆత్మనైనా ఆత్మహత్యా మహాపాపం నుండి విడిపిస్తున్నారు. అపవిత్రతయే ఆత్మహత్య, పవిత్రతయే జీవదానం. పవిత్రంగా చేయటం అంటే పుణ్యాత్మగా చేయటం. గీతాజ్ఞానం యొక్క, పరమాత్మ జ్ఞానం యొక్క సారం ఒక సూక్తిలో చెప్తారు దానిలో కూడా పవిత్రత యొక్క గొప్పతనాన్ని చెప్తారు. పవిత్రంగా భవ! యోగి భవ!! ఈ సూక్తియే మహానాత్మగా అయ్యేటందుకు ఆధారం. బ్రాహ్మణజీవితం యొక్క పురుషార్థం యొక్క నెంబర్ కూడా పవిత్రతపై ఆధారపడి ఉంటుంది. భక్తిమార్గంలో స్మృతిచిహ్నం కూడా పవిత్రత ఆధారంగానే ఉంటుంది. ఏ భక్తుడు మీ యొక్క స్మృతిచిహ్నాన్ని పవిత్రత లేకుండా తాకలేరు. విశేషంగా దేవీ దేవతల దినోత్సవాలు జరిపేటప్పుడు కూడా ఆరోజు విశేషంగా పవిత్రతకే విలువ ఇస్తారు. భక్తి అంటేనే అల్పకాలికం అని అర్థం. జ్ఞానం అంటే సదాకాలికం అని అర్థం. భక్తులు అల్పకాలిక నియమాలను పాలన చేస్తారు. నవరాత్రి, జన్మాష్టమి లేదా దీపావళి ఇలా ఏవైనా ఉత్సవాలు జరుపుకునేటప్పుడు పవిత్రతా నియమాన్ని అల్పకాలికంగా తప్పకుండా పాటిస్తారు. శరీరం యొక్క పవిత్రత మరియు ఆత్మ యొక్క నియమం రెండు రకాలైన శుద్ధత తప్పకుండా పెట్టుకుంటారు.

మీ స్మృతిచిహ్నం అయిన విజయీమాలను స్మరణ చేసేటప్పుడు కూడా విధిపూర్వకమైన పవిత్రతను పాటిస్తారు. మీరు సిద్ధి స్వరూపంగా అవుతున్నారు కనుక సిద్ధి స్వరూప ఆత్మల పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది. పవిత్రత యొక్క గొప్పతనం తెలుసు. కదా? అందువలనే మొదట ముఖ్యమైన పవిత్రతా పేపర్‌ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు మీ పవిత్రతా పేపర్‌ని పరిశీలించుకున్నారా? కార్యక్రమం అనుసారంగా ఉన్నతి అయితే చేసుకున్నారు.

మొత్తం ఫలితంలో అన్నింటికంటే ఎక్కువగా చాలా మంది కర్మణాలో శాతం బావుంది. వాచాలో కర్మణా ఫలితం కంటే 25 శాతం తక్కువగా ఉంది. మనస్సులో కర్మణా ఫలితం కంటే 50 శాతం తక్కువగా ఉంది. మనసా సంకల్పం మరియు స్వప్నంలో కొద్దిగా తేడా ఉంది. దానిలో కూడా జన్మ తీసుకున్న తేదీ నుండి ఇప్పటివరకు ఫలితంలో కొంతమంది పురుషార్థం చేయటంలో దిగటం - ఎక్కడం, మచ్చ పడటం - దానిని తొలగించుకోవటం, అప్పుడప్పుడు సంకల్పం

Created by Universal Document Converter

రావటం మరియు దానిని తొలగించుకోవటం.అప్పుడప్పుడు వాచా,కర్మణాలో మచ్చ పడటం మరలా దానిని తొలగించుకోవటం ఇలా తొలగించుకోవటం మరియు సమాప్తి చేసుకోవటంలో చాలామంది ఉన్నారు. కొంతమంది తీవ్రపురుషార్ధులను కూడా చూసారు వారు సంస్కారాల మచ్చను తొలగించుకుని ఇప్పటి వరకు కూడా పూర్తి స్వచ్ఛమైన శుద్ధ పేపర్‌ని చూపించారు. ఇలా స్వప్నం వరకు కూడా తొలగించుకున్నారు. పాస్‌విత్‌ఆనర్ అయ్యే మహాన్ పవిత్రాత్మలను కూడా చూసారు. వారి విశేషత ఏమి చూసారు!

ఎప్పటి నుండి బ్రాహ్మణజన్మ తీసుకున్నారో అప్పటినుండి ఇప్పటి వరకు వారికి పురుషార్ధం చేయాల్సిన అవసరంలేదు కానీ పవిత్రత అనేది బ్రాహ్మణజీవితం యొక్క విశేషలక్షణం, బ్రాహ్మణాత్మ యొక్క అనాది,ఆదిసంస్కారం.ఇలా స్వతహా సంస్కారంగా పవిత్రత ఉంది, స్వప్నంలో లేదా సంకల్పంలో కూడా అపవిత్రత అనేది రాలేదు. సంకల్పం వచ్చింది మరియు విజయీ అయ్యారు ఈ స్థితి కంటే ఉన్నతంగా వారికి స్వతహా సంస్కార రూపంలో నడుస్తుంది. ఈ సబ్జక్టులో పురుషార్ధం చేయాల్సిన అవసరం వారికి ఉండదు. ఇలా పరమపూజ్య సంస్కారం కలిగినవారిని కూడా చూసారు. కానీ తక్కువమంది ఉన్నారు. జ్ఞానసాగరులుగా ఉంటూ, ఇతరులకు పవిత్రంగా అయ్యే విధి చెప్తూ, ఇతరులు తమ బలహీనతలు వినిపిస్తున్నప్పుడు వింటూ తెలుసుకుంటూ వారికి బాబా యొక్క శ్రీమతం ఇస్తూ స్వయం సదా స్వచ్ఛంగా ఉంటారు అంటే పవిత్రతా సబ్జక్టులో సిద్ధి స్వరూపంగా ఉంటారు అందువలనే అటువంటి పరమ పవిత్ర ఆత్మల పూజ కూడా సదా విధిపూర్వకంగా జరుగుతుంది. అష్టదేవతల రూపంలో కూడా పూజ జరుగుతుంది మరియు భక్తుల ఇష్టదేవతల రూపంలో కూడా పూజ జరుగుతుంది. అష్టశక్తుల ప్రత్యక్షస్వరూపంగా అష్టదేవీలుగా ప్రత్యక్షమవుతారు. కనుక పేపర్ యొక్క ఫలితం విన్నారు కదా! కనుక మనసా పరివర్తనలో డబల్ ధ్యాస పెట్టుకోండి. సంపన్నంగా అయ్యేంతవరకు సంకల్పాలు వస్తాయి అని ఆలోచించకండి. అలా ఉండకూడదు. సంకల్పం అంటే బీజాన్నే యోగాగ్నిలో కాల్చేయండి ఆ బీజం మరలా అర్ధకల్పంవరకు ఫలం ఇవ్వకూడదు. వాచా అనే రెండు ఆకులు కూడా రాకూడదు. కర్మణా అనే కాండము మరియు కొమ్మలురెమ్మలు కూడా రాకూడదు. చాలాకాలం భస్మీభూతం అయిపోయిన బీజం జన్మజన్మాంతరాల వరకు ఫలం ఇవ్వదు. ఈ సబ్జక్టులో అంతిమంలో సంపూర్ణం అవ్వటం కాదు కానీ చాలా సమయం యొక్క అభ్యాసమే అంతిమంలో పాస్ చేయిస్తుంది. అంతిమంలో సంపూర్ణం అవుతాము అనే ఈ సంకల్పాన్ని మొదట సమాప్తి చేయండి. ఇప్పుడు తయారయితేనే అంతిమంలో కూడా తయారవుతారు. ఇప్పుడు కాకపోతే అంతిమంలో కూడా అవ్వరు. అందువలనే ఈ సోమరితనం యొక్క నిద్ర నుండి కూడా మేల్కోండి. దీనిలో నిద్రపోతే పోగొట్టుకుంటారు. అంతిమంలో సంపూర్ణం అవుతాం అనుకున్నాము అని మరలా నిందించకండి. అంతిమంలో సంపూర్ణమయ్యే అర్ధాన్ని అర్ధం చేసుకోండి. ఏదైనా విశేష బలహీనతను అంతిమంలో సంపూర్ణం చేస్తాము అని సంకల్పంలో కూడా రానివ్వకండి. పురుషార్ధం చేసి బ్రాహ్మణజీవితం యొక్క నగను కూడా ఇప్పుడే తయారుచేయాలి. మర్యాదలు మరియు నియమాల పాలన అనే నగను కూడా ఇప్పటి నుండే పెట్టుకోవాలి. మెరుగు కూడా ఇప్పుడే పెట్టుకోవాలి.అంతిమంలో కేవలం మెరుగుపెట్టిన దానిని చేతిలోకి తీసుకోవలసి ఉంటుందంతే; ఆ సమయంలో మెరుగు పెట్టుకోలేరు. అప్పుడు కేవలం ఇతరాత్మల శ్రేష్ఠ సేవార్ధం సమయం లభిస్తుంది. ఆ సమయంలో పురుషార్ధ స్వరూపం ఉండదు. మాస్టర్ దాత స్వరూపం ఉంటుంది. ఇవ్వటమే తీసుకోవటం

Created by Universal Document Converter

అవుతుంది. తీసుకోవటం సమాప్తి అయితే మెరుగు ఎలా పెట్టుకోగలరు! ఒకవేళ స్వయం నగ పెట్టుకోవడంలోనే ఉంటే విశ్వకళ్యాణకారి పాత్రను అభినయించలేరు అందువలన ఇప్పుడు మాస్టర్ రచయితగా అయ్యే సంస్కారాన్ని ధారణ చేయండి. చిన్ననాటి సంస్కారాన్ని సమాప్తి చేయండి. మాస్టర్ రచయితయై లభించిన శక్తులను లేదా లభించిన జ్ఞానాన్ని, గుణాలను మరియు సర్వ ఖజానాలను ఇతరాత్మల పట్ల వరదానియై, మహాజ్ఞానియై మరియు మహాదానియై ఇస్తూ వెళ్ళండి. వరదాని అంటే మీ శక్తుల ద్వారా వాయుమండలం లేదా తరంగాల ప్రభావం ద్వారా ఆత్మలను పరివర్తన చేయాలి. మహాజ్ఞాని అంటే వాణీ ద్వారా లేదా సేవా సాధనాల ద్వారా ఆత్మలను పరివర్తన చేయాలి. మహాదాని అంటే పూర్తిగా నిర్బలంగా, బలహీన అసమర్థ ఆత్మకు అదనపు శక్తినిచ్చి ఆత్మిక దయాహృదయులుగా అవ్వాలి. మాయపై కూడా దయాహృదయులు అవ్వటం అనేది ఉంటుంది. అది ఎలాగంటే ఎవరైనా తప్పు పని చేస్తుంటే మీరు జాలి పడుతున్నారంటే అదే మాయపై దయాహృదయులుగా అవ్వటం. అటువంటి సమయంలో నియమపూర్వకంగా కూడా అవ్వాల్సి ఉంటుంది. కానీ అక్కడ తగుల్పాటు ఉంటుంది కానీ దానిని దయ అని అనుకుంటారు. దీనినే మాయపై దయ చూపించడం అంటారు. ఇటువంటి దయాహృదయులుగా అవ్వకూడదు. అందువలనే ఆత్మిక దయ ఉండాలి అని చెప్పాను; లేకపోతే కనుక దయ అనే మాటను కూడా అపార్థం చేసుకుంటారు. మహాదాని అంటే పూర్తిగా నిరాశ కేసులలో కూడా ఆశను పుట్టించాలి. మీ శక్తుల ఆధారంగా వారికి సహయోగం ఇవ్వాలి. అంటే మహాదానం అనేది ప్రజలకు ఇవ్వాలి. వారసుల లక్షణాలు కలిగినవారికి మహాదాని అవ్వాల్సిన అవసరం లేదు. దానం అనేది పూర్తిగా బీదవారికే ఇస్తారు. నిస్సహాయులకే సహాయం ఇస్తారు కనుక ప్రజల కొరకు మహాదాని మరియు అంతిమంలో భక్తులకు మహాదాని అవ్వాలి. బ్రాహ్మణాత్మలు పరస్పరం ఒకరికొకరు మహాదాని కాకూడదు. పరస్పరం సహయోగులుగా, సాతీలుగా ఉండాలి. సోదరులు మరియు సమాన పురుషార్థులు కనుక సహయోగం ఇస్తారు కానీ దానం ఇవ్వరు. అర్థమైందా! ఇప్పుడు ఈ సంకల్పాన్ని కూడా సమాప్తి చేయండి. ఎప్పుడో అవుతుంది అనే ఎప్పుడో అనే ఈ మాటను కూడా సమాప్తి చేయండి. తీవ్రపురుషార్థులు అంటే ఎప్పుడో అనరు, ఇప్పుడే అని అంటారు. కనుక సదా తీవ్రపురుషార్థిగా అవ్వండి.

**ఇలా సదా విశ్వకళ్యాణకారి, మహాన్ పవిత్రాత్మలకు, సంకల్పం మరియు స్వప్నంలో కూడా అతీతంగా ఉండే పరమపూజ్యులకు, ఇప్పుడు కూడా గౌరవనీయ, మహిమా యోగ్యులకు, కర్మయోగులకు, సదా స్వ సంకల్పం మరియు స్వరూపం ద్వారా సేవ చేసే సేవాధారులకు, ఇలా పుణ్యాత్మలకు వరదాని, మహాదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# బిందువు(జ్ఞానసింధువు పరమాత్మ)తో బిందువు యొక్క (ఆత్మ) కలయిక.......25-1-80

ఈరోజు బాప్‌దాదా కలుసుకునేటందుకు వచ్చారు. మురళీలైతే చాలా విన్నారు. మురళీలన్నింటి సారం ఒకే మాట – బిందువు; దీనిలోనే విస్తారమంతా ఇమిడి ఉంది. బిందువుగా అయితే అయిపోయారు కదా? బిందువుగా అవ్వాలి, బిందువుని జ్ఞాపకం చేయాలి మరియు ఏదైతే జరిగిపోయిందో దానికి బిందువు పెట్టాలి; ఇది సహజంగా అనుభవం అవుతుంది కదా? ఈ స్థితి అతి సూక్ష్మం మరియు అతి శక్తిశాలి. దీని ద్వారా మీరందరు కూడా సూక్ష్మ ఫరిస్తాలై, మాస్టర్ సర్వశక్తివంతులై పాత్రను అభినయిస్తున్నారు. సారం సహజమే కదా లేక కష్టమా? డబల్‌విదేశీయులు ఏమని భావిస్తున్నారు? సహజమా లేదా డబల్ విదేశీయులకు డబల్ (రెండింతలు) సహజమా? ఇప్పుడు బాప్‌దాదా సారస్వరూపాన్ని చూడాలనుకుంటున్నారు.

ప్రతి బిడ్డ ఎటువంటి దివ్యదర్పణం అంటే ఆ దర్పణం ద్వారా ప్రతి మనుష్యాత్మకు వారి యొక్క మూడు కాలాలు కనిపించాలి. ఇలా త్రికాలదర్శనం చేయించే దర్పణమేనా మీరు? ఈ దర్పణం ద్వారా – గతంలో ఎలా ఉండేవారు, ఇప్పుడు ఎలా ఉన్నాను మరియు భవిష్యత్తులో ఏమి లభిస్తుందో ఈ మూడు కాలాలు స్పష్టంగా కనిపించటం ద్వారా సహజంగానే బాబా నుండి వారసత్వం తీసుకునేటందుకు ఆకర్షితమై వస్తారు. ఎప్పుడైతే సాక్షాత్కారం అవుతుందో అప్పుడు స్పష్టంగా చూసినట్లు అనుభవం చేసుకుని తెలుసుకుంటారు. ముక్తిలోకి వెళ్ళాలి లేదా స్వర్గంలోకి వెళ్ళాలి అని అనేకజన్మల దప్పిక లేదా అనేక జన్మలుగా ఏదైతేఆశ ఉందో అది పూర్తవుతుందని ఎప్పుడైతే అనుభవం చేసుకుంటారో, తెలుసుకుంటారో లేదా చూస్తారో అప్పుడు సహజంగానే ఆకర్షితులు అవుతారు. రెండు రకాల ఆత్మలు ఉంటారు. భక్తాత్మలు ప్రేమలో లీనమైపోవాలని అనుకుంటారు మరికొంతమంది ఆత్మలు జ్యోతిలో లీనమైపోవాలని అనుకుంటారు. ఇద్దరూ లీనం అవ్వాలనే అనుకుంటారు. ఇటువంటి ఆత్మలకు సెకనులో బాబా యొక్క పరిచయం, బాబా మహిమ మరియు ప్రాప్తి గురించి చెప్పి సంబంధంలోని లవలీన స్థితిని అనుభవం చేయించండి. వారు ఎప్పుడైతే లవలీనం అవుతారో అప్పుడు సహజంగానే లీనం అవ్వటం యొక్క రహస్యాన్ని కూడా అర్థం చేసుకుంటారు. కనుక వర్తమాన సమయంలో లవలీన స్థితిని అనుభవం చేయించండి. భవిష్య లీనస్థితికి మార్గం చూపండి. అప్పుడు సహజంగానే ప్రజలను తయారుచేయవలసిన కార్యం సంపన్నం అయిపోతుంది. ఈవిధంగా త్రికాలదర్శిగా తయారుచేసే దివ్యదర్పణంగా అయ్యారా? ఈ దివ్య దర్పణం ద్వారా మీ పురుషార్థపు ఫలితం యొక్క చిత్రం తీయండి – సమర్థంగా ఉన్నానా లేక వ్యర్థంగా ఉన్నానా? అని. వ్యర్థం యొక్క ఫోజ్ (భంగిమ) మరియు సమర్థం యొక్క ఫోజ్ రెండూ కనిపిస్తాయి. సమర్థం యొక్క ఫోజ్ ఏవిధంగా ఉంటుందంటే – మాస్టర్ సర్వశక్తివంతులుగా లేదా హృదయసింహాసనాధికారిగా ఉంటారు. వ్యర్థం యొక్క ఫోజ్ ఎలా ఉంటుందంటే – సదా యుద్ధం చేసే యుద్ధవీరుని ఫోజ్‌లో ఉంటారు. సింహాసనాధికారిగా కాదు యుద్ధస్థలంలో నిల్చున్నట్లు ఉంటారు. సింహాసనాధికారులు సఫలతామూర్తులుగా ఉంటారు మరియు యుద్ధస్థలంలో నిల్చున్నవారు శ్రమమూర్తిగా ఉంటారు. చిన్న విషయంలో కూడా శ్రమ చేస్తూనే ఉంటారు. వారు స్మృతిస్వరూపులుగా ఉంటారు, వీరు

Created by Universal Document Converter

ఫిర్యాదుల స్వరూపంగా ఉంటారు. ఈవిధంగా మీ యొక్క స్వరూపం చూసుకోవాలి మరియు ఇతరుల యొక్క మూడు కాలాలను చూపించే దివ్య దర్పణంగా అవ్వండి. అర్ధమైందా!

ఈరోజు డబల్ విదేశీయులను మరియు గుజరాత్ వారిని కలుసుకోవాలి. ఇద్దరి నాట్యం చేసే రాశి ఒక్కటే. వారు కూడా నాట్యం చేస్తారు మరియు వీరు కూడా బాగా నాట్యమాడతారు. గుజరాత్ వారు కూడా ప్రేమ స్వరూపులు మరియు డబల్ విదేశీయులు కూడా ప్రేమ ఆధారంగానే పరుగున వస్తారు. జ్ఞానంతో పాటు ప్రేమ కూడా లభించింది. ఆ ఆత్మిక ప్రేమయే వీరిని బాబా వారిగా చేసింది. డబల్ ప్రేమ లభిస్తుంది. 1. బాబా యొక్క 2. పరివారం యొక్క . ప్రేమ యొక్క అనుభవమే వీరిని దీపపుపురుగుగా చేసింది. విదేశీయుల కొరకు ప్రేమ ఒక అయస్కాంతంలా పనిచేస్తుంది. అది అనుభవం అయితే చెప్పినది వినడానికి మరియు చనిపోవడానికి కూడా సిద్ధమైపోతారు. ఇలా చనిపోవటం ఇష్టం కదా! ఇలా చనిపోవటం అంటే స్వర్గానికి వెళ్ళటం. అందువలనే చనిపోయిన వారిని స్వర్గస్థులు అయ్యారు అని అంటారు. అలా చనిపోయినవారు అయితే స్వర్గానికి వెళ్ళరు, కానీ సంగమయుగంలో ఇలా చనిపోయినవారు స్వర్గానికి వెళ్తారు. దీనిని బట్టే ఎవరైనా దేహంతో చనిపోతే ఫలానా వారు స్వర్గస్థులయ్యారు అని పత్రికలలో వేస్తారు. మరయితే ఇలా చనిపోవటం ఇష్టం కదా! మీ ఇష్టంతోనే చనిపోయారు కదా; కష్టంగా కాదు కదా! ఇది మరజీవగా అయినవారి యొక్క సభ. శ్వాస పాత ప్రపంచంలో ఎక్కడా దాగి లేదు కదా. (విదేశీయులు బాబా చెప్పే విషయాలకు నవ్వుతున్నారు) అద్భుతం ఏమిటంటే చనిపోయినవారు కూడా నవ్వుతున్నారు.

మీ యొక్క క్రైస్తవ సిద్ధాంతంలో కూడా చనిపోయినవారు తిరిగి లేస్తారు అని ఉంది కదా! అంటే మొదట చనిపోయారు తర్వాత జీవిస్తున్నారు. ఇది కొత్తజన్మ అయ్యింది కదా! ఇలా చనిపోవటంలో ఆనందం ఉంది, భయం లేదు.

## సంపూర్ణ బ్రహ్మ మరియు బ్రాహ్మణుల యొక్క సంపూర్ణ స్వరూపంలో తేడాకు కారణం మరియు నివారణ .... 28-1-80

ఈరోజు ప్రతి బిడ్డ యొక్క రెండు స్వరూపాలను చూస్తున్నారు. ఏ రెండు స్వరూపాలు? 1. వర్తమాన సమయం యొక్క పురుషార్ధ స్వరూపం 2. వర్తమాన జన్మ యొక్క అంతిమ సంపూర్ణ ఫరిస్తా స్వరూపం. నువ్వే నేను - నేనే నువ్వు అనే మంత్రంలో మొదట నేనే ఫరిస్తా స్వరూపాన్ని ఆ తర్వాత భవిష్యత్తులో నేనే దేవతను. ఈరోజు వతనంలో పిల్లలందరి యొక్క నెంబరువారీ పురుషార్ధాన్ని అనుసరించి అంతిమ ఫరిస్తా స్వరూపం ఏదైతే తయారవ్వాలో ఆ రూపాన్ని ప్రత్యక్షం చేశారు. సాకార బ్రహ్మ మరియు సంపూర్ణ బ్రహ్మ ఇద్దరిలో పురుషార్ధి మరియు సంపూర్ణం రెండింటిలో గల తేడా ఏమిటో చూసేవారు మరియు అనుభవం చేసుకునేవారు. అదేవిధంగా ఈరోజు పిల్లల యొక్క తేడాను చూస్తున్నారు. దృశ్యం చాలా బావుంది. క్రింద పురుషార్ధి తపస్వి స్వరూపం మరియు పైన ఫరిస్తా రూపం నిలబడి ఉంది. ఇలా మీ మీ రూపాలను ఎదురుగా తెచ్చుకోగలరా? మీ సంపూర్ణ రూపం కనిపిస్తుందా? సంపూర్ణ బ్రహ్మ మరియు సంపూర్ణ బ్రాహ్మణులు. బ్రహ్మ మరియు మా యొక్క సంపూర్ణ స్వరూపంలో ఎంత తేడా ఉంటుందో అని

Created by Universal Document Converter

ప్రతి ఒక్కరు అనుకుంటున్నారు. నెంబరువారీగా అయితే ఉంటారు కదా! అక్కడ ఏమి జరిగింది! నెంబరువారీ ఫరిస్తా స్వరూపాలు చాలా పెద్ద వలయాకారంగా రాజ్య సభ వలె కొలువుదీరి ఉన్నాయి. ప్రకాశంలో తేడా ఉంది. కొందరికి విశేషంగా మెరిసే రూపం ఉంది, కొందరి ప్రకాశం మద్యమంగా ఉంది; కానీ విశేషంగా మస్తకంలో మెరిసే మణి రూపంలో ఉన్న ఆత్మలలో తేడా ఉంది. కొందరి మెరుపు అంటే ప్రకాశం చాలా దూరం వ్యాపించి ఉంది. కొందరిది ప్రకాశం మెరుస్తూ ఉంది కానీ వ్యాపిస్తూ లేదు. కొందరిది అయితే ప్రకాశమే తక్కువగా ఉంది. బాప్‌దాదా పిల్లలందరి యొక్క తేడాను పరిశీలించారు. యంత్రం యొక్క వేగం ఎక్కువ. పురుషార్ధం మరియు సంపూర్ణత రెండింటి సమానతలో తేడా ఎక్కువగా ఉన్నట్లు కనిపించింది. విజ్ఞాన యంత్రాల యొక్క వేగం ఎంత ఎక్కువో దానికంటే సమానత యొక్క పురుషార్ధ వేగం తక్కువగా ఉంది.

కేవలం గ్రహించటం కాదు, గుణగ్రాహకులు అవ్వండి - ఫలితం గురించి బాప్-దాదాలు ఇద్దరికీ ఆత్మిక సంభాషణ జరిగింది. ఇంత తేడా ఎందుకు? అనే విషయం గురించి. బ్రహ్మాబాబా అన్నారు - నా పిల్లలందరు జ్ఞాన సాగరులు. శివబాబా అన్నారు - జ్ఞాన సాగరులతో పాటు త్రికాలదర్శులు కూడా. అర్ధం చేసుకోవటంలో మరియు చేయించటంలో చాలా తెలివైనవారు. తండ్రిని అనుసరించటంలో కూడా తెలివైనవారే. ఆవిష్కరణకర్తలు అయిపోయారు, రచయితలు అయిపోయారు, అయినా తేడా ఉందంటే ఏమి మిగిలింది? దీనికి గల కారణం ఏమిటి? కారణం అయితే చిన్నదే. బ్రహ్మాబాబా అన్నారు - పిల్లలకు గ్రహించే శక్తి చాలా ఎక్కువ ఉంది. అందువలనే జ్ఞానం, గుణాలు మరియు శక్తులను గ్రహించటంతో పాటు ఇతరుల యొక్క బలహీనతలను కూడా గ్రహించే శక్తి చాలా ఎక్కువగా ఉంది. గ్రాహకశక్తి అనే పదం ముందు గుణ గ్రాహకశక్తి అనే పదాన్ని మర్చిపోతున్నారు. అందువలన మంచితో పాటు బలహీనతలను కూడా గ్రహించేస్తున్నారు. ఆ తర్వాత ఏమి చేస్తున్నారంటే - ఈలోపుగా అక్కడ ఒక దృశ్యం ప్రత్యక్షమైంది; ఇక్కడి మీ చిత్రప్రదర్శినిలో ఒక చిత్రం ఉంటుంది కదా మీ ఆ చిత్రం యొక్క లక్ష్యం వేరు కానీ రూపురేఖ అదే; ఆ చిత్రం ఏమిటంటే శాంతిదాత ఎవరు? ఇటువంటి రూపురేఖలతో కొంతమంది పిల్లలు ప్రత్యక్షమయ్యారు; ఆ తర్వాత ఏమైంది? మొదటి నెంబరులో నిల్చున్న ఆత్మ యొక్క ఏదో బలహీనత గురించి చెప్పారు; తీవ్రపురుషార్ధం యొక్క లెక్కతో చూస్తే ఇది సరైన విషయం కాదు అన్నారు. అప్పుడు ఆ ఆత్మ రెండవవారి వైపు సైగ చేసి చూపిస్తూ ఇది నా విషయం కాదు, వీరిది అన్నారు. అప్పుడు ఆ రెండవ ఆత్మ మూడవవారిని చూపి వీరు కూడా ఇలాగే చేస్తున్నారు అందుకే నేను చేశాను అన్నారు. అప్పుడు నాల్గవ ఆత్మ అంటుంది - మహారథులు కూడా చేస్తున్నారని. ఈవిధంగా సంపూర్ణంగా ఎవరయ్యారు? అని అయిదవవారు అనగా ఆరవవారు ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది అన్నారు. ఏడవ ఆత్మ సంపూర్ణం అయిపోతే సూక్ష్మ వతనానికి వెళ్ళిపోతాం అని అనగా, ఎనిమిదవ ఆత్మ అంటుంది - బాప్‌దాదా అయితే సైగ చేస్తున్నారు కనుక చేయాలి కానీ సంఘటన ఉంది కదా, వద్దనుకున్నా కానీ చేసేస్తున్నాం. ఇలా ఒక విషయాన్ని ఒకరిపై ఒకరు పెట్టుకుంటూ, ఒకరినొకరు చూపిస్తూ ఉండేసరికి మొత్తం విషయమే మారిపోయింది. ప్రస్తుతం ఇటువంటి ప్రత్యక్ష ఆటలు చాలా జరుగుతున్నాయి. ఈ ఆటలో ఉండటం వలనే లక్ష్యం మరియు లక్షణాలలో చాలా తేడా కనిపిస్తుంది. అయితే కారణం ఏమిటి? ఈ సంస్కారం కారణంగానే సంపూర్ణ సంస్కారం ఇప్పటి వరకు ప్రత్యక్షం కాలేదు.

Created by Universal Document Converter

అప్పుడు బాప్‌దాదా అన్నారు - ఈ ఆట కారణంగానే పురుషార్ధం మరియు సంపూర్ణం రెండూ సమానంగా కలవటం లేదు. ముఖ్య కారణం ఏమిటంటే - గ్రహించే శక్తి ఉంది కానీ గుణగ్రాహకులుగా అయ్యే శక్తి తక్కువగా ఉంది. ఈ ఆట వలన అర్ధమైన రెండవ విషయం ఏమిటంటే తమ పొరపాటు ఇతరులపై నెట్టేయటం వస్తుంది కానీ తమ పొరపాటుని అనుభూతిని చెంది స్వయంపై పెట్టుకోవటం రావటం లేదు. అందువలనే పిల్లలు జ్ఞానసాగరులు అని బాప్‌దాదా అన్నారు. తప్పించుకోవటంలో కూడా తెలివైనవారు కానీ స్వయాన్ని మార్చుకోవటం తక్కువ. మరో కారణం కూడా ఉంది; అది ఏమై ఉంటుంది? దాని కారణంగా ప్రత్యక్షత జరగటం ఆలశ్యమవుతుంది.

ఆ కారణం ఏమిటంటే స్వచింతన. స్వయం గురించి స్వచింతన; ఇతరుల గురించి శుభ చింతకులు. స్వ చింతన అంటే మననశక్తి మరియు శుభ చింతకులు అంటే సేవాశక్తి. వాచా సేవకి ముందు శుభ చింతక భావనతో ఎప్పటి వరకు భూమిని తయారుచేయరో అప్పటి వరకు వాచా సేవకి కూడా ఫలం లభించదు. అందువలన సేవకి మొదట ఆధారం - శుభ చింతకులు అవ్వటం. ఈ భావన ఆత్మలలో గ్రహణశక్తిని పెంచుతుంది, వినాలనే ఆసక్తిని పెంచుతుంది దీని కారణంగా వాచా సేవ సహజం మరియు సఫలం అవుతుంది. స్వయం గురించి స్వచింతన చేసేవారు సదా మాయాప్రూఫ్‌గా, బలహీనతలను గ్రహించటం నుండి రక్షణగా ఉంటారు. వ్యక్తి, వైభవాల ఆకర్షణ నుండి కూడా రక్షణగా ఉంటారు. అందువలన రెండవ కారణాన్ని నివారణరూపంలో చెప్పాను. కనుక శుభ చింతకులు మరియు స్వ చింతకులు అవ్వండి. ఇతరులను చూడకండి, స్వయం చేయండి. ఇప్పుడు పురుషార్ధీల అందరి యొక్క సూక్తి - నన్ను చూసి ఇతరులు చేస్తారు. ఇతరులను చూసి నేను చేస్తాను అని కాదు. మరి విన్నారా, ఏమి ఆత్మిక సంభాషణ జరిగిందో!

ఈరోజుల్లో బాప్‌దాదా ఏ పని చేస్తున్నారు? అంతిమ మాలను తయారుచేసేటందుకు మొదటి మణుల యొక్క ఎంపిక యొక్క విభాగాన్ని తయారుచేస్తున్నారు. అప్పుడు త్వరత్వరగా గ్రుచ్చవచ్చు. అయితే నేను ఏ విభాగంలో ఉన్నాను? అని ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు చూస్కోండి. మొదటి విభాగం - అష్ట రత్నాలు; రెండవ విభాగం - 100; మూడవ విభాగం - 16,000. మొదటి విభాగం వారి గుర్తులు ఏమిటి? మొదటి నెంబరులోకి రావడానికి సహజ సాధనం - మొదటి నెంబర్ బ్రహ్మాబాబా కదా! కనుక ఆయననే చూడండి. చూడడంలో తెలివైనవారు కదా! అనేకులను చూడడానికి బదులు ఒక్కరినే చూడండి. మరయితే సహజమా లేక కష్టమా? సహజం కదా! అయితే అష్టరత్నాలలోకి వచ్చేస్తారా రెండవ మరియు మూడవ విభాగాలు గురించి మీకే తెలుసు.

భాగ్యంలో ఎలాగైతే మొదట మిమ్మల్ని పెట్టుకుంటున్నారో అలాగే త్యాగంలో కూడా మొదట నేను అనుకోవాలి. ప్రతి బ్రాహ్మణాత్మ త్యాగంలో మొదట నేను అని అంటే బాగ్యమాల అందరి మెడలో పడుతుంది. మీ సంపూర్ణ స్వరూపం సఫలతా మాలను చేతిలోకి తీసుకుని పురుషార్ధీలు అయిన మీ మెడలో వేసేందుకు సమీపంగా వస్తూ ఉంది. కనుక తేడాను తొలగించండి. మేమే ఫరిస్తాలం అనే మంత్రాన్ని పక్కా చేస్కోండి అప్పుడు విజ్ఞాన సాధనాలు తమ పనిని ప్రారంభిస్తాయి. మీరే ఫరిస్తాలై ఫరిస్తాల నుండి దేవతలై కొత్త ప్రపంచంలో అవతరిస్తారు.


Created by Universal Document Converter

ఈవిధంగా సాకార తండ్రిని అనుసరించండి. సాకారాన్ని అనుసరించటం సహజం కదా! సంపూర్ణ ఫరిస్తా అంటే సాకార తండ్రిని అనుసరించటం.

**ఈవిధంగా సదా స్వచింతకులు మరియు శుభచింతకులకు, సదా తండ్రిని అనుసరించేవారికి, స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసేవారికి, ఇటువంటి విశ్వ కళ్యాణకారి, సర్వాత్మల ద్వారా సత్కారి, త్యాగంలో సదా ముందు నేను అని చేసేవారికి, ఇటువంటి శ్రేష్ఠ భాగ్యశాలి, మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్నేహం, సహయోగం మరియు శక్తి స్వరూపం యొక్క పేపర్స్ పరిశీలన మరియు ఫలితం ....30-1-80

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న శ్రేష్ఠ పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలందరిది ఒకే స్నేహ మరియు స్మృతి సంకల్పం. మంచి మంచి సేవాధారి, సహజయోగి పిల్లలు సదా బాప్‌దాదాతో పాటు ఉంటారు. దూరంగా ఉన్నా కానీ స్నేహం ఆధారంగా అతి సమీపం. ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క స్నేహం, సహయోగం మరియు శక్తి స్వరూపం యొక్క శ్రేష్ఠ మూర్తిని చూస్తున్నారు. ఆది నుండి ఇప్పటి వరకు మూడు విశేషతలలో విశేషంగా ఎన్ని మార్కులు వచ్చాయి? స్నేహంలో విశేషంగా మూడు విషయాలు చూశారు –

1. తెగిపోని స్నేహం – పరిస్థితులు లేదా వ్యక్తులు స్నేహమనే త్రాడుని త్రెంచడానికి ఎంత ప్రయత్నించినా కానీ ఆ పరిస్థితులు మరియు వ్యక్తులు అనే ఎత్తైన గోడలను కూడా దాటుకుని సదా స్నేహమనే త్రాడుని తెగిపోనిదిగా ఉంచుకున్నారు. కారణం లేదా బలహీనత అనే ముడులు మాటిమాటికీ వేయలేదు. ఇటువంటి తెగిపోని స్నేహం ఉంది.
2. సదా సర్వ సంబంధాలతో ప్రీతి యొక్క రీతిని ప్రత్యక్షంలో నిలుపుకున్నారు. ఒక్క సంబంధం యొక్క ప్రీతిని నిలుపుకోవటంలో కూడా లోటు లేదు.
3. స్నేహానికి ప్రత్యక్ష రుజువుగా తమ స్నేహమూర్తి ద్వారా ఎంతోమందిని బాబాకి స్నేహిగా చేశారు. కేవలం జ్ఞానానికి స్నేహిగా కాదు  లేదా పవిత్రతకు స్నేహిగా కాదు లేదా పిల్లల జీవనపరివర్తనకు స్నేహిగా కాదు లేదా శ్రేష్ఠాత్మలకు స్నేహిగా కాదు స్వయంగా తండ్రికి స్నేహిగా చేశారు. మీరు మంచివారు, జ్ఞానం మంచిది, మీ జీవితం మంచిది – ఇలా ఇక్కడి వరకు కాదు తండ్రి చాలా మంచివారు అనాలి దానినే బాబాకి స్నేహిగా చేయటం అంటారు. స్నేహంలో ఈ మూడు విషయాల యొక్క విశేషతను చూశారు.

సహయోగంలో ముఖ్య విషయం 1. నిష్కామ సహయోగులేనా? 2. మనసా, వాచా, కర్మణా, సంబంధ సంప్రదింపులలో అన్ని రూపాలుగా సదా సహయోగి అయ్యారా? 3. ఇటువంటి యోగ్య సత్యమైన సహయోగులుగా ఎంతమందిని తయారుచేశారు?

శక్తి స్వరూపం – 1. మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా లేక కేవలం శక్తివంతులుగా అయ్యారా? 2. సమయానికి శక్తులనే శస్త్రాల ద్వారా లాభం పొందారా లేక శస్త్రాలు లాకరులో ఉన్నాయా? 3. స్వయంలోని శక్తుల యొక్క ప్రాప్తి ద్వారా ఇతరులను మాస్టర్ సర్వశక్తివంతులుగా ఎంతవరకు తయారుచేశారు?

Created by Universal Document Converter

ఇలా ఈ మూడు విషయాల యొక్క విశేషతను పరిశీలిస్తున్నారు. చెప్పాను కదా - ప్రస్తుతం పేపర్స్ యొక్క పరిశీలన జరుగుతుందని. కనుక ఈరోజు ఈ పేపర్‌ను పరిశీలించారు. ఫలితం ఏమి వచ్చింది? మూడింటి మొత్తం మార్కులలో పూర్తిగా పాస్ అయినవారు, కేవలం పాస్ అయిన వారు, దయతో పాస్ అయినవారు ముగ్గురూ నెంబరువారీగా ఉన్నారు. పూర్తిగా పాస్ అయినవారు సగంమంది కంటే తక్కువ, పాస్ అయినవారు 70% మరియు దయతో పాస్ చేసిన వారి యొక్క జాబితా పెద్దది. ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి?

ఈ ఫలితం తండ్రి స్వరూపం యొక్క ఫలితం. ఇప్పుడు కూడా తండ్రి రూపంలోనే పరిశీలిస్తున్నారు. కానీ అంతిమ ఫలితంలో తండ్రితో పాటు ధర్మరాజు కూడా ఉంటారు. ఆ అంతిమ ఫలితానికి ఇప్పుడు కేవలం ఒక అవకాశం ఉంది, అంతిమ అవకాశం. అది ఏమిటి?

1. మనస్ఫూర్వక అవినాశి వైరాగ్యం ద్వారా జరిగిపోయిన మీ విషయాలను సంస్కార రూపి బీజాన్ని కాల్చేయండి. వీటిని కాల్చే యజ్ఞాన్ని రచించండి. 2. వాటిని కాల్చేయటంతో పాటు అమృతవేళ నుండి రాత్రి వరకు ఈశ్వరీయ నియమాలు మరియు మర్యాదలను సదా పాలన చేసే వ్రతాన్ని తీస్కోండి. 3. నిరంతర మహాదానియై, పుణ్యాత్మయై ప్రజలకు దానం చేయండి. బ్రాహ్మణులకు సదా సహయోగం ఇచ్చే పుణ్యం చేయండి. ఇలా అవినాశి దానపుణ్యాల కార్యం జరుగుతూ ఉండాలి. మనస్సు ద్వారానైనా, వాచా ద్వారానైనా, సంబంధ సంప్రదింపుల ద్వారానైనా దానం జరుగుతూ ఉండాలి. ఈవిధంగా హైజంప్ చేసేవారు డబల్ లైట్ అయ్యి శ్రేష్ట పురుషార్ధం ద్వారా ఎగిరే పక్షి అయ్యి ఫలితానికి చేరుకోగలరు. అంతిమ ఫలితం వరకు ఇటువంటి పురుషార్ధం చేసే అవకాశం ఉంది. అర్ధమైందా! పరిశీలన జరుగుతూ ఉంది కనుక విని మరియు అర్ధం చేసుకుని అంతిమ అవకాశం తీస్కోండి.

బ్రహ్మాబాబా అన్నారు - సాకార రూపం ద్వారా పాలన జరిగింది, అవ్యక్త రూపం ద్వారా పాలన జరుగుతూ ఉంది. సాకార పాలన లభించిన వారికి సమయానుసారం చాలా అవకాశాలు లభించాయి ఇప్పుడు అవ్యక్త పాలన పొందుతున్నవారికి ఈ అంతిమ అవకాశం యొక్క విశేష హక్కు లభించాలి. అందువలన అవ్యక్త పాలన వారికి, సాకారి పాలన ఆకారి పాలన ఇద్దరి యొక్క పరిశీలనలో మరియు మార్కులు ఇవ్వటంలో కొద్దిగా తేడా చూపాల్సి వచ్చింది. ఆదిలోని వారి యొక్క మరియు ఇప్పుడు అవ్యక్త పాలన పొందిన వారి యొక్క పేపర్‌లను పరిశీలించటంలో వెనుక వచ్చినవారికి 25% ఎక్కువ మార్కులు. అందువలన ఈ అంతిమ అవకాశాన్ని ఎవరు కావాలంటే వారు తీస్కోవచ్చు. ఇప్పుడు సీట్స్ తీసేసుకున్నారు అనే ఈల ఇంకా మ్రోగలేదు అందువలన అవకాశం తీస్కోండి మరియు సీట్ పొందండి.

**ఈవిధంగా సదా రాజయుక్త్, యోగయుక్త్, యుక్తీయుక్తంగా కర్మ చేసేవారికి, ఈవిధమైన సదా శ్రేష్టాత్మలకు, సదా సర్వశక్తివంతుడైన తండ్రి సాంగత్యమనే రంగులో ఉండేవారికి, ఆత్మిక ఆత్మలకు, మహాదాని, మహా పుణ్యాత్మలైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం ....1-2-80

ఈరోజు విశేషంగా భావం గల పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎంత భావం గలవారో అంత భాగ్యం గలవారు కూడా. అటువంటి భాగ్యవంతులైన పిల్లలను కలుసుకునేటందుకు భాగ్యవిధాత తండ్రి వచ్చారు. బాప్‌దాదా దగ్గర పిల్లలందరి యొక్క భావన, స్నేహం మరియు సేవాచార్ట్ ఉంటుంది. ఈ పాత ప్రపంచంలో సైన్యాధికారి దగ్గర తన స్థానం మరియు సైన్యం యొక్క చార్ట్ లేదా పటం ఎలాగైతే ఉంటుందో అదేవిధంగా బాబా దగ్గర కూడా సేవాస్థానాలు మరియు సేవాధారుల యొక్క చార్ట్ లేదా పటం ఉంటుంది. ఆ చార్ట్ ద్వారా ప్రతి సేవాస్థానం మరియు సేవాధారుల యొక్క సేవావిధి మరియు పురుషార్ధం యొక్క వేగం రెండింటినీ ఒకేచోట ఉంటూ చూస్తుంటారు. రోజంతటిలో ప్రతీ ఒక్కరి యొక్క స్థితులు ఏయే విధంగా మారుతున్నాయో లేదా ఏకీరస స్థితి ఉంటుందో ఆ రకరకాల స్థితుల యొక్క సాక్షాత్కారం స్పష్టంగా అవుతూ ఉంటుంది. సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం అంతా ఏ శక్తి ఆధారంగా జరుగుతుంది? ఇక్కడైతే రకరకాల సాధనాల ద్వారా పనులు జరుగుతాయి; సత్యయుగంలో అయితే విశేషంగా అణుశక్తి ద్వారా జరుగుతాయి అదేవిధంగా సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారం ఏవిధంగా జరుగుతుంది? ఏ శక్తి ఆధారంగా జరుగుతుంది మరియు ఏవిధంగా జరుగుతుందో తెలుసా? ప్రకాశలోకం అది, ఆ ప్రకాశలోకంలో పనులు దేని ఆధారంగా జరుగుతాయి? ప్రకాశం ఆధారంగానే లేక వేరే ఆధారంగానా? ఈరోజు పేపర్స్ పరిశీలించారు లేదా ఈరోజు పిల్లలు ప్రత్యక్షమయ్యారు, ఇలా రకరకాల కార్యవ్యవహారాలన్నీ ఎలా జరుగుతాయి?

సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారాలు ఏవిధంగా జరుగుతాయి మీరు చెప్పండి (కర్ణాటక వారిని ఉద్దేశించి) దేని ఆధారంగా జరుగుతాయి? ఇక్కడ కరెంట్ పోతే ఇతర సాధనాల ద్వారా కార్యవ్యవహారాన్ని నడిపిస్తారు కదా, ఇక్కడైతే జనరేటర్ ఉంటుంది, జనరేటర్ ద్వారా కరెంట్ వస్తుంది, అక్కడ ఏముంటుంది? ఏ శక్తి ద్వారా కార్యవ్యవహారం జరుగుతుంది? ఆకారం సాకారాన్ని ప్రేరేపిస్తుందా లేక సాకారం ఆకారాన్ని ప్రేరేపిస్తుందా? చెప్పండి ఎలా జరుగుతుందో! సూక్ష్మవతనం యొక్క కార్యవ్యవహారాలన్నీ విశేషంగా శుద్ధ సంకల్పాల ఆధారంగా జరుగుతాయి. బ్రహ్మ సంకల్పం ద్వారా సృష్టిని రచించాడు అనే మహిమ ఉంది కదా! అలాగే సంకల్పం చేశారు మీరు ప్రత్యక్షం అయ్యారు. ప్రత్యక్షం మరియు గుప్తం యొక్క ఆట. రూపురేఖ – సైగలు కానీ విశేషంగా ఆకారి రూపం యొక్క కార్యవ్యవహారం అంతా మనోబలం అనండి లేదా సంకల్పం అనండి వీటి ఆధారంగానే జరుగుతాయి. బాప్‌దాదా సంకల్పం అనే స్విచ్ వేస్తే అంతా ప్రత్యక్షమవుతుంది. సైనికులు వైర్‌లెస్ ద్వారా దూరదూరాల వరకు కార్యవ్యవహారాలను నడిపిస్తారు కానీ ఇక్కడైతే వైస్‌లెస్ అంటే నిర్వికారి స్థితి యొక్క శక్తి ద్వారా కనెక్షన్ జోడించగలరు. బుద్ధియోగం పూర్తి పరిశుద్ధంగా ఉండాలి. సూక్ష్మవతనం వరకు సంకల్పం చేరాలంటే లోతైన మరియు సర్వ సంబంధాల యొక్క సారవంతమైన స్మృతి అవసరం. ఇది అన్నింటికంటే శక్తివంతమైన తీగ. దీని మధ్యలో మాయ ప్రవేశించలేదు. అక్కడ బాప్‌దాదాలకు చాలా వెలుగు ఉంటుంది. ఇక్కడి ప్రపంచంలా కాదు (ఆ సమయంలో మాటిమాటికి కరెంట్ వస్తూ పోతూ ఉంది) కల్పమంతటిలో ఈ సమయంలోనే సూక్ష్మవతనం ఉంటుంది. కనుక సూక్ష్మవతనం యొక్క వెలుగు కూడా ఈ సమయంలోనే ఉంటుంది. ఆ తర్వాత స్వర్గం యొక్క వెలుగు మీ కోసం.

Created by Universal Document Converter

(ఇక్కడ కూర్చుని ఉండగానే సూక్ష్మవతనాన్ని అనుభవం చేసుకోగలమా? అని అడిగారు) అనుభవం అయితే పిల్లలే చేసుకోగలరు. ఈ వతనం ఉన్నదే పిల్లల కొరకు. మరే ఇతరాత్మలు సూక్ష్మవతనాన్ని అనుభవం చేసుకోలేరు ఎందుకంటే దీనితో బ్రహ్మ మరియు బ్రాహ్మణులకే సంబంధం ఉంది. భక్తులు విశేషంగా ఏదో విశేష దృశ్యాన్ని సాక్షాత్కారం చేసుకోగలరు కానీ సూక్ష్మవతనం మన ఇల్లు, బ్రహ్మాబాబా యొక్క స్థానం అంటే మన స్థానం కూడా. సూక్ష్మవతనపు పద్ధతుల యొక్క అనుభవం, కలుసుకునే అనుభవం, సంతోషకర అనుభవం బ్రాహ్మణులే చేసుకోగలరు.

## భాగ్యవిధాత తండ్రి మరియు భాగ్యశాలి పిల్లలు ....4-2-80

ఈరోజు జ్ఞానదాత, భాగ్యవిధాత తండ్రి తన పిల్లల యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు. సర్వ శ్రేష్ట ఆత్మల యొక్క భాగ్యం ఎంత శ్రేష్టమైనది మరియు ఏవిధంగా శ్రేష్టమైనది? మీరు బాబా పరిచయాన్ని ఇచ్చేటప్పుడు ముఖ్యంగా ఆరు విషయాలు చెప్తారు; వాటి ద్వారా బాబా పరిచయాన్ని స్పష్టం చేస్తారు. ఆ ఆరు విషయాలను తెలుసుకుంటే ఆత్మ శ్రేష్ట పదవిని పొందగలదు. వర్తమానం మరియు భవిష్యత్తు రెండింటిలో సర్వ ప్రాప్తులకు అధికారి కాగలదు. అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల యొక్క భాగ్యాన్ని ఆరు విషయాల ఆధారంగా చూస్తున్నారు. ఆ ఆరు విషయాల గురించి బాగా తెలుసా?

1. శ్రేష్టాత్మలైన మీ పేరు యొక్క భాగ్యం – మీ పేరుని ఇప్పటికీ కూడా విశ్వంలోని ఆత్మలు వర్ణన చేస్తున్నాయి. బ్రాహ్మణులకు పిలక ఉంటుంది. బ్రాహ్మణులైన మీ పేరు మీద ఈనాటి నామధారి బ్రాహ్మణులు ఇప్పటికీ ఈ అంతిమ సమయం వరకు కూడా శ్రేష్టంగా పిలవబడుతున్నారు. చేసే పని మారిపోయింది కానీ పేరు యొక్క గౌరవం మాత్రం లభిస్తూనే ఉంది. అదేవిధంగా మీ పేరు – పాండవసేన. ఇప్పటికీ కూడా ఈ పేరుతో మానసికంగా బలహీనంగా ఉన్న ఆత్మ స్వయంలో ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది ఎలాగంటే పంచ పాండవుల వలె భగవంతుని తోడు ద్వారా విజయీ అవుతాం అని. పాండవులు కొద్దిమందే అయినా కానీ పర్వాలేదు, పాండవులు అంటే సదా విజయీలు ఆవిధంగా మేము కూడా విజయం పొందగలం అనుకుంటారు. అదేవిధంగా మరో పేరు – గోపగోపికలు. ఈనాటికీ కూడా గోపగోపికలను మహిమ చేస్తూ సంతోషంలోకి వచ్చేస్తారు. ఆ పేరు వింటూనే ప్రేమలో లవలీనం అయిపోతారు. ఈవిధంగా మీ పేరుకి కూడా భాగ్యం ఉంది.

రూపం యొక్క భాగ్యం – శక్తుల రూపంలో ఇప్పటికీ కూడా భక్తులు మీ దర్శనం కోసం శీతోష్ణములను సహిస్తారు. ఇక్కడైతే మీరు విశ్రాంతిగా ఉన్నారు. అక్కడైతే ఆకాశం మరియు భూమికి మధ్యలో నిల్చుని నిల్చుని తపస్సు చేస్తారు. ఇలా శక్తుల రూపంలో లేదా దేవీదేవతల రూపంలో పూజలందుకునే భాగ్యం మీది. రెండు రూపాలుగా పూజ్యులు అవుతున్నారు. ఈవిధంగా మీ రూపానికి మహిమ మరియు పూజ ఉన్నాయి. విశేషంగా పూజయే భాగ్యం.

మీ గుణాల యొక్క భాగ్యం – మీ గుణాలను ఈనాటికీ కీర్తనల రూపంలో వర్ణిస్తున్నారు. మీ గుణాల భాగ్యం యొక్క ప్రభావంతో వర్ణించినవారికి కూడా అల్పకాలికంగా శాంతి, సంతోషం,


Created by Universal Document Converter

ఆనందం అనుభవం అవుతాయి. ఇది గుణాల యొక్క భాగ్యం. ఇంకా ముందుకి పదండి -

కర్తవ్యం యొక్క భాగ్యం - మీ కర్తవ్యాలకు గుర్తుగా ఇప్పటి వరకు కూడా ప్రతి సంవత్సరం రకరకాల పండుగలు జరుపుకుంటారు. శ్రేష్టాత్మలైన మీరు అనేక రకాల సాధనాల ద్వారా ఆత్మల జీవితంలో ఉత్సాహాన్ని ఇచ్చారు. అందువలన ఆ కర్తవ్యం యొక్క భాగ్యానికి గుర్తుగా పండుగలు జరుపుకుంటారు. ముందుకి పదండి -

నివాస స్థానం యొక్క భాగ్యం - నివాస స్థానం అంటే మనం ఉండే ధామం. దానికి స్మృతిచిహ్నం - తీర్థస్థానాలు. మీ స్థానానికి కూడా ఎంత భాగ్యం అంటే ఆ స్థానం తీర్థస్థానం అయిపోయింది. అక్కడి మట్టికి కూడా భాగ్యం ఉంటుంది. ఆ తీర్థస్థానంలోని మట్టిని మస్తకానికి అద్దుకుని తమని తాము భాగ్యశాలిగా భావిస్తారు. ఇదే స్థానం యొక్క భాగ్యం. ఇంకా ముందుకి వెళ్తే -

సమయం యొక్క భాగ్యం - ఈ సంగమ సమయం యొక్క భాగ్యాన్ని విశేషంగా అమృతవేళ రూపంలో కీర్తిస్తారు. అమృతవేళ అంటే అమృతం ద్వారా అమరంగా అయ్యే వేళ. దానితో పాటు ధర్మ యుగం, పురుషోత్తమ యుగం అని కూడా అంటారు. సాయంసంధ్యవేళని కూడా శ్రేష్టంగా భావిస్తారు. సమయం యొక్క ఈ అన్ని మహిమలు మీ సమయానివే. మీ భాగ్యం ఎంత శ్రేష్టమైనదో అర్థమైందా!

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క భాగ్యాన్ని విశేషంగా ఈ ఆరు విషయాలతో చూస్తున్నారు. ఈ ఆరు రకాలైన భాగ్యాలను ఎంత శాతంలో తయారుచేసుకున్నారు. శ్రేష్ట నామం యొక్క స్మృతిలో ఎంత వరకు ఉంటున్నారు? ఎంత సమయం ఉంటున్నారు? ఏ స్థితిలో ఉంటున్నారు? అదేవిధంగా మీ దివ్యగుణధారి దేవతా రూపంలో లేదా మాస్టర్ సర్వశక్తివాన్‌గా శక్తిరూపం యొక్క సమర్థ స్వరూపం ఎంత వరకు ఉంటుంది? ఇలా ప్రతి విషయం యొక్క ఫలితాన్ని చూశారు. పరిశీలించడానికి సూక్ష్మవతనంలో పెద్దగా శ్రమ అవసరం లేదు అని చెప్పాను కదా! సంకల్పం అనే స్విచ్ వేయగానే ప్రతి ఒక్కరి యొక్క అన్ని రకాలైన ఫలితం అంతా ప్రత్యక్షమైపోతుంది. సాకార ప్రపంచంలో వలె శ్రమించనవసరం లేదు. విజ్ఞాన సాధనాలు ఏవైతే ఈనాడు కనిపెట్టారో వాటి కంటే పరిశుద్ధమైన రూపంలో అక్కడ ఎప్పటి నుండో ఉన్నాయి. టి.వి అనే సాధనం ఇప్పుడు వచ్చింది కానీ సూక్ష్మవతనంలో స్థాపన యొక్క ఆది సమయంలోనే స్థూల వతనం యొక్క దృశ్యాలన్నింటినీ పిల్లలైన మీకు చూపించి అనుభవం చేయించారు. వైజ్ఞానికులు శ్రమ చేసే పిల్లలు, నక్షత్రాల వరకు వెళ్ళాలని శ్రమిస్తున్నారు. చంద్రునిలో ఏమీ లభించకపోతే నక్షత్రాల వరకు వెళ్తున్నారు. కానీ పిల్లలైన మీరు శాంతిశక్తి ద్వారా నక్షత్రాల కంటే పైన ఉన్న పరంధామం యొక్క అనుభవాన్ని ఆది నుండి చేసుకుంటున్నారు. అయినా కానీ శ్రమించిన ప్రతి బిడ్డకి ఫలితం లభిస్తుంది. వారికి కూడా (వైజ్ఞానికులు) ప్రపంచంలో పేరు, ప్రతిష్ట, గౌరవం మరియు సఫలత అనే అల్పకాలిక సంతోషం ప్రాప్తిస్తుంది. వీరు కూడా డ్రామాలో పరవశులు అంటే తమ పాత్రకి వశులు. దేవతల ఎదురుగా ప్రకృతి వజ్రాలు, రత్నాలను పళ్ళాలతో నింపి తీసుకువచ్చింది అనే మహిమ ఉంది కదా! భూమి మరియు సముద్రం ఇవి రెండూ నలువైపులా చెల్లాచెదురైపోయిన బంగారాన్ని, ముత్యాలను, వజ్రాలను ఒకచోటకి చేర్చడానికి నిమిత్తమవుతాయి. దీనినే పళ్ళాలతో నింపి తీసుకువచ్చాయి అని చెప్తారు. చెల్లాచెదురైనవన్నీ పళ్ళెంలో ఒకచోట చేర్చబడతాయి కదా! ఇలా భారతదేశం మరియు పరిసర స్థానాలు పళ్ళాలుగా అవుతాయి.

Created by Universal Document Converter

సేవకులై అన్నింటినీ తయారుచేసి విశ్వ యజమానులైన మీ ముందుంచుతాయి. అదేవిధంగా దేవతలకు సర్వ మంత్రతంత్రాలు కూడా సేవాధారిగా అవుతాయి. ఇక్కడ భిన్న భిన్న సాధనాల ద్వారా సఫలతను లేదా సిద్ధిని పొందుతున్నారు ఈ అన్ని సిద్ధులు అంటే విజ్ఞానం యొక్క పరిశుద్ధమైన రూపం, సఫలతా రూపం సిద్ధిరూపంలో మీకు సేవాధారి అవుతాయి. ఇప్పుడైతే వీటి ద్వారా దుర్ఘటనలు జరుగుతున్నాయి మరియు ప్రాప్తి కూడా ఉంది. కానీ పరిశుద్ధ సిద్ధి రూపంలో దు:ఖం యొక్క కారణాలు సమాప్తి అయిపోయి సదా సుఖం మరియు సఫలతారూపంగా అయిపోతాయి. ఇక్కడ భిన్న భిన్న వర్గాల వారు ఉన్నారు వారు తమ తమ విషయజ్ఞానం యొక్క సిద్ధి, ఆవిష్కరణల సిద్ధి మీకు సేవ చేస్తాయి. దీనినే ప్రకృతి దాసి అవ్వటం మరియు సర్వ మంత్రతంత్రాల యొక్క ప్రాప్తి అని అంటారు. మీరు ఆజ్ఞాపించగానే పని అయిపోతుంది. దీనిని సిద్ధి స్వరూపం అని అంటారు. మీ భాగ్యం ఎంత గొప్పదో అర్థమైందా! తండ్రి యొక్క భాగ్యాన్ని ఆత్మలు వర్ణిస్తాయి కానీ మీ భాగ్యాన్ని తండ్రి వర్ణిస్తున్నారు. ఇంతకంటే గొప్పభాగ్యం మరేదీ లేదు మరియు ఉండదు. ఇప్పుడు అందరిలో భాగ్య సితార కనిపిస్తూ ఉంది. ఎలాగైతే ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తూ ఉందో అలాగే సదా మీ భాగ్య సితారను మెరుస్తున్నట్లుగా చూడండి.

**ఇటువంటి శ్రేష్ట భాగ్యశాలి, సర్వాత్మల యొక్క భాగ్యాన్ని తయారుచేయడానికి నిమిత్తమైన ఆత్మలకు, సదా ప్రకృతిజీత్ అయ్యి ప్రకృతిని కూడా సేవాధారిగా చేసుకునేవారికి, మాస్టర్ సర్వశక్తివంతులై శక్తుల ఆధారంగా సర్వ యంత్రాలను ప్రాప్తింప చేసుకునేవారికి, ఈవిధంగా సదా సర్వశక్తివంతులై, విశ్వ కళ్యాణకారియై విశ్వంలోని ఆత్మలకు మహాదానం లేదా వరదానం ఇచ్చే జ్ఞానదాత, భాగ్యవిధాత పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## అశరీరిగా అయ్యేటందుకు సహజవిధి ....6-2-80

ఈరోజు కల్పపూర్వపు ప్రియమైన, అతి గారాభమైన, స్నేహి, సహయోగి మరియు శక్తిస్వరూప పిల్లలను కలుసుకునేటందుకు బాప్‌దాదా వచ్చారు. బాప్‌దాదా తన సహయోగి పిల్లలతోపాటే ఉంటారు. సహయోగం మరియు స్నేహం యొక్క తెగిపోని బంధం సదా అవినాశి. ఈరోజు వతనంలో బాప్‌దాదా అతి ప్రియాతి ప్రియమైన పిల్లల యొక్క స్నేహమాలను తయారుచేస్తున్నారు. స్నేహి అయితే అందరూ అయినా కానీ నెంబరువారీ అని అంటారు. ఈరోజు ప్రతి ఒక్క బిడ్డ యొక్క విశేషతలను అనుసరించి నెంబరు ఇస్తున్నారు. కొంతమంది పిల్లలలో విశేషతలు ఎంత ఎక్కువ ఉన్నాయంటే వారు పూర్తిగా బాబా సమానంగా సమీపరత్నాలుగా కనిపించారు. కొంతమంది పిల్లలు విశేషతలను ధారణ చేయటంలో శ్రమించటం కూడా చూశారు. నా పిల్లలు మరియు శ్రమిస్తున్నారు అని అనుకుంటున్నారు. అన్నింటికంటే ఎక్కువగా అశరీరిగా అవ్వటంలో ఎక్కువ శ్రమ చేస్తున్నారు.

ఈవిషయం గురించి బాప్‌దాదా ఇరువురు పరస్పరంలో మాట్లాడుకున్నారు - అశరీరి ఆత్మకు అశరీరి అవ్వటంలో శ్రమ ఎందుకు? బ్రహ్మాబాబా అన్నారు - 84 జన్మలు శరీరాన్ని ధరించి పాత్రను అభినయించిన కారణంగా పాత్రను అభినయిస్తూ అభినయిస్తూ శరీరధారిగా అయిపోతున్నారు. శివబాబా అన్నారు - పాత్ర అభినయించారు, సరే కానీ ఇప్పుడు ఎటువంటి

Created by Universal Document Converter

సమయం? సమయం యొక్క స్మృతి అనుసారంగా కర్మ కూడా ఆవిధంగానే ఉంటుంది కదా! ఇది అయితే అభ్యాసమే కదా? బాబా అన్నారు - ఇప్పుడు పాత్రను సమాప్తి చేసుకుని ఇంటికి వెళ్ళాలి. కనుక పాత్ర యొక్క దుస్తులను వదిలివేయాల్సి ఉంటుంది కదా! అదేవిధంగా ఇంటికి వెళ్ళాలంటే ఈ పాత శరీరాన్ని కూడా వదలాల్సి ఉంటుంది కదా! రాజ్యంలోకి అంటే స్వర్గంలోకి వెళ్ళాలన్నా ఈ పాత దుస్తులను వదిలేయాలి. వెళ్ళవలసిందే అయినప్పుడు మర్చిపోవటం కష్టం ఎందుకు? వెళ్ళాలి అనేది మర్చిపోతున్నారా? మీరందరు వెళ్ళిపోవడానికి తయారేనా లేక ఇప్పుడు కూడా ఏవైనా త్రాళ్ళు బంధించబడి ఉన్నాయా? తయారే కదా?

ఇప్పుడు బాప్‌దాదా సేవ కోసం సమయం ఇచ్చారు. ఇప్పుడు మీరు సేవాధారి పాత్రను అభినయిస్తున్నారు. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి ఈ శరీరం యొక్క బంధన లేదు కదా లేదా ఈ పాత శరీరం బిగువుగా లేదు కదా? బిగువైన దుస్తులు ఇష్టం కాదు కదా? వస్త్రం బిగువుగా ఉంటే తయారుగా ఉండలేరు. బంధన్ముక్తులు అంటే వస్త్రం వదులుగా ఉండటం, బిగువుగా ఉండకూడదు. ఆజ్ఞ లభించగానే సెకనులో వెళ్ళిపోవాలి. ఇటువంటి బంధన్ముక్తులు మరియు యోగయుక్తులుగా అయ్యారా? నాకు ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనేది మీ ప్రతిజ్ఞ అంటే బంధన్ముక్తులు అయిపోయారు కదా! అశరీరిగా అయ్యేటందుకు విశేషంగా నాలుగు విషయాలపై ధ్యాస పెట్టుకోండి -

1. ప్రాపంచిక ఆత్మలు కూడా ఎప్పుడైనా తమని తాము మర్చిపోవాలంటే సత్యమైన ప్రేమలో లీనం అయిపోతారు. అంటే సత్యమైన ప్రేమయే స్వయాన్ని మరిపించే సహజ సాధనం. ప్రేమ అనేది ప్రపంచాన్ని మరిపించే సాధనం, దేహాన్ని మరిపించే సాధనం.

2. సత్యమైన మిత్రుడు కూడా ప్రపంచాన్ని మరిపించే సాధనం. ఇద్దరు మిత్రులు కలుసుకున్నారంటే వారికి తమ యొక్క లేదా సమయం యొక్క స్మృతి ఏదీ ఉండదు.

3. మనస్పూర్వక పాట - మనస్సుతో ఎవరైనా పాట పాడుతుంటే ఆ సమయంలో తమని తామే మర్చిపోతారు, సమయాన్ని కూడా మర్చిపోతారు.

4. యదార్ధ రీతి - యదార్ధ పద్ధతి తెలిస్తే అశరీరిగా అవ్వటం చాలా సహజం. పద్ధతి రావటం లేదు అందువలనే కష్టమనిపిస్తుంది. 1. ప్రీతి 2. మిత్రుడు 3. గీతం (పాట) 4. రీతి

మీరందరు ఈ నాలుగు విషయాల యొక్క అనుభవీలు కదా? ప్రీతి యొక్క అనుభవీలు; బాబా మరియు మీరు ఇక మూడవ వారు ఎవరూ లేరు. బాబా లభించారంటే అన్నీ లభించినట్లే ఇక ఇతరులతో పని ఏమిటి? పరమాత్మ యొక్క ప్రేమ గురించి భక్తులు ఈనాటికీ కీరిస్తూ ఉంటారు. కేవలం ఆ ప్రేమ గీతాలలోనే వారు లీనమైపోతుంటే ప్రేమను నిలుపుకునేవారు ఎంతగా లీనమై ఉంటారు! ప్రేమ యొక్క అనుభవీలే కదా? విపరీత బుద్ధి నుండి ప్రీతిబుద్ధి అయిపోయారు కదా? ఎప్పుడైతే ప్రభువుపై ప్రేమ ఉందో అప్పుడు అశరీరి అవ్వటం ఏమనిపిస్తుంది? ప్రేమ ఉంటే అశరీరి అవ్వటం అనేది ఒక్క సెకను యొక్క ఆట. బాబా అనగానే శరీరాన్ని మర్చిపోతారు. బాబా అనే మాటయే ప్రపంచాన్ని మరిపించే ఆత్మిక బాంబు. (కరెంట్ పోయింది) ఎలాగైతే ఇక్కడ స్విచ్‌లు మార్చే ఆట చూశారో అలాగే అక్కడ స్మృతి అనే స్విచ్. బాబా అనే స్విచ్ వేయాలి, దేహం, దేహ ప్రపంచం యొక్క స్మృతి అనే స్విచ్‌ని ఆపేయాలి. ఇది ఒక్క సెకండు యొక్క ఆట. నోటితో బాబా అనటంలో సమయం పట్టవచ్చు కానీ స్మృతిలోకి తెచ్చుకోవటంలో ఎంత సమయం పడుతుంది! కనుక ప్రేమలో ఉండటం అంటే సహజంగా అశరీరిగా అవ్వటం.

Created by Universal Document Converter

బాబా అందరికంటే ఎంత సత్యమైన మిత్రుడంటే స్మశానం తర్వాత కూడా మన వెంట వస్తారు. శరీరధారులైన మిత్రులు స్మశానం వరకే వెళ్తారు కానీ వారు దు:ఖహర్త సుఖకర్తగా కాలేరు. దు:ఖ సమయంలో ఎంతో కొంత సహయోగి అవుతారు అంతే కానీ దు:ఖాన్ని హరించలేరు. అయితే సత్యమైన మిత్రుడు దొరికాడు కదా? సదా ఈ అవినాశి మిత్రునితో పాటు ఉండండి ఆ ప్రేమలో శ్రమ సమాప్తి అయిపోతుంది. ప్రేమించటం వచ్చినప్పుడు ఇక ఎందుకు శ్రమిస్తున్నారు? బాప్‌దాదాకి అప్పుడప్పుడు నవ్వు వస్తుంది. ఎవరికైనా బరువులెత్తే అలవాటు అయిపోతే వారిని విశ్రాంతిగా కూర్చోబెడితే కూర్చోలేరు. మాటిమాటికి బరువులవైపుకి వెళ్ళిపోతారు, ఆయాసపడుతూ విడిపించండి అని పిలుస్తున్నారు. సదా ప్రేమలో ఉండండి మరియు మిత్రునితోపాటు ఉండండి అప్పుడు శ్రమ సమాప్తి అయిపోతుంది. మిత్రుడిని దూరమవ్వకండి, సదా తోడు పెట్టుకుని నడవండి.

అదేవిధంగా బాప్‌దాదా ద్వారా ప్రాప్తించిన సర్వ ప్రాప్తులు మరియు గుణాల యొక్క పాటలు సదా పాడుకుంటూ ఉండండి. బాబా యొక్క మహిమ లేదా మీ యొక్క మహిమకు సంబంధించిన పాటలు ఎన్నో ఉన్నాయి. ఆ పాటల్లో సంగీతం కూడా స్వతహాగానే వస్తుంది. ఎంతెంత గుణాల మహిమ యొక్క పాటలు పాడుతారో అంతగా సంతోషం అనే బాజాలు స్వతహాగానే మ్రోగుతాయి. పాటలు పాడేవారు కూడా వచ్చారు కదా! (గాయకులు వచ్చారు) మీ వాయిజ్యాలు వేరు. ఇది సంతోషం యొక్క వాయిజ్యం. ఈ వాయిజ్యం ఎప్పుడూ పాడవ్వదు, రిపేరు చేయనవసరం లేదు. కనుక సదా ఈ పాటలు పాడుకుంటూ ఉండండి. ఈ పాటలు పాడటం అందరికీ వచ్చు కదా! అయితే సదా పాటలు పాడుకుంటూ ఉండండి అప్పుడు సహజంగానే అశరీరి అయిపోతారు. ఇక మిగిలింది రీతి - యదార్ధ రీతి, సెకండు యొక్క రీతి. నేను అశరీరి ఆత్మను ఇది అన్నింటికంటే సహజ యదార్ధ రీతి. సహజమే కదా! కష్టాన్ని సహజం చేసేవాడు అని బాబాకి మహిమ ఉంది. అదేవిధంగా బాబా సమాన పిల్లలు కూడా కష్టాన్ని సహజం చేసుకునేవారు. విశ్వంలోని వారి కష్టాలను సహజం చేసేవారు స్వయం కష్టాన్ని అనుభవం చేసుకోవటం అనేది అసలు ఎలా జరుగుతుంది? అందువలన సదా సర్వ సహజయోగి.

సంగమయుగి బ్రాహ్మణుల నోటి నుండి శ్రమ లేదా కష్టం అనే మాటలే కాదు, సంకల్పం కూడా రాకూడదు. ఈ సంవత్సరం విశేషంగా ధ్యాస పెట్టుకోవలసింది - సదా సహజయోగి. బాబాకి ఎలాగైతే పిల్లలపై దయ వస్తుందో అలాగే స్వయంపై కూడా దయ చూపించుకోండి మరియు సర్వుల పట్ల కూడా దయ చూపండి. దయాహృదయులు అనే బిరుదు మీ అందరికీ కూడా ఉంది కదా! మీ బిరుదు మీకు గుర్తు ఉంది కదా! కానీ దయాహృదయులు అవ్వడానికి బదులు చిన్న పొరపాటు చేస్తున్నారు. దయాబావానికి బదులు అహంభావంలోకి వచ్చేస్తున్నారు, అందువలన దయను మర్చిపోతున్నారు. కొందరు అహంభావంలోకి వచ్చేస్తున్నారు, కొందరు సంశయభావంలోకి వచ్చేస్తున్నారు. అంటే చేరుకోగలనో లేదో? నిజమైన మార్గమో, కాదో? ....ఈవిధంగా అప్పుడప్పుడు స్వయం గురించి, అప్పుడప్పుడు జ్ఞానం గురించి అనేక రకాల సంశయభావంలోకి వచ్చేస్తున్నారు. అందువలన దయాభావం మారిపోతుంది. అర్ధమైందా? మానసికంగా బలహీనం అవ్వకండి, సదా హృదయ సింహాసనాధికారులు అవ్వండి. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్ధమైందా? ఈ సంవత్సరానికి పని చెప్తున్నాను - సహజయోగి అవ్వండి, దయా హృదయులు అవ్వండి మరియు హృదయసింహాసనాధికారులు అవ్వండి.

Created by Universal Document Converter

ఇటువంటి ఆజ్ఞాకారి పిల్లలకు భాగ్యవిధాత బాబా ప్రతిరోజు అమృతవేళ సఫలతా తిలకాన్ని పెడతారు. భక్తులకు భగవంతుడు తిలకం దిద్దడానికి వచ్చారు కనుక తిలకం యొక్క మహిమ కూడా జరుగుతుంది. కనుక ఈ సంవత్సరం ఆజ్ఞాకారి పిల్లలకు సఫలతా తిలకాన్ని పెట్టేటందుకు స్వయంగా బాబా మీ సేవాస్థానాలకు అంటే తీర్థస్థానాలకు వస్తారు. బాబా అయితే రోజూ విహరించడానికి వస్తారు. ఒకవేళ పిల్లలు నిద్రపోయారనుకోండి అది వారి పొరపాటు.

దీపావళికి ఎలాగైతే ప్రతి చోట దీపాలను వెలిగించుకుంటారు, శుభ్రం చేస్తారు, ఆహ్వానిస్తారు. అంటే స్వచ్ఛత, ప్రకాశం మరియు ఆహ్వానం. వారు లక్ష్మీదేవిని ఆహ్వానిస్తారు మీరు లక్ష్మీదేవి యొక్క రచయితను ఆహ్వానిస్తారు. కనుక జ్యోతిని వెలిగించుకుని కూర్చోండి అప్పుడు బాబా వస్తారు. కొందరిని మేల్కొల్పుతున్నా కానీ నిద్రపోతున్నారు. ధ్వని ఏదో వినిపించినట్లు కూడా అనుభవం చేసుకుంటారు అయినా కానీ సోమరితన నిద్రలో నిద్రపోతున్నారు. సత్యయుగంలో నిద్రపోవటమే నిద్రపోవటం. అక్కడ డబల్ సోనా ( హిందీలో సోనా అంటే నిద్రపోవటం అని ఒక అర్థం మరియు బంగారం అని మరో అర్థం). అందువలన ఇప్పుడు జాగృతిజ్యోతి అవ్వండి. ఇక్కడ నిద్రపోయే సంస్కారంతోనే అక్కడ బంగారం దొరుకుతుంది అని అనుకోకండి. ఎవరు మేల్కొంటారో వారే బంగారం పొందుతారు. సోమరితనం యొక్క నిద్ర కూడా ఎప్పుడు వస్తుందంటే వినాశనకాలాన్ని మర్చిపోయినప్పుడు. భక్తుల యొక్క పిలుపు వినండి. దు:ఖి ఆత్మల యొక్క దు:ఖం యొక్క పిలుపుని వినండి. దప్పికగొన్న ఆత్మల యొక్క ప్రార్ధనా ధ్వనిని వినండి. అప్పుడు ఎప్పుడూ కూడా నిద్ర రాదు. ఈ సంవత్సరం సోమరితన నిద్రకు విడాకులు ఇవ్వాలి. అప్పుడే భక్తులు సాక్షాత్కారమూర్తులైన మీ యొక్క సాక్షాత్కారం చేసుకుంటారు. కనుక ఈ సంవత్సరం సాక్షాత్కారమూర్తులై భక్తులకు సాక్షాత్కారం చేయించండి. ఇటువంటి చక్రవర్తిగా అవ్వండి.

**ఈవిధంగా సదా ప్రీతిని నిలుపుకునేవారికి, సదా సత్యమైన మిత్రునితో పాటు ఉండేవారికి, సదా ప్రాప్తులు మరియు గుణాల యొక్క పాటలు పాడేవారికి, సదా సెకండు యొక్క యదార్థ రీతి ద్వారా సహజయోగి అయ్యేవారికి, ఈవిధంగా సదా దయాహృదయులు, కష్టాన్ని సహజం చేసుకునే నిద్రాజీత్, చక్రవర్తి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## విచిత్ర రాజ్యసభ .... 7-2-80

బాప్‌దాదా పిల్లలందరి యొక్క జ్ఞానం మరియు స్వరూపం రెండింటి సమానత చూస్తున్నారు. జ్ఞానిగా అవ్వాలి మరియు స్వరూపంలో స్థితులవ్వాలి. రెండింటి సమానత ఉందా? ఎలాగైతే జ్ఞానం అనగా వాచాలోకి వచ్చే అభ్యాసం చాలా ఉందో అదేవిధంగా వాచాకి అతీతంగా వెళ్ళే అభ్యాసం ఉందా? సర్వ కర్మేంద్రియాల కర్మ యొక్క స్మృతికి అతీతంగా ఒకే ఆత్మిక స్వరూపంలో స్థితులు కాగలుగుతున్నారా? కర్మ ఆకర్షిస్తుందా లేక కర్మాతీతస్థితి ఆకర్షిస్తుందా! చూడటం, వినటం, చెప్పటం .... అనే ఈ విశేష కర్మలు సహజ అభ్యాసంలోకి ఎలాగైతే వచ్చేశాయో అలాగే కర్మాతీత స్థితి అంటే కర్మను ఇముడ్చుకునేశక్తి ద్వారా ఇముడ్చుకుని అకర్మిగా అంటే కర్మాతీతంగా కాగలరా? 1. కర్మాధీన స్థితి 2. కర్మాతీత స్థితి అంటే కర్మాధికారి. ఎక్కువ సమయం ఏ స్థితి ఉంటుంది? బాప్‌దాదా ప్రతి ఒక్క సంగమయుగి కర్మేంద్రియాజీత్, స్వరాజ్యాధికారి

Created by Universal Document Converter

రాజ్యాధికారి రాజులను అడుగుతున్నారు - ప్రతి ఒక్కరి రాజ్య వ్యవహారం సరిగ్గా నడుస్తుందా? ప్రతీ ఒక్క రాజ్యాధికారి ప్రతిరోజూ రాజ్యసభ పెట్టుకుంటున్నారా? ఆ రాజ్యసభలో ప్రతి ఒక్క రాజ్య వ్యవహారి తను చేసిన కార్యం యొక్క ఫలితం ఇస్తున్నాయా? రాజ్యాధికారి అయిన మీ అదుపులో ప్రతి ఒక్క రాజ్య వ్యవహారి ఉంటున్నారా? ఏ వ్యవహారి కూడా మోసం చేయటం లేదు కదా లేదా గొడవ పడటం లేదు కదా? ఒకొక్కసారి రాజ్యాధికారిని మోసం చేయటం లేదు కదా? రాజ్యాధికారులైన మీ రాజ్యం ఉందా లేక ప్రజల రాజ్యం ఉందా? ఇలా పరిశీలించుకుంటున్నారా లేక ఎప్పుడు శత్రువు వస్తే అప్పుడు తెలివి వస్తుందా? రోజూ మీ సభ పెట్టుకుంటున్నారా లేక అప్పుడప్పుడు పెట్టుకుంటున్నారా? మీ రాజ్య వ్యవహారుల పరిస్థితి ఏమిటి? రాజ్య వ్యవహారం అంతా సరిగ్గా ఉందా? ఇంత ధ్యాస పెడుతున్నారా? ఇప్పటి రాజులే జన్మజన్మాంతరాలు రాజులు అవుతారు. మీ దాసిలు సరిగ్గా పనిచేస్తున్నాయా? అన్నింటికంటే పెద్ద దాసి - ప్రకృతి. ప్రకృతి అనే దాసి సరిగ్గా పనిచేస్తుందా? ప్రకృతీజీత్‌ల ఆజ్ఞానుసారం ప్రకృతి పని చేస్తుందా? మీ రాజ్యసభలోని ముఖ్య అష్ట సహయోగి శక్తులు మీ కార్యంలో సహయోగం ఇస్తున్నాయా? రాజ్య వ్యవహారం అంతటికీ శోభ ఏమిటంటే ఈ అష్ట శక్తులే అష్ట రత్నాలు, అష్ట సహయోగులు అయితే ఆ ఎనిమిది సరిగ్గా ఉన్నాయా? మీ ఫలితాన్ని పరిశీలించుకోండి. రాజ్య వ్యవహారాన్ని నడిపించటం వస్తుందా? ఒకవేళ రాజ్యాధికారి సోమరితనం అనే నిద్రలో లేదా అల్పకాలిక ప్రాప్తుల యొక్క నషాలో లేదా వ్యర్థ సంకల్పాల నాట్యంలో మునిగిపోతే సహయోగి శక్తులు కూడా సమయానికి సహయోగం ఇవ్వవు. అయితే ఫలితం ఏవిధంగా ఉందని భావిస్తున్నారు? వర్తమాన సమయంలో బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క రకరకాల రూపాలుగా ఫలితాన్ని పరిశీలిస్తున్నారు. మీరు మీ ఫలితాన్ని పరిశీలించుకుంటున్నారా? మొదట సంకల్పశక్తి, నిర్ణయశక్తి మరియు సంస్కారశక్తి ఈ మూడు శక్తులు అదుపులో ఉన్నాయా? ఆ తర్వాత అష్ట శక్తులు అదుపులో ఉన్నాయా? ఈ మూడు శక్తులు - మహామంత్రులు. అయితే మంత్రిమండలి సరిగ్గా ఉందా లేక కదులుతుందా? మీ మంత్రి కూడా దళం మారటం లేదు కదా! అప్పుడప్పుడు మాయకి శిష్యునిగా అయిపోవటం లేదు కదా!

ఒకవేళ ఇప్పటి వరకు కూడా నియంత్రణాశక్తి లేకపోతే అంతిమ ఫలితం ఎలా ఉంటుంది? ఫైన్ (అపరాధ రుసుము) కట్టడానికి ధర్మరాజుపురిలో ఆగవలసి ఉంటుంది. శిక్షలే ఫైన్. రిఫైన్ (పరిశుద్ధం)గా అయిపోతే ఫైన్ కట్టనవసరం లేదు. ఎవరి రాజ్యసభ అయితే ఇప్పటి నుండే సరిగ్గా ఉంటుందో అటువంటి వారు ధర్మరాజు సభలోకి వెళ్ళాల్సిన అవసరం లేదు. ధర్మరాజు కూడా వారికి స్వాగతం పలుకుతాడు. స్వాగతించుకోవాలా లేక మాటిమాటికీ శపథాలు చేయాలా అంటే ఇప్పుడు ఇక నుండి చేయము, ఇక నుండి చేయము... ఇలా మాటిమాటికీ అనవలసి ఉంటుంది? అంతిమ నిర్ణయం తీసేసుకున్నారా లేక ఫైల్స్ ఇంకా మిగిలి ఉన్నాయా? ఖాతా సమాప్తి అయిపోయిందా లేక మస్తకం అనే బల్లపై ఇది చేయలేదు, అది చేయలేదు .... ఇలా ఏ ఫైల్స్ అయినా మిగిలిఉన్నాయా? ఇది చేయాలి, అది చేయాలి... ఇలా ఫైల్స్ నిండి లేవు కదా? పాత సంవత్సరంతో పాటు పాత ఖాతాను సమాప్తి చేసుకున్నారా? లేక కొత్త సంవత్సరంలో కూడా పాత ఖాతాను జమ చేసుకుని పెద్దది చేసుకున్నారా? ఏమి చేశారు? సంవత్సరం మారింది అంటే సంస్కారం కూడా మారింది కదా? ఒకవేళ ఇప్పటి వరకు కూడా పాతఖాతా యొక్క లెక్కలఖాతా పూర్తి చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్తే ఫలితం ఏమి వస్తుంది? ఎంత పాత

Created by Universal Document Converter

ఖాతాను పెంచుకుంటూ ఉంటారో అంతగా అరవవలసి వస్తుంది. అలా అరవటం చాలా బాధాకరంగా ఉంటుంది. ఒకొక్క సెకండు ఒకొక్క సంవత్సరంలా అనిపిస్తుంది. అందువలన ఇప్పుడైనా కానీ శివమంత్రం ద్వారా దానిని సమాప్తి చేసుకోండి. ఇప్పటికీ కొందరి ఖాతా భస్మం కాలేదు. ఇప్పటికీ పాతఖాతానే ఇంకా పెంచుకుంటున్నారు. చెప్పాను కదా - కొందరి యొక్క మూడు శక్తులు ఇప్పటికీ బాబా యొక్క సర్వ ఖజానాలలో మోసం చేస్తున్నాయి. బాబా ఖజానాలు ఇచ్చింది స్వకళ్యాణం మరియు విశ్వ కళ్యాణం కొరకు కానీ వాటిని వ్యర్ధంగా ఉపయోగించటం అంటే మోసం చేస్తున్నట్లే, ద్రోహం చేసినట్లే. శ్రీమతంతో పాటు పరమతం మరియు మన్మతాన్ని కలిపేస్తున్నారు. ఇలా మోసం చేయటంలో కూడా చాలా తెలివైనవారు. దాని యొక్క రూపం కూడా శ్రీమతంలాగే ఉంటుంది. మురళీలోని మాటలే తీసుకుంటారు కానీ తేడా ఎంత ఉంటుందంటే శివం మరియు శవం రెండింటికీ ఉన్నంత ఉంటుంది. శివతంత్రికి బదులు శవంతో చిక్కుకుపోతారు. వారి భాష చాలా రాయల్‌రూపంలో ఉంటుంది. సదా తమని తాము రక్షించుకోవడానికి ఎవరు చేశారు, ఎవరు చూశారు ఇలా నమ్మకంతో స్వయాన్ని నడిపించుకుంటారు. ఇతరులను మోసం చేస్తున్నాము అని అనుకుంటారు కానీ స్వయానికే దు:ఖం జమ చేసుకుంటున్నారు. ఒకటికి వందరెట్లు జమ అవుతుంది. అందువలన మోసాన్ని మరియు కల్తీని సమాప్తి చేయండి. ఆత్మీయత మరియు దయాభావాన్ని ధారణ చేయండి. స్వయంపై మరియు సర్వులపై దయా హృదయులు అవ్వండి. స్వయాన్ని చూస్కోండి, బాబాని చూడండి కానీ ఇతరులను చూడకండి. ఓ అర్జునా! అవ్వండి. అంటే ఎవరు చేస్తే వారే అర్జునులు. చెప్పి నేర్పించటం కాదు, చేసి నేర్పించాలి, శ్రేష్టకర్మ చేసి నేర్పించాలి అనే సూక్తిని సదా గుర్తు ఉంచుకోండి. వ్యతిరేకమైనవి నేర్పకూడదు. నేను మారి అందరినీ మార్చి చూపిస్తాను అనుకోవాలి. వ్యర్ధ విషయాలు వింటూ, చూస్తూ పవిత్రహంసలై వ్యర్ధాన్ని వదిలి సమర్ధాన్ని ధారణ చేయండి. సదా మెరిసే దుస్తులతో అలంకరించుకుని సదా సౌభాగ్యశాలిగా ఉండండి. బాబా మరియు నేను; ఇక మూడవ వారు ఎవరూ లేరు. సదా ఊయలలో ఊగుతూ ఉండండి; బాబా ఒడి అనే ఊయలలో ఊగండి లేదా సర్వ ప్రాప్తుల యొక్క ఊయలలో ఊగండి. సంకల్పం అనే గోరు కూడా మట్టిలోకి వెళ్ళకూడదు. ఈ సంవత్సరం ఏమి చేయాలో అర్ధమైందా? లేకపోతే మీరు మట్టిని తుడుచుకుంటూ ఉంటారు ప్రియుడు వెళ్ళిపోతాడు. మీరు తుడుచుకుంటూ ఉంటారు ప్రియుడు గమ్యానికి చేరిపోతాడు. అప్పుడు గుంపులో అందరితోపాటు వస్తారు. సమయం గురించి వేచి చూడకూడదు. నేను తయారుగా ఉన్నాను అని స్వయాన్ని తయారుగా ఉంచుకోండి. ఇప్పుడు ఏమి చేయాలో అర్ధమైందా!

గడిచిన సంవత్సరం యొక్క ఫలితం చూస్తే కొందరి యొక్క ఖాతా ఇప్పటికీ స్పష్టంగా లేదు. బాగా పాత మచ్చలు కూడా కొందరికి ఇప్పటికీ ఉన్నాయి. చెరుపుకుంటున్నారు మరలా మచ్చలు అంటించుకుంటున్నారు. కొందరికి అయితే మొదట చిన్న మచ్చగా ఉంది కానీ దానిని దాచి దాచి పెద్దది చేసేసుకున్నారు. కొందరు దాచేస్తున్నారు మరికొందరు తెలివితో తమని తాము తప్పించుకుంటున్నారు. అందువలన మచ్చ మరింత గాడంగా అయిపోతుంది. బాగా గాఢంగా మచ్చ పడితే దేనిపై పడితే ఆ వస్త్రం లేదా కాగితం ఏదైనా కానీ అది చినిగిపోతుంది అదేవిధంగా ఇక్కడ కూడా గాఢమైన మచ్చ పడినవారు నేను ఇది చేశాను, నేను ఇది చేశాను అంటూ మనస్సుని చించుకుని ఏడవవలసి ఉంటుంది. ఆ దృశ్యం ఒక్క సెకండు చూసినా కానీ

Created by Universal Document Converter

వినాశనకాలం కంటే కూడా చాలా బాధాకరంగా ఉంటుంది. అందువలన సత్యంగా అవ్వండి, స్వచ్ఛంగా అవ్వండి. బాప్‌దాదాకి ఇప్పుడు కూడా దయ వస్తుంది అందువలన రోజూ మీ రాజ్యసభ పెట్టుకోండి. కచేరి పెట్టుకోండి. పరిశీలించుకోవటం ద్వారా పరివర్తన అయిపోతారు.

**ఈవిధంగా స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సదా రాజ్యాధికారులకి, సదా ఆత్మీయత మరియు దయాభావం యొక్క వృత్తి కలిగినవారికి, విశ్వంలో సదా సుఖమయ, శాంతిమయ వాయుమండలాన్ని తయారుచేసేవారికి, భ్రమించే ఆత్మలకు లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యేవారికి, ధృఢ సంకల్పం చేసేవారికి, పాత ప్రపంచం యొక్క ఆకర్షణకి దూరంగా ఉండే వారికి, ఇటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మధువన నివాసీయుల విశేషత .... 9-2-80

ఈరోజు విశేషంగా మధువన నివాసీ భాగ్యశాలీ ఆత్మలను కలుసుకోవటానికి వచ్చారు. మదువన నివాసీయుల మహిమ ఈ రోజు వరకూ భక్తులు కూడా పాడుతున్నారు మరియు బ్రాహ్మణులు పాడుతున్నారు. ఎందుకంటే మధువన భూమికి మహిమ ఉంది కనుక ఆ భూమిలో ఉండేవారికి కూడా స్వతహాగానే మహిమ ఉంటుంది. మధువన నివాసీయులకి డ్రామానుసారంగా అన్ని విషయాలలో విశేష అవకాశం లభించింది. బాప్‌దాదా యొక్క చరిత్ర భూమి, కర్మ భూమి అయినందువలన ఈ స్థానం యొక్క ప్రభావం స్థితిపై పడుతుంది. ఈ విధంగా స్వ స్థితిలో శ్రేష్టను తీసుకువచ్చే స్థానం లేదా తీవ్ర పురుషార్థిగా తయారుచేసే స్థానం. అందువలన మధువన నివాసీయులకి విశేష అవకాశం. మనసుని విశ్వకళ్యాణకారి వృత్తిలో, శక్తిశాలిగా తయారు చేసే కేంద్రం అంటే విశ్వ సేవకి ముఖ్య కేంద్రం మధువనం. మధువనానికి వచ్చే అతిథులకి మనసా, వాచా,కర్మణా సేవలతో పాటూ ఆత్మిక అవ్యక్త వాతావరణం తయారు చేసే సేవకి కూడా విశేష అవకాశం ఉంది. మధువనం వారిని చూసి సర్వాత్మలూ సహజంగానే అనుసరించటం నేర్చుకుంటారు. ఎలాగైతే మధువనం బేహద్‌యో అలాగే మధువన నివాసీయులకి కూడా బేహద్ సేవకి అవకాశం ఉంది. మీ యొక్క కర్మ ప్రాలబ్ధం యొక్క లెక్కతో ప్రతీ ఆత్మకీ కర్మనుసరించి ఫలం లభించే తీరుతుంది. కానీ ఎంతమంది ఆత్మలు వచ్చినా కానీ వారి సేవ జరగాలి మరియు వారు తృప్తి అవ్వాలి. అప్పుడు ఆ సర్వాత్మల సంతుష్టత యొక్క వాటా ఆతిధ్యం ఇచ్చిన మధువన నివాసీయులకి లభిస్తుంది. ఇంట్లో కూర్చునే సేవ వాటాలు జమా అవుతున్నాయంంటే విశేషతయే కదా! మరియు మధువనం వారికి ప్రత్యక్ష ఫలం లభించటంలో కూడా విశేషత. భవిష్య ఫలం అయితే తయరవుతూ ఉంది. మధువన నివాసీయులకి ఇంకా అదనపు విశేష సహాయం లభిస్తుంది. బాప్‌దాదా పాలన యొక్క అయితే లభిస్తుంది. కానీ సాకార రూపంలో నిమిత్తమైన శ్రేష్టాత్మల యొక్క పాలన కూడా లభిస్తుంది. అంటే డబల్ పాలన యొక్క సహాయం లభిస్తుంది. మరియు అన్నీ తయారైన సాధనాలు లభిస్తాయి. ఇలా శ్రేష్ట భాగ్యశాలులు అయిన మీరు మీ యొక్క శ్రేష్ట భాగ్యాన్ని తెలుసుకుని సేవకి నిమిత్తంగా అయ్యి నడుస్తున్నారా? ఎలాగైతే కర్మణా సేవలో అలసిపోని సేవాధారులు అనే సర్టిఫికెట్ ఇచ్చి వెళ్తున్నారో అలాగే తీవ్ర పురుషార్థి, నిరంతర సహయోగి స్థితి యొక్క సర్టిఫికెట్ కూడా ఇస్తున్నారా? రెండు సర్టిఫికెట్‌లూ వెనువెంట లభించాలి. అప్పుడు

Created by Universal Document Converter

యజ్ఞం యొక్క సమాప్తి సమీపంగా వచ్చినట్లు. అందరూ మంచిగా శ్రమ చేసారు. రాత్రి పగలు సేవలో ఎవరైతే తమ తనువు, మనస్సు మరియు శక్తుల ఖజానామ ఉపయోగించారో అటువంటి పిల్లలకి బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. త్యాగం చేసిన వారికి స్వతహాగానే భాగ్యం సహజ సంతోషం రూపంలో మరియు తేలికతనం యొక్క అనుభూతి రూపంలో ఆ సమయంలోనే లభిస్తూ ఉంటుంది. ఈ గుర్తు ద్వారా ప్రతీ ఒక్కరూ స్వయం యొక్క ఫలితాన్ని పరిశీలించుకోవచ్చు – ఎంత సమయం త్యాగిగా మరియు నిష్కామ భావంతో, నిమిత్త భావంతో ఉన్నారో! లేక మధ్యమధ్యలో ఏదైనా భావం కలిసిందా అనేది తెలుసుకోండి. పరిశీలించుకోండి మరియు ఇక ముందు కోసం పరివర్తన చేసుకోవాలి. ఇదే వృద్ధి కళ యొక్క విశేష పురుషార్థం. రెండవ విషయం : ఒక విశేష గుణం అందరికీ సదా మరియు సహజంగా ధారణ చేయాలి. అది మన నిజ గుణంలా మారిపోవాలి. ఎప్పుడైతే అది నిజ గుణంగా అయిపోతుందో అప్పుడు ప్రయత్నం చేయవలసిన పని లేదు. స్వతహా జీవితంగా అది తయారయిపోతుంది. ఆ విశేష గుణం ఏమిటంటే ఒకరు ఇంకొకరి బలహీనతలను ధారణ చేయకండి. వర్ణన చేయకండి. వర్ణన చేస్తే అదే వాతావరణం వ్యాపిస్తుంది. ఒకవేళ ఎవరైనా వినిపిస్తున్నా కానీ ఇంకొకరు శుభ భావనతో దానిని తొలగించండి. వీరు చెప్పారు. కానీ నేను అనలేదు అనకండి, కానీ మీరు విన్నది అయితే నిజమే కదా! చెప్పిన వారికి తయారవుతుంది (పాపం), విన్నవారికి తయారవుతుంది. కానీ శాతంలో తేడా ఉంటుంది. కానీ తయారవుతుంది కదా? వ్యర్థ చింతన లేదా బలహీన విషయాలు రాకూడదు. జరిగిపోయిన విషయాలను దయా హృదయులుగా అయ్యి ఇముడ్చుకోండి. ఇముడ్చుకుని శుభ భావనతో ఆ ఆత్మ కోసం మనసా సేవ చేస్తూ ఉండండి. ఎప్పుడైతే పంచతత్వాల పట్ల కూడా మీకు శుభభావన ఉంటుంది. కానీ వారు సహయోగీ బ్రాహ్మణాత్మలు. వారు సంస్కారాలకి వశమై వ్యతిరేకంగా మాట్లాడినా, చేసినా, వింటున్నా కానీ మీరు ఆ ఒక్కరిని పరివర్తన చేయండి. ఒకరి నుండి రెండవ వారికి రెండవ వారి నుండి మూడవ వారికి, ఇలా వ్యర్థ విషయాలు యొక్క మాలని దీపమాలలా తయారు చేయకూడదు. ఈ గుణం ధారణ చేయండి. ఎవరిదీ వినకూడదు. వినిపించకూడదు. కానీ ఇముడ్చుకోవాలి. సహయోగి అయ్యి మనస్సు ద్వారా లేదా వాణీ ద్వారా వారిని కూడా ముందుకి తీసుకువెళ్ళాలి. లేకపోతే ఏమి అవుతుంది. ఒకరు తమ మిత్రుడితో మరలా వారు మూడవ వారితో, మూడవ వారు నాలుగవ వారితో ...ఇలా వ్యర్థ విషయాల మాల పెరిగిపోయి నాలుగు వైపులా వ్యాపిస్తుంది. అందువలన ఈ విషయాలపై ధ్యాస పెట్టండి. మంచిది. మధువన పాండవుల యొక్క ఐక్యతకి కూడా విశేషత ఉంది. సీజన్ అంతా నిర్విఘ్నంగా నడుస్తుంది. అంటే నిర్విఘ్న భవ! అనే వరదానిగా అయిపోయారు. సేవాసఫలతలో అందరూ పాస్ అయిపోయారు. సేవ చేయటం లేదు కానీ ఫలం తింటున్నారు. సర్వ బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలకు అధికారిగా అవ్వటం అంటే ఫలం తిన్నారా లేక సేవ చేసారా?

Created by Universal Document Converter